
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
NO
VETAPALEM
10-2-78
75 పైసలు

గోద్రెజ్ నుంచి కొత్తది

మహత్తర శక్తి గలది

కీ

నీలిరంగు డిటర్జెంట్
ఉతికే పౌడర్—
అమోఘ చర్యతో
కాంతివంతం చేసేది

ఖచ్చితమైన ఋజువు

మహత్తరమైన శక్తి గల కొత్త 'కీ' బట్టలను మరింత తెల్లగా, కాంతివంతంగా ఉతుకుతుందని లేబొరేటరీలో చేసిన పరీక్షలు నిరూపించాయి. ఎందుకంటే, కీలోని శక్తి లోనికి చొచ్చుకు పోయి బట్టలలోని ఎంత'కీ'వదలని మురికిని వదలిస్తుంది గనక. దీనిలో మహత్తర చర్యతో కాంతివంతం చేసే ప్రత్యేకమైన పదార్థం ఉందిమరి.

తాజాగా, హాయినిచ్చే పరిమళం

మీ యింట్లోని బట్టలన్నింటినీ ఉతికేందుకు హాయిగా, పరిమళం చిందించే 'కీ' వాడండి. 'కీ' వేణ్ణీళ్ళలో, చన్నీళ్ళలో కూడా యిట్టే కరుగుతుంది—సమృద్ధిగా నురుగునిస్తుంది—ఉప్పు నీళ్ళలో కూడా.

మీ బట్టలకు సురక్షితమైనది—
మీ చేతులపై సున్నితమైనది

సమృద్ధియైన 'కీ' నురుగువల్ల మీ ఉతికే పని మరింత సులభం. మీ చేతులపై సున్నితంగా ఉండేది. మీ బట్టలను ఏ మాత్రం దాగుల్లేకుండా శుభ్రంగా, ప్రతి ఉతుకుతో, మరింత తెల్లగా కాంతివంతంగా చేస్తుంది.

50 గ్రా., 200 గ్రా.ల కార్టన్లలో, 500 గ్రా., 1 కె.జి. పోలిప్యాక్ లలో దొరుకుతుంది.



30%

బట్టల్ని మరింత తెల్లగా కాంతివంతంగా చేసే అధికమైన ఉతికె శక్తి గలది


అయినా పేరెన్నికగన్న ఇతర డిటర్జెంట్ల కన్న 30% తక్కువ ఖర్చుతో

ఉచితం టర్కిష్ బాత్ సబ్బు
ప్రతి 200 గ్రా. 500 గ్రా,
1 కె.జి. ప్యాక్ 'కీ' కొన్నప్పుడు
సరుకున్నంతవరకు

గోద్రెజ్
ఉత్పాదన

CHAITRA-G-59 TEL

హార్లిక్స్



ఆ రోజుకు ఆ రోజు రోగనివారణ శక్తిని పెంచి ఆరోగ్యాన్ని కాపాడే పౌష్టికాహారం.


హార్లిక్స్ నిత్యం సేవించినట్టయితే, మీ కుటుంబానికి రోగాలు రాకుండా తట్టుకునే శక్తి పెరుగుతుంది. వారికి సంపూర్ణ-మయిన ఆరోగ్యం చేకురుతుంది. ఆరోగ్యం మహాభాగ్యం.

హార్లిక్స్, ప్రపంచం అంతటా డాక్టర్లు సిఫార్సు చేసేది ఇది ఒక్కటే, మీకు అత్యధికంగా పుష్టి ఇచ్చేది ఇది ఒక్కటే ఎందుచేతనంటే ఇందులోను సంపన్నమయిన స్వచ్ఛమయిన పదార్థాలు, అపూర్వమయిన హార్లిక్స్ పద్ధతి ప్రకారం సమ్మిళితమితాయి. దీనివల్ల వీటి సహజ సద్గుణాలు నష్టంకావు. అవి సులువుగా జీర్ణం అవుతాయి.

అందువల్లనే సుచిత్ర హార్లిక్స్‌ని తన కుటుంబ జీవితంలో భాగంగా చేసుకుంది.

సుచిత్ర మొస్తరుగానే మీరుకూడా మీకుటుంబానికి ప్రతిరోజు హార్లిక్స్ ఇవ్వండి వారు ఆరోగ్యంగా, బలంగా పెరగడం మీకు కనబడుతుంది.

"హార్లిక్స్ ప్రధానమయిన పుష్టి సాధనం. మీకుటుంబంలో నివారికి వ్యాధులు రాకుండా తట్టుకునే శక్తి పెరిగేందుకూ వారు ఆరోజుకారోజు ఆరోగ్యంగా, చురుగ్గా ఉండేందుకూ నేను హార్లిక్స్‌ను సిఫారుసు చేస్తున్నాను"



హార్లిక్స్ మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్





ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాదుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు .
[1938 1972]
శుక్రవారం : 10-2-'78
పింగళనామ సం. మాఘ శు. తదియ
సంపుటము 71 సంచిక 21
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు 41-60
ఆరు మాసాల చందా రు 20 80
విడిప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ
'సీతామాలక్ష్మి'లో
తాళ్ళూరి రామేశ్వరి, చంద్రమోహన్

కథలు, ... కథలు.

పూర్తికాని డైరీ	...	8
చేప పిల్ల	...	16
రాగమాలిక	...	19
మాటలురాని మనిషి	...	34

వ్యాసాలు, శీర్షికలు :

ఉత్తరాలు, హైదరాబాద్ నోట్‌బుక్—5 లోకం పోకడ—6, వార ఫలం, వంటలు—15, యువ తరం — 22, ప్రశ్నావళి—24, బి. వి జి పేజీ—25, కత్తిరించి కళ్ళు తెరవాలి, సినిమా—26, డాక్టరు సలహాలు—32, మాయాజాలం పతికట్టు—43, ఫాలాక్స్ డైరీ—44, ధర్మపథం—46, ఆవీ-ఇవీ-ఇస్సీ—48 రకరకాల జంతికలు—49.

ఉత్తరాలు

అట్టమీద బొమ్మ

నా అభిమాన నటి లక్ష్మి ముఖచిత్రం 20—1—78న వెలువడిన మా పంచికనన్నింటో ఆకర్షించినది. నా అభిమాన నటిని ముఖచిత్రంగా వేసినందుకు కృతజ్ఞతలు. పి. ఏ. హిమబిందు కథ ఎండింగ్ అంతగా నచ్చలేదు. రాగమాలిక సీరియల్ పత్రికకు చాలా నిండుదనం. దాశరథి గారితోముఖాముఖి బాగుంది.

యస్. లక్ష్మి [బాపట్ల]

* * *

మా అభిమాన నటి స్వీట్ లక్ష్మి ముఖచిత్రం ఆంధ్రసచిత్రవారపత్రిక సంక్రాంతి సంచికకు విశేషశోభను చేకూర్చింది. ఈవారపు కార్టూన్లు పత్రికకే హైలెట్. కథలు రెండుచాలాబాగున్నాయి. పి. ఏ. హిమబిందు సీరియల్ కథ బాగుంది. సీరియల్ చదువుతూంటే నా సినిమా చూస్తున్నట్లు ఫీలయ్యాము.

పోతే దీపావళి కథల వ్యాసరచన పోటీపై బహుమతులు పొందిన వ్యాసాలు కూడా చాలా కథల పోటీలో బహుమతి పొందిన రచయిత(త్రు)లను పాఠకుల[తో]కు పరిచయము గావించినందులకు సంపాదకులు అభినందనీయులు.

గీటా ఉమాశంకర్‌రెడ్డి, కమలారెడ్డి, కోటేశ్వర్ రెడ్డి. [బరంపురం]

దీపావళి వ్యాసాలు

దీపావళి కథల పోటీపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో ఎం: హెచ్. బేగమ్.వారి వ్యాసంలో ఆనందానికి ముందు వెనుకలు కథ వ్రాసేటప్పుడు రచయిత ముందు వెనుకలు చూసుకోవడమనుకుంటాను. బి.ఏ. కోర్సులో లెక్కలున్నట్లు యింతవరకూ నాకు తెలియదు అని రాశారు. పాపం వారు యింతవరకూ కాలేజీ మెట్లెక్కలేదనుకుంటాను, నా యీ ఉత్తరం ద్వారానైనా కథలో రాసినట్లు బి. ఏ. కోర్సులో లెక్కలు వున్నట్లు గ్రహించాలి.

డి. ఉదయకుమార్. (కుర్తాలోడ్)

* * *

లక్ష్మి ముఖచిత్రంతో వెలువడిన పత్రికలో మేమూహించినట్లుగానే కథలకు బహుమతులందాయి. చాలా సంతోషం. మొదటి బహుమతి పొందిన వ్యాసం విమర్శనాత్మకంగా చక్కగా వుంది. ఇక మిగిలిన రెండు వ్యాసాలు—అసలే చిన్నవ్యాసాలు. అటువంటిది అందులో అనవసర వుపోద్ఘాత మెందుకు?

—శివరావు, శారద [హైదరాబాద్.]

(50వ పేజీ చూడండి)

హైదరాబాద్ నోట్‌బుక్ —తిరుమల రామచంద్ర

భాగేశ్వర శర్మ

అభిరుచికి అనుగుణమైన వృత్తి లభించి గొప్ప పనులు చేసేవారు కొందరు. అలాటి భాగ్యం అందరికీ పట్టదు. అభిరుచిఒకటి, జీవికమరొకటి అయిన వారే ప్రపంచంలోచాలవుంది. ఏ రంగం చూచినాఈ వైపరీత్యమే కనిపిస్తుంది. ఈ శతాబ్దం ప్రారంభంలో సంఘసేవ చేసినవారందరూ న్యాయవాదులు ఉపాధ్యాయులూను. సాహిత్యసేవ చేసినవారు ,ఎక్కువమంది ఇతర వృత్తులవారు. అభిరుచికి అనుగుణమైన వృత్తిలో వున్నవారు అభిరుచికి అనుగుణమైన సేవ చేస్తున్నారా ,అదంతా ప్రవృత్తిని బట్టి, వుంటుంది. — అన్నారు. విమర్శకులొకరు. అదీ నిజమేనేమోననిపిస్తుంది! ఏమైనా, వృత్తి ఏదైనా అభిరుచి,ప్రవృత్తి ప్రబలంగా వున్నవారు చేసినసేవేల్లప్పుడూ ఎన్నడూ గొప్పగానే వుంది. ఈ కోవకు చెందినవారు శ్రీ భాగేశ్వరశర్మ. చూపరులను ఆకర్షించే సుందరవిగ్రహం, పలకరించే వారికి గౌరవాభిమానాలు ఉప్పతిల్లజేసే ప్రవర్తన, ఎవరినైనా ఆప్త మైత్రితో మించే స్వభావం. శ్రీ భాగేశ్వరశర్మ బేల్‌పహార్ (ఒరిస్సా) లో ఒక కాంతి వక్రీకరణ సంస్థ బి. ఆర్. లిమిటెడ్‌లో రసాయన శాస్త్ర పరిశోధకులు. సాహిత్యానికి గాని,కళకుగాని మళ్లీ వాదుకువస్తే భావుకతకుగాని ఏమీసంబంధం లేని వృత్తి. కాని ఆయన అభిరుచి కవిత, కళ. శ్రీ శర్మ28 సంవత్సరాల క్రితం [1950 జనవరిలో] మద్రాసులోని గవర్నమెంట్ మ్యూజియంలో దక్షిణ భారత చిత్రకారుల సంఘం యాజమాన్యాన తొలిసారిగా స్వీయచిత్ర ప్రదర్శనం ఏర్పాటు చేశారు. 1952 లో కొలంబో ప్రణాళిక క్రింద తేనాంపేటలో జరిగిన అంతర్జాతీయ ప్రదర్శనంలో చిత్రాలు ప్రదర్శించారు. దక్షిణభారతచిత్రకారుల సంఘం, ప్రొగ్రెసివ్ పెయింటర్స్ ఏర్పాటు చేసిన ప్రదర్శనాలలోను, మద్రాసులో జరిగే అఖిలభారత కళాప్రదర్శనాలలోను 1961 వరకు పాల్గొన్నారు. పెక్కు బహుమతులు పొందారు. 1961 తర్వాత ఒరిస్సాలోని బేల్‌పహార్‌కు వెళ్లడం వల్ల మద్రాసు ప్రదర్శనాలలో పాల్గొనలేకపోయారు. తర్వాత కొన్నేళ్లు తమ రసాయనశాస్త్ర పరిశోధనలో నిమగ్నులయ్యారు. కాని అభిరుచి ఊరికే వుండనిస్తుందా? మళ్లీ పాల్గొన్నారు. బొంబాయి ఆంధ్ర మహాసభ బొంబాయిలో జహంగీర్‌గాలరీలో ఏర్పాటు చేసిన ప్రదర్శనంలోను, 1974లో ఆంధ్రప్రదేశ్ లలితకళాఅకాడమీ ఏర్పాటు చేసిన ప్రదర్శనంలోను పాల్గొన్నారు. 1975 లో ప్రపంచ తెలుగుమహాసభ సందర్భంగా ఏర్పాటయిన మూడు దశాబ్దాల ఆంధ్రకళలో పాల్గొన్నారు.

ఇప్పుడు గూడు నుంచి [అంటే విడిగా వుండడమనే సంకోచం నుంచి] వెలుపలికి వచ్చాను గనుక, చురుకుగా చిత్రకళకు, శిల్పానికి సేవ చేస్తాను అన్నారు ఇటీవల కలుసుకొన్నప్పుడు శ్రీ శర్మ. ఏరడు హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ ఏర్పాటు చేసిన ప్రదర్శనంలో పాల్గొన్నారు. ఇంతవరిణతి చెంది, ఇన్ని బహుమతులు పొందిన శ్రీ శర్మ చిత్రకళలోగాని శిల్పంలోగాని ఎవరివద్దా శిక్షణ పొందక, స్వయంకృషితోనే కళాకారులుగా రూపొందడం విశేషం. శ్రీ శర్మ కవి, రచయిత. ఈయన కొంతకాలం విజ్ఞాన శాస్త్ర వ్యాసకులుగాను వున్నారు. శ్రీశర్మ వర్ణచిత్రాలు, గ్రాఫిక్కులు ప్రపంచంలోని పలువురు కళాప్రియులు, సంస్థలూ ఖరీదుచేసుకొని, భద్రపరచుకొనడం సహజం. ఈమధ్య ఒక ప్రదర్శనంలో రసాయన ప్రక్రియలలో కలిగే మార్పుల చిత్రాలు కొన్ని చూచాను. శ్రీ శర్మ రసాయన శాస్త్ర పరిశోధకులుగనుక రసాయన సమ్మేళన ప్రక్రియా ప్రతిక్రియ విక్రియలు నూతన భావాలను, నూతన ప్రక్రియలను కళాప్రియులకు అందించగలరని ఆశిస్తున్నాను.


వేద విదులకు సన్మానం :

వేదవేత్తలకు రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన సన్మానపథకం కింద ఈ సంవత్సరంకూడా సన్మానం జరిగింది. గవర్నర్ శ్రీమతి శారదాముఖర్జీ వేదవేత్తలను వేయినూట పదార్లు, శాలువతోను, వారి పత్నులను నూతన వస్త్రాలతోను సన్మానించారు. సన్మానితులైన వేదవేత్తలు వీరు: శ్రీయుతులు భమిడిపాటి విశ్వనారాయణ ఘనాపాటి [అమలాపురం,తూర్పు గోదావరిజిల్లా] దువ్వూరి పర్వేశ్వరసోమయాజులు [అమలాపురం, తూర్పు గోదావరిజిల్లా], ఎస్. టి. ఎస్. రాఘవాచార్యులు [విజయవాడ కృష్ణాజిల్లా], దెందుకూరి వెంకట హనుమంత ఘనపాటి [పొన్నూరు, గుంటూరు జిల్లా] భమిడిపాటి శేషాద్రి సోమయాజి [కరిమిల్లి, తూర్పుగోదావరిజిల్లా], గొడవర్తి సుబ్బావధానులు [తెనాలి, గుంటూరుజిల్లా].

కళాకారుల సహాయనిధి :

జాతికిజీవితం ధారపోసి, వృద్ధాప్యంలో ఇడుములపాలయిన కళాకారుల సహాయం కోసం ఒక నిధిని ఏర్పాటు చేయాలని, దానికి తాము వేయి రూపాయలు ప్రారంభ విరాళంగా ఇస్తున్నానని శ్రీ వరశురామ్ [బెంగాల్ ల్యాంప్స్] జనవరి 16వ తేదీన రవీంద్రభారతిలో ఆయన కుమార్తె కుమారి కల్పనాపరశురామ్ కూచిపూడి నృత్య ప్రదర్శనం సందర్భంలో ప్రకటించారు. అంతర్జాతీయ తెలుగు మైత్రీ సంఘం ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనానికి ఎస్. ఐ. ఇ. టి. ప్రధాన డైరెక్టర్ శ్రీ ఎస్. వి. ఎస్. శర్మ అధ్యక్షత వహించారు. ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన శ్రీ కె. వి. భాస్కరరావు [ఆంధ్ర బ్యాంకి పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్] ప్రసంగిస్తూ, కళ దేశకాలావరిచ్ఛిన్నమైనదనీ, కుమారి కల్పన తన నృత్యంతో విశ్వవిఖ్యాతి వహించాలని శుభాకాంక్ష తెలిపారు. నర్తకి గురువు శ్రీ వేదం

లోకం పోకడ – ఊమెన్



హైదరాబాద్ నోట్ బుక్

తం జగన్నాథశర్మ ప్రసంగిస్తూ, కూచిపూడి నృత్యానికి దేశంలోను, విదేశాలలోను ఆదరం ఎక్కువవుతుందంటూ,, తాము విదేశాలలో పర్యటించినప్పుడు అక్కడి ప్రజలు చూపిన ఆదరాభిమానాలు వివరించారు. ఎన్నో పాత్రలతో ప్రదర్శించదగిన కూచిపూడి నృత్యాలను, తమ తండ్రి అయిన శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణశర్మ ఏక పాత్ర నృత్యంగా కుదించారని శ్రీ జగన్నాథశర్మ వివరించారు. ప్రారంభంలో శ్రీ పార్థసారథి స్వాగతం చెప్పగా, చివరన శ్రీ సుబ్రహ్మణ్యం కృతజ్ఞత తెలిపారు. కుమారి కల్పన కూచిపూడి సంప్రదాయ సిద్ధంగా అభినయించిన రామాయణ శబ్దం భావావేశం ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి.


ఆంధ్ర మహిళా సభకు మరొక కీర్తిపతాక:

జనవరి 14వ తేదీ ఉదయం ఆంధ్రమహిళా సభ ఆవరణలో దుర్గాబాయిదేశ్‌ముఖ్ ఔట్ పేషెంట్ బ్లాక్‌కు రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ ప్రారంభోత్సవం జరుపుతూ, ప్రజావసరాలు తీర్చడంలో స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వంతో సహకరించడం ఎంతో అవసరమన్నారు. చింతామణి దేశ్‌ముఖ్ కార్డియో వాస్క్యులర్ యూనిట్‌కు కూడ ఆయన శంకుస్థాపన చేశారు. బడుగుల సంక్షేమానికి ఆంధ్ర మహిళాసభ, శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ చేస్తున్న సేవను శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రశంసించారు. డాక్టర్ చింతామణిదేశ్‌ముఖ్ రచించిన మహారాజీవన్ ప్రవాహ్ అనేమరాటి పుస్తకాన్ని గవర్నర్ శ్రీమతి శారదాముఖర్జీ ఆవిష్కరిస్తూ, దుర్గాబాయి సేవను, త్యాగాన్ని ప్రశంసించారు. అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు దుర్గాబాయి రచించిన ది స్టోన్ దట్ స్పీకెత్ అనే గ్రంథం లిఖిత ప్రతిని ఆవిష్కరించారు. మహిళా విద్యాలయం సైన్స్ బ్లాకుకు ప్రారంభోత్సవం చేసిన విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు, హోరియంటల్ లాంగ్‌మన్స్ ప్రాంతీయ శాఖమేనేజర్ శ్రీ సుభాష్ వాష్మె, ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్ అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవీ చటోపాధ్యాయ, హృద్రోగ వైద్యం కేంద్ర సలహాదారు డాక్టర్ టి.పి. కుల్కర్ణి ఆంధ్ర మహిళాసభ బోర్డ్ ట్రస్టీ అదనపు కార్యదర్శి శ్రీమతి లీలాగౌరిబాయి ప్రసంగించారు. మహిళాసభ ట్రస్టీ డాక్టర్ ఎం. ఎం. నటరాజన్ కృతజ్ఞత తెలిపారు.

ఉపశ్రుతి :

జనతావాళ్ళు నాకు నచ్చారోయ్! అన్నాడు నా మిత్రుడొకడు. నిన్నటి వరకు కాంగ్రెస్, కాంగ్రెస్ అన్నావు. ఇప్పుడేమి వచ్చింది? అని అడిగాను. నచ్చరూమరి? కేంద్ర సమాచార మంత్రి శ్రీ అద్వానీ ఎంత స్పష్టంగా చెప్పాడు చలన చిత్రాలలో ముద్దులను అనుమతిస్తామని? ఇంతకూ, జీవితంలో ఎన్నాళ్ళు లేని ముద్దు కు సినిమాలో ఎన్నాళ్ళెందుకోయ్? అని నా మీద కోపాడు మిత్రుడు. ●


తప్పక చూడండి!
కృష్ణ సమర్పించు
పద్మాలయా పిక్చర్స్
పట్నవాసం
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత జి. హనుమంతరావు
దర్శకత్వం పి. చంద్రశేఖరరెడ్డి
శ్రీ ఫిలింస్
VEEKAY



పూర్తికాని డైరీ

రషీదా బేగం

''కవిత?!...''

''...అనిత...''అంతకన్నా మాట్లాడలేకపోతుంది. ఆమె నోటంట నురుగు కారుతుంది. తన దిండుకిందనున్న డైరీ తీసి అనిత చేతుల్లో పెట్టగలిగిందంతే! కన్ను మూసింది కవిత.

''అమ్మా కవిత వెళ్లిపోయావా తల్లీ'' అంటూ ఏడుస్తున్నారు ఆమె తల్లీ, అక్కా: తండ్రి నిశ్శబ్దంగా కన్నీరు కారుస్తున్నాడు. కన్నీరు కారుస్తూ చుట్టూ చూసిందిఅనిత. గుమ్మానికానుకుని పైకి కనిపించనీయకుండా తనలో తానే బాధను దిగమ్రింగుకుంటున్నాడు కవిత బావ.

''అయ్యయ్యో! ఎంతపని జరిగింది? ఇప్పుడేనమ్మా నవ్వుతూ మాట్లాడింది. నాతో ఈరోజు మీ పుట్టినరోజని, మీదగ్గరికెళ్లాలని గడపదాటింది. ఎక్కడున్నదో ఏమో ప్రాణం తీసుకుంది'' అనితతో చెప్పుకుపోతుంది పొరుగింటామె.

''నాకోసం గడప దాటకున్నా బాగుండేదే కవితా!'' అంటూ ఏడ్చింది.

''అనితా!'' పి సూ బైటగుమ్మంలో నిల్చున్నాడు రమేష్.

''అన్నయ్యా! కవిత మనకిక లేదన్నయ్యా!'' అంటూ ఏడుస్తూ అతని భుజంపై తల ఆన్చుకుంది.

ఆ వార్త వింటూనే కొయ్యబారిపోయాడు రమేష్.

''ఎట్లా జరిగిందీ అన్యాయం'' అని మాత్రం అనగలిగాడు.

''పాము కరిచిందీ...''

తల నిమురుతూ, అనితను ఓదార్చి ఆమెని వదిలి లోపలికొచ్చి కవిత శవాన్ని చూశాడు. శాశ్వతంగా నిద్రపోతున్న కవిత మొహాన్ని చూడగానే అతనికీదుఃఖం పెల్లుబికింది. ఆ రోజు సాయంత్రం కవిత దహన క్రియలు జరిగాయి.

''అనితా... ఇంటికి పద'' అంటూ కారెక్కించిన అన్నయ్యను యాంత్రికంగా అనుసరించింది. మనసంతా కవిత చుట్టూ తిరిగింది. కవితతో పరిచయం విచిత్రంగానే జరిగింది. కవిత తన బాల్య స్నేహితురాలు కాకపోయినా తామిద్దరి మధ్య ఎందుకో అనురాగం పెనవేసుకు పోయింది.

అనిత డాక్టర్‌గా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తుంది. ఓ రోజు వో అమ్మాయి జ్వరంగా ఉందంటూ తన దగ్గరికొచ్చింది. ఆ అమ్మాయి కచ్‌వర్క్ చేసి ఉన్న చీర కట్టుకున్నది. అనితకు కూడా చాలా కుట్లు వచ్చు కానీ వర్క్ మాత్రం రాదు. దాని ద్వారానే ఆ అమ్మాయి పరిచయమైంది.

ఆ రోజు ఆసక్తిగా ''ఏం పేరు ?'' పరీక్ష చేస్తూ అడిగింది డా. అనిత.

''కవిత'' చెప్పిందామ్మాయి.

''ఎప్పట్నుంచి వస్తుందీ జ్వరం ?''

''అయిదారు రోజుల నుంచి ఉందండి.''

''ఈ టాబ్లెట్స్ వాడండి'' అంటూ మాత్రలకి చీటీ వ్రాసిచ్చింది.

అది అందుకుని వెళ్లిపోయింది కవిత.

వారం రోజుల పిదప అనిత యిల్లు వెతుక్కుంటూ వెళ్ళింది కవిత.

అప్పటికి స్నానం చేస్తూంది తను.

ఆనాటి దృశ్యం అనితకింకా జ్ఞాపకం వుంది. తను హాల్లోకొచ్చేసరికి అన్నయ్య ఏదో పలకరిస్తున్నాడు. తనను చూస్తూనే ''నమస్తేనండీ'' కూర్చున్న చోటునుండే లేచి అన్నది.

"జ్వరం తగ్గిందా? ఎలావుందిప్పుడు?" నవ్వుతూ అడిగింది

అన్నయ్య బైటికెళ్ళిపోయాడు.

"తగ్గిందండి ఆ విషయమే చెప్పాలని వచ్చాను"

"ఏమండీ మీకు కచ్‌వర్క్ వచ్చా!" తాను మరో కుర్చీలో కూర్చుంటూఅడిగింది

"వచ్చండీ దేనికండీ?"

"నాకు నేర్చుకోవాలనుందండీ. కానీ నేర్పేవారెవరూ లేరు"

"మీ కెప్పుడు వీలవుతుందో చెప్పండి. వచ్చి నేర్పిస్తాను."

వెంటనే ఉత్సాహంగా అంది కవిత.

"చాలా థ్యాంక్స్. అడక్కుండానే అంగీకరించారు. ఆదివారం మధ్యాహ్నం మీకు తీరికైతే రండి."

"అలాగేనండి. తప్పకుండా వస్తాను. వెళ్తొస్తానండి" అంటూ లేచింది.

"ఉండండి. కాఫీ తీసుకొండురుగాని.."

"ఫర్వాలేదండి. తీసుకునే వచ్చాను."

"మళ్ళీ నాతో తీసుకుందురు. కూర్చోండి" అని కూర్చోబెట్టింది తను.

"ఏం చదువుతున్నారు?"

"బి. ఎస్సి. చదివి గర్ల్స్‌హైస్కూల్లో టీచరుగా పనిచేస్తున్నానండి."

"మీ నాన్నగారేం చేస్తారు? ఎంతమంది మీరు?"

"బ్యాంక్‌లో క్లర్కండి. మేంనలుగురం ఆడపిల్లలం. నేను రెండోదాన్ని. మీ రెంత మంది?"

"నేనూ, మా అన్నయ్యే. అన్నయ్య ఇంజనీర్. ఇక్కడే ఏడాది నుండి ఉంటు న్నాడు. నాకు నాల్గు నెల్ల క్రితమే ఇక్కడ ఉద్యోగం దొరికింది. ఇక్కడి కొచ్చేశాం. మా నాన్నగారు రిటైర్డ్ హెడ్ మాస్టరు"

ఇంతలో పని మనిషి కాఫీ, టిఫిన్ తెచ్చింది. కాఫీ తీసుకున్న పిదప వెళ్ళి పోయింది కవిత.

ఆ విధంగా కవితతో పరిచయమేర్పడింది. ఆ పరిచయమే స్నేహంగా మారి వీడని బంధ మయి పోయింది.

కారు ఆగటంతో ఆలోచనా లోకం నుండి ఉలిక్కిపడింది అనిత. ఇప్పుడు గుర్తుకొచ్చింది తను కార్లో ఉన్నానన్న సంగతి.

"దిగు" అంటూ దిగాడు రమేష్. మౌనంగా అతన్ని అనుసరిస్తూ వరండాలో ఎదురైన తల్లిని కూడా చూడకుండా సరాసరి తన గదిలో కెళ్ళిపోయింది.

"దాని కోసమని వెళ్ళి నువ్వూ ఇప్పు డొచ్చావు? ఎక్కడున్నావురా? అనిత ఫ్రండ్స్ అంతా వచ్చి, ఎదురు చూసి వెళ్ళి పోయారు." అంది మహాలక్ష్మమ్మ.

"చూశావుగా అనితను... ఎలా ఉందో! అమ్మా మన అనిత స్నేహితురాలు కవిత పాము కాటుకి చచ్చిపోయింది ..."

"అరె ఎంత పని జరిగింది? నిన్న మనింటి కొచ్చి నాతో ఎంచక్కా మాట్లా డింది రా ఆ అమ్మాయి"! తల్లి విచారిం చింది.

"అంతేనమ్మా. ఈ రోజు నవ్వుతూ కనిపించిన వారు రేపెక్కడుంటారో? రేపుపై నమ్మకమే లేదు. దాని పుట్టిన రోజు కాస్తా కన్నీటి రోజుగా మారింది. ఇప్పుడే దహనక్రియలు జరిగాయి" అంటూ నిట్టూర్చాడు.

"ఇప్పుడెలా సముదాయించాలో దాన్ని ఏ బాధను ఓర్చుకోలేదు" అంటూ లోపలి కెళ్తున్న తల్లి వెనకే నడుస్తూ అడిగాడు "నాన్నేరి?"

"మీ కోసమే చూస్తానంటూ ఇప్పుడే బైటికెళ్ళారు."

"ఎక్కడికెళ్ళారా" ఇంతలోనే వచ్చాడు రామ్మోహన్.

జరిగింది చెప్పింది మహాలక్ష్మి. చెప్పింది వినికూతురుదగ్గరికొచ్చాడు.అనిత దిండులో మొహం దాచుకుని ఏడుస్తుంది.

"అనితా! అరెరె ఏడుస్తున్నావా!" అంటూ తల నిమిరాడు.

"నాన్నా" అంటూ తండ్రి గుండెల్లో మొహం దాచుకుంది ఏడుస్తూనే.

"ఏడవకమ్మా! పోయినవాళ్ళ కోసమే కృశించిపోతే ఈలోకం ఎప్పుడో అంతమై పోయేది. ఈనాడు కవితే గాదు. ఏనాడో ఓనాడు అంతా ఈలోకాన్నొదలాల్సినవారమే పదమ్మా. కాస్త ఎంగిలి పడుదువు" అన్నాడు కాని డా. అనిత కదల్లేదు.

"నువ్వు డాక్టరువై ఉండి కూడా ఇలా బాధ పడితే ఎలాగమ్మా. నువ్వే అంటావుగా రాత్రిళ్ళ కొంచెమయినా తినాలని. రామ్మా. రా!' గారాబంగా అని దారితీస్తున్న తండ్రిని కళ్ళు తుడుచుకుంటూ అనుసరించిందిఅనిత.

ఆ రాత్రి రమేష్‌కు నిద్రే రాకున్నది. కన్నుమూసినా, తెరచినా కవిత రూపమే! కవితను ఎంతగా ప్రేమించాడు! ఎంతగానో తన హృదయంలో ఆమెకు స్థానమివ్వాలని తనలో సగం కావాలని ఎన్ని కలలుకన్నాడు. ఆ కలలన్నీ కలలుగనే మిగిలిపోయాయి.క్షణ క్షణం మొన్నకవితతో మాట్లాడిన మాటలే గుర్తుకొస్తున్నాయి. పెళ్ళిచేసుకుంటానంటే పెద్దలతో చెప్పండి అంది. ఆ పెద్దలతో చెప్పేనేలోగా కవిత తనకు దూరంగా వెళ్ళి పోయింది. తలచుకుంటుంటె కనులవెంబడి నీరు కంటి కొనలనుండి జారిపోతుంది. అనిత స్నేహం పోయిందని బాధ పడుతుంది. మరొకరితో స్నేహం చేయగలం. కానీ ఎన్నో మధుర భావాలు ఊహించుకుంటూ ఎన్నో తీయని కలలుకంటూ కవితే తనది కావాలనుకున్నాడే!

ఆ స్థానంలో కవిత తప్ప ఇంకెవ్వరూ తనకు తగరు. మరి ఆ కవిత లేదుగా! ఇలా ఆలోచించు కుంటూ అనిత మంచం వైపు చూశాడు. ఆమె లేకపోయేసరికి ఆశ్చర్యంగా లేచి గోడ గడియారం చూశాడు. పావుతక్కువ పన్నెండు చూపిస్తుంది ముల్లు. అనిత గదిలో లైటు వెలుగుతుంది. ఇప్పుడేం చేస్తుం దబ్బా అనుకుంటూ తడిగా ఉన్న కళ్ళు బాగా తుడుచుకుని వెళ్లాడు. అనిత టేబిల్‌పై తల ఆన్చి నిశ్శబ్దంగా రోదిస్తుంది.

ఆమె చేతిలో కచ్‌వర్క్ చేసిన చేతిగుడ్డ ఉంది. అది కవితే కుట్టినట్లు చూడగానే గుర్తుకొచ్చింది రమేష్‌కి.

"అనితా... ఏమిటమ్మా ఇది! ఇలా అర్ధరాత్రిళ్లు ఏడిస్తే నీ ఆరోగ్యం ఏం కాను? ఏడవకమ్మా, ఏడవకు." రోదన నిండిన స్వరంతో దగ్గరి కెళ్ళి అన్నాడు.

"...కవితే గుర్తుకొస్తుందన్నయ్యా."

"అన్నీ పోయినా మనకు చివరకు మిగిలేది ఈ జ్ఞాపకాలేనమ్మా! పద పడుకుందువు. కళ్ళు చూడెలా వాచి ఎర్ర బడ్డాయో. నాన్న చూస్తే బాధపడ్తారు. రామ్మా! అంటూ అనితను నడిపించు కుంటూ పడుకోబెట్టి తను తన పక్కమీది కెళ్ళిపోయాడు రమేష్

* * *

రమేష్ ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

పూర్తికాని డైరీ

ఆరోజు తను లీవ్ పెట్టింది. తండ్రి పూజలో ఉన్నాడు. తల్లి పన్లో ఉంది. అనిత ఒక్కత్తే తన గదిలో కూర్చుంది. ఇంతలో కన్నుమూస్తూ కవిత తన డైరీ నిచ్చిన సంగతి గుర్తొచ్చి తీసింది. చదవ సాగింది.

'అనితా! డైరీ అంటే తేదీ వేసుకుని వ్రాసుకుంటాం. నేనూ అలాగే వ్రాసుకుంటాను. నా జీవితమే ఓ గాథ అందుకనే ఈ డైరీ ఆధారంగా నా కథ నీతో చెప్పుకుంటున్నట్లుగా వ్రాసుకుంటున్నాను.

అనిత! నువ్వే అన్నావు గుర్తుందా! 'డోంట్ ఫరగెట్ యువర్ ఫ్రండ్ అన్‌టిల్ బ్లడ్ ఈజ్ రెడ్ ఇన్ యువర్ బాడీ' నాకు మాత్రం ఎప్పుడూ ఈ మాటే గుర్తొస్తుంటుంది. ఏ బాధలున్నా ఆత్మీయులతో చెప్పుకోవాలంటారు. ఇక నా కథ మొదలెడ్తాను. అనిత నిజానికి నా కథ ఎవరైనా వ్రాస్తే వారికి బహుమతి కూడా వచ్చే అవకాశ ముంటుందని నేను అప్పుడప్పుడూ అనుకుంటూంటాను. 'అభాగ్యుల బ్రతుకులు ఇతరులు చిత్రాలు గీసుకోటానికి నవలలు రాసి బహుమతులు పొందటానికి మాత్రమే పనికొస్తాయి' అని ఎక్కడో చదివినట్లు గుర్తు.''

నీకు తెలుసుగా నేను పుట్టింది, పెరిగింది ఇక్కడే! నీ స్నేహం మొదలై ఇంకా ఏడాది కూడా కాకపోయినా మన ఇద్దరిమధ్య ఎంతో ఆత్మబంధం అల్లుకుంది. ఆ బంధాన్నిం కెవరూ తెంపాలకున్నా తెంచలేరు.

నేను పుట్టినపుడే బావ నా భర్తని అనుకున్నారట మా పెద్దలు. ఎప్పుడూ వేసవికాలం సెలవుల్లో మా ఇంటికొస్తాడు. నవ్విస్తాడు. ఏవేవో చెప్తాడు. ఆ రోజులు మాకు తెలీకుండానే గడిచిపోయేవి.

నేను యింటర్ ఫైనల్‌లో ఉండగా ఓ సంఘటన జరిగింది అనితా! అప్పుడు నాకు మా క్లాస్‌మేట్ రామకృష్ణతో బాగా పరిచయముంది. అదికాస్తా ప్రణయంగా మారటం వల్లనే బావకు ఉత్తరాలు వ్రాయటం తగ్గించాను. క్లాసులో పాఠం వింటూ అప్పుడప్పుడూ నావైపు చూడ్డం రామకృష్ణకు అలవాటు, ఆ రోజుల్లో నాకో క్లోజ్ ఫ్రండుండేది. పేరు సునీత. మేం

ఎప్పుడూ పక్కపక్కనే కూర్చునేవాళ్లం."

ఓ రోజు మామూలుగానే రామకృష్ణ చూస్తున్నటున్నాడు అయినా నేనేమీ గమనించకుండా పాఠం వింటున్నాను. ఇంతలో నెమ్మదిగా అంది సునీత.

"కవిత. రామక్రిష్ణని తన్నాలే."

"దేనికీ?" ఆశ్చర్యంగానే అడిగాను..

"లేకపోతే ఎప్పుడూ నావైపే చూస్తుంటాడే" అంటుండగనే రామకృష్ణ కొంచెం నవ్వుతూ చూశాడు.

"అదిగో చూడు... ఎలా చూపి నవ్వుతున్నాడో."

"నిన్ను ప్రేమిస్తున్నాడేమోలే"లేనినవ్వు తెచ్చి పెట్టుకుంటూ అన్నాను.

"ఛీ పోవే" అంటూ సిగ్గుపడూ తలొంచుకుంది.

"ఊఁ ఊ ఇది క్లాసు. పాఠం విను" అనేసి పాఠం వింటుండిపోయాను.

ఆరోజు రాత్రి కూడా ఆ విషయమే ఆలోచిస్తుండిపోయాను. మర్నాడు ఈ విషయం రామకృష్ణతో చెప్పాలనుకున్నాను కానెందుకో చెప్పలేకపోయాను. మామూలుగా రోజులు గడుస్తున్నాయి.

చివరిపిరియడు హిందీక్లాస్‌కాగానే నేనూ, సునీత మాట్లాడుకుంటూ ఇంటిదారి పట్టాం. ఇంతలో రామకృష్ణ మా ముందుగా సైకిల్ మీద వెళ్ళాడు.

"రామకృష్ణకు ఇంగ్లీషులో ఫస్టు మార్కనుకుంటాను" అంది సునీత.

"అఁ... ఎంతైనా తెలివి గలవాడు గదా !" అన్నాను.

"మన క్లాసులో నువ్వూ అతను తప్ప యింకెవరున్నార్లే" అన్నది.

"మహా అప్పటికి నువ్వు తక్కువైనట్లు" అన్నా నవ్వుతూ.

"అదిసరే అతనితో మాట్లాడే అవకాశమే దొరక కున్నది. వో సారి నన్నతనికి పరిచయం చెయ్యవే."

"ఏమ్మా... నువ్వే పరిచయం చేసుకోలేవా ?"

"ఆ బలహీనతే అర్థం కాకున్నది."

"ఇదంతా ఎందుకే నిజంచెప్పు నువ్వతన్ని ప్రేమిస్తున్నావు కదూ !"

"ఊఁ—"

"ఊ లేదు ఆ, లేదు. ఔనూ అని అని చెప్పవే" అంటూ మొట్టాను.

"కాని ఆ విషయం అతని కెలా తెలుపను ?"

"సరే... నే తెలిపి మీ వివాహం జరిపిస్తాను" అన్నాను.

"కవితా ! నిజంగానా" అంటూ నా చేతులు తన చేతుల్లోకి తీసుకుంది. కృతజ్ఞతతో ఆమె కళ్ళు మెరిశాయి.

"నిజం సునీతా ! నీ ఆనందం కన్నా నే కోరేది లేదు. నీ సుఖాన్ని కోరే ఈ స్నేహితురాలుందని ఎప్పటికీ మరువకుండా ఉంటే నా కంతే చాలు."

"అంతటికృతఘ్నురాల్ని ఎప్పటికీ కాలేను కవితా" ఆనందంగా అంది.

అలా మాటల్లో ఇల్లు చేరుకున్నాం. ఇంటికెళ్లగనే బావదగ్గర్నుంచి వచ్చిన ఉత్తరం చూపింది చెల్లాయ్. అప్పటికే దాన్నెవరో చదివేసికూడా ఉన్నారు.

"డియర్ కవితా.

పరీక్షలు చాలా దగ్గర్లో ఉన్నాయి.బాగా చదువు. నా ఎగ్జామ్స్ పూర్తవగానే అమ్మతో వస్తున్నాను" అంటూ వ్రాశాడు. కాఫీ త్రాగి చదువుకుంటూ కూర్చుంటే మనసొప్పనంటుంది.

బావ ఎప్పుడూ మర్చిపోకుండా ఉత్తరాలు వ్రాస్తుంటాడు తను జవాబివ్వటం మరిస్తే అబ్బ ఎంత కోపమో! చెప్పలేం. రామక్రిష్ణని ప్రేమిస్తూ బావను మర్చిపోవాలనుకున్నాను. కానీ 'సునీత కోసం ఇప్పుడు రామక్రిష్ణని మర్చిపోవాలి. సాధ్యమైనదేనా! రెండేళ్ల స్నేహం క్షణంలో ఎలా తెగుతుంది?! భగవాన్! బావ ఎప్పటికీ తనవాడేనని రాసి వుందేమో! అందుకే ఇలా మారిందేమో అనుకున్నాను.

మర్నాడు సాయంత్రం రామకృష్ణను కలిశాను.

"కవితా! మా అమ్మకు కోడలుకావాలని చాలా తొందఱగా ఉంది. ఏమంటారో తమరు..." కొంటెగా అన్నాడు.

"చదువు పూర్తి కాకుండానే?..." అన్నాను.

"నేనూ అదే అంటే దానికీ దీనికీ సంబంధ మేముంది అంది. నాన్న అదే అన్నారనుకో... మరీ..." నీ ఉద్దేశం ఏమిటోనన్నట్టుగా అడిగాడు.

"రామూ..."

"ఏమిటి ఆగావ్?"

"మరేం లేదు... నా ఫ్రెండు సునీత... నెరుగుదువుగా."


"ఎందు కెఱుగను. నాకు మహా మంట. నే నెప్పుడూ నీవైపు చూడబోయినా నా మీదే వుంటాయి ఆవిడ చూపులు" కసిగా అన్నాడు.

"జాగ్రత్తగా మాట్లాడు. అది నా డియరెస్టు ఫ్రెండు" బెదిరిస్తున్నట్టుగా మాట్లాడాను.

"అయ్యబాబోయ్. ఏం చేస్తావ్ ?" భయపడుతున్నట్టు నటించాడు. నాకు నవ్వొచ్చింది. నాతోపాటు అతనూ నవ్వేశాడు.

"ఆ అయితే ఇప్పుడేమయిందంటావ్?" అడిగాడు.

"సునీత నా ప్రాణంతో సమానం. దానికోసం ఏమైనా చేయగలను రామూ."



"ఇప్పుడేం చేయబోతున్నావు ఆవిడ కోసం" నవ్వుతూ అడిగాడు.

"రామూ! ముందు ఇది చెప్పు. నాకో కోరికుంది తీరుస్తావా ?"

"నువ్వడగాలేగాని..."

"ప్రామిస్ చెయ్" అంటూ చెయి జాపాను. నవ్వుతూ నా చేతిలో చెయి వేశాడు అతను.

కలకాలం ఇలాగే వీడని బంధంలా ఉండా లనుకున్నాను. ఈ వాగ్దానంతో ఈ బంధం



తెగిపోతుందనుకోగానే కళ్లల్లో నీరు అద్దంలా నిల్చింది.

రామకృష్ణకు ఆ కన్నీరు కనిపించ కుండా జాగర్త పడ్డాను.

"నీ కోరికేమిటో తప్పకుండాతీరుస్తాను కవితా. ఇదే నా వాగ్దానం. నీ కోరికలు తీర్చేకన్నా నాకు మరేమీలేదు"అతనా చివరి మాట అంటుంటే ఎంత జాగర్త పడ్డా కన్నీరు జారిపోయింది.

"కన్నీరా...!" ఆశ్చర్యపోయాడు.

"అబ్బే..." అంటూ చప్పున తుడుచు కుని అన్నాను.

"ఊ నేనేం చేయను?"

"నువ్వా...నువ్వా"

"సందేహమెందుకు కవితా...చెప్పు"

"రామూ... నువ్వు సునీతను పెళ్లి చేసుకోవూ!" తొందరగా అనేశాను.

అతనేమీ మాట్లాడలేక నావైపు చూస్తుండిపోయాడు.

"ఇదే నా కోరిక" తలొంచుకుని అన్నాను. అతనివైపు చూడలేక పోయాను.

"క్షమించు కవితా! అదీ నీ తీరని కోరిక కాగలదు" అన్నాడు.

పూర్తికాని డైరీ

"చేసిన వాగ్దానం?..."

"హుం వాగ్దానం. వాగ్దానాలు చేసినంత మాత్రాన మనసులు వేరై పోతాయా కవితా?" అతనలా అంటుంటే నేను బల వంతాన దుఃఖాన్ని అదిమిపట్టాను.

"నేనెందుకు సునీతను వివాహమాడాలి! నీ మనసులో కెందుకొచ్చిందా ఆలోచన"? ఆవేశంగా అడిగాడు.

"ఆమె నిన్ను ప్రేమిస్తుంది."

"నేను నిన్ను ప్రేమిస్తున్నా"

"అది జరగని పనంటున్నా"

"అలా అనకు రామూ. నువ్వు క్లాసులో నావైపు చూసినప్పుడల్లా నువ్వు తన్నే చూస్తున్నావని నమ్మి నిన్ను ప్రేమిస్తుందా అమాయకురాలు. రామూ నిన్ను వేడు కుంటున్నా, నా స్నేహితురాలు బాధ పడు తుండగ నేను సీదాన్ని ఎప్పటికీ కాలేను. మర్చిపో" గంభీరంగా నే అన్నాను.

"మీవాళ్లను ఒప్పించైనా నిన్ను చేసు కుంటాను" అంతకన్నా గంభీరంగాఅన్నాడు.

"అక్కర్లేదు. నేనసలు నిన్ను ప్రేమించ లేదు" ఆవేశంగా అన్నాను. ఆ మాటలు ఎందుకన్నానో నాకే తెలీదు.

"కవితా త్యాగానిక్కూడా హద్దుండాలి. నీ సునీతకోసం మరేమయినా చేయి. కానీ కవితా నీ ప్రియుణ్నికూడా ఆమెకు అంకితం చేయకు. నువ్వు ప్రేమించ లేదన్నంత మాత్రానే నే నమ్ముతాననుకున్నావా! నా మనసును గాయపరచకు కవితా! అప్రసంగం ఇక మర్చిపో ఇంటికెళ్దాం పద."

"వెళ్లాలనిలేదు. ఇంటి దగ్గర సునీత నాకోసం ఎదురు చూస్తుంటుంది. నేనేం చెప్పను..."

"సరే నేను చెప్తాను పద"

"అవసరంలేదు, నువ్వెళ్లొచ్చు."

"ఇక్కడే వుంటావా? చీకటి పడ బోతుంటే"

"నువ్వంగీకరించేవరకు కదలను" మొండిగా అక్కడే కూర్చున్నాను.

"నాకేం భయం. నిన్నెత్తుకుని రిక్షా ఎక్కిస్తాను."

"నే ఇంటికే వెళ్లను. నువ్వెవరవు?" విసుగ్గా అన్నాను.

"ఎవర్నో తమకు తెలీదా?" అంటూ చేయి పట్టుకున్నాడు.

"ఛీ మాట ఇచ్చి కాదనే వాళ్లంటే నాకు మహా అసహ్యం" అంటూ కోపంగా విదిలించుకున్నాను.

"మనసిచ్చి మోసగించే వాళ్లన్నా నాకూ మహా అసహ్యం."

"ఔను నే మోసగత్తెనే. అందుకే నన్ను మరువ మంటున్నాను" కోపంగా అన్నాను.

"అబ్బ కోపంలోకూడా ఎంత అందం!"

"రాము! ఔనో కాదో ఒకే మాట చెప్పెయ్. కాదంటే మాత్రం నీ కంటికి మాత్రం నేను మళ్లీ కనిపించను. ఇదే చివరి చూపౌతుంది."

"అంతే నంటావా కవితా... ! అలాగే నీ కోసం అంగీకరిస్తున్నా. నీ కోరిక తీరుస్తున్నా. ఇక మన మధ్య ఏ బంధ ముందని నువ్వు కోరికలు కోర్తావు... నేను తీరుస్తాను, చీకటి పడింది. ఇంటికి పద" బాధగా అన్నాడు.

ఆ కంఠంలో రోదన ఉందని గమనించ గలిగాను. నేనేమీ మాట్లాడలేక పోయాను. మౌనంగా ఇల్లు చేరుకున్నాను. అప్పటి వరకూ సునీత నా కోసం వెయిట్ చేసి వెళ్లిపోయిందట.

* * *

మర్నాటి ఉదయం ఆదివారం. పరీక్షలు దగ్గర్లో ఉన్నాయన్న ధ్యాసతో చదువులో మునిగాను ఎలాగైనా క్లాసు రావాలని, ఎంట్రెన్స్ రేంక్ రావాలని ట్రై చేస్తున్నాను. చిన్నప్పట్నుంచి నాకు డాక్టరు కావాలని ఎంతో కాంక్షగా ఉండేది. ఆ ధ్యాసవల్లే ఇంట్లో ఎవరెంత వద్దన్నా ఈ బై. పి.సి. లో చేరాను. తొమ్మిదింటికే ఆ ప్రాంతాన సునీత మా ఇంటి కొచ్చింది. నాకు తెలుసు తప్పకుండా వస్తుందని.

"హలో క్లవర్‌గారు చదివేస్తున్నారు బాగా!" అంటూ వచ్చి నా ప్రక్కన కూర్చుంది.

"ఏం చదునోలే. బుర్ర కే ఎక్క కున్నది."

"పోదూ నువ్వెప్పుడూ అలాగే అంటావు. అది సరేగాని అతన్నడిగావా ?" అంటూ ఆతృతగా ప్రశ్నించింది.

"ఆఁ చెప్పటం మర్చాను. అతను అడగ్గానే పెళ్లికి సై అన్నాడు. నిజంగానే



మనోజ్ఞమైన రూపకల్పన
నీలి, ఆకుపచ్చ, గ్రే, నలుపు, బ్రౌన్ మరియు వెయిట్ రంగులు ఎవరూ, ఎప్పుడూ, ఎక్కడా సమర్పించని విస్తృత శ్రేణిలో!
కాటన్ బట్టలలో పాప్లిన్స్, కేంబ్రిక్స్, సాటిన్స్, డ్రిల్స్, గేబర్డిన్స్...ఇంకా పాలియెస్టర్ మిశ్రిత సూటింగులు మరియు షర్టింగులు.
మదురా బట్టలు
తయారుచేయువారు :
మదురా కోట్స్
డీలర్లు :
మదురా సౌత్ ఇండియా కార్పొరేషన్ (ప్రై.) లిమిటెడ్, 156, వస్త్రలత, విజయవాడ 520 001. మదురా సౌత్ ఇండియా కార్పొరేషన్ (ప్రై.) లిమిటెడ్, 3-4-491, బుక్కారి బిల్డింగ్, 1వ ఫ్లోర్, హోల్‌సేల్ క్లాత్ మార్కెట్, సికింద్రాబాద్ 500 003. శ్రీ లక్ష్మి టెక్స్‌టైల్స్, వెసెంట్ రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ 520 002.
MCL-233 TEL

అతను నిన్ను ప్రేమిస్తున్నాడట'' లేని హుషారు తెచ్చి పెట్టుకుంటూ అన్నాను. చెప్పుంటే మౌనంగా, ఆనందంగా వింటుండి పోయింది.

''వాళ్లమ్మకు కోడలు కావాలని చాలా తొందరగా ఉందట. రేపు మీ ఇంటికి వాళ్ల నాన్నను పంపిస్తానన్నాడు. మన పరీక్షలు ఫినిష్ కాగానే మా సునీతమ్మ పెళ్లికూతురౌతుంది'' నవ్వుతూ అన్నాను.

''కవితా! నీ ఋణం ఎప్పటికీ తీర్చుకో లేనే.''

''దేనికమ్మా!''

''నీ ప్రోత్సాహం వల్లేగా అతని ఉద్దేశమేమిటో తెలిసింది.''

''అబ్బో ఇది కూడా ఒక పెద్ద ఘన కార్యమేనా!''

సిగ్గుపడుతూ తలొంచుకుంది.

''ఇక చాలించవమ్మా సిగ్గు. పరీక్షలింకెంతో దూరంలేవు.'' అంటూ జవాలజీ నోట్స్ సునీత చేతి కిచ్చాను. చాలా సేపటి వరకు ఎవరికి వారుగా మౌనంగా చదువుకున్నాం.

* * *

పరీక్షలన్నీ తృప్తిగనే వ్రాశాన్నేను. కాని క్లాసొస్తుందన్న నమ్మకం పోయింది. దేనికంటే వేరే చెప్పనక్కరలేదు.

ఇంతలో పరీక్షలు వ్రాసేసి, మా బావ అత్తయ్యతోపాటు వచ్చేశాడు. అత్తయ్యకు అమ్మవారు వచ్చింది. ఆమె లేవలేని స్థితిలో మా ఇంట్లోనే వుండిపోయింది.

సునీత పెళ్లి నిశ్చయమైంది. ఆ పెళ్లికి నే నొక్కర్తెనే వెడ్తుంటే బావ కూడా వచ్చాడు నాతో.

పెళ్లి పందిట్లో నావైపోసారి చూసి చూసి ఎందుకో తన్లో తానే నవ్వుకున్నాడు రామకృష్ణ. మాట్లాడే అవకాశం కూడా దొరకలేదు. నా గుండెల్లో అగ్నిలా రగులుతున్న బాధను దిగమింగుకుంటూ సునీతను ఆశీర్వదించాను. అత్తవారింటి కెళ్లబోతూ నన్ను చుట్టేసి భళే ఏడ్చింది సునీత నేనూ ఏడ్చాను. కాని ఎందుకో దానికి తెలియదు...

మా అత్తయ్య వ్యాధిగ్రస్తురాలై బావను నాన్న కప్పగించి కన్ను మూసింది. ఇప్పుడు అతనూ మా ఇంట్లో ఒకసభ్యుడై పోయాడు.

లియో టాల్‌స్టాయ్ 150 వ జయంతి

లియో టాల్‌స్టాయ్ 150వ జయంతి ఉత్సవాలను నిర్వహించటానికి సోవియట్ రచయితల యూనియన్ ఒక అఖిల యూనియన్ సన్నాహక కమిటీని నియమించింది. టాల్‌స్టాయి జయంతి సెప్టెంబరు మాసంలో జరుగుతుంది. ఈ కమిటీలో ప్రముఖ ప్రజానాయకులు, రచయితలు, సాంస్కృతిక ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, పాత్రికేయులు సభ్యులుగా వున్నారు. సోవియట్ రచయితల యూనియన్ ప్రథమ కార్యదర్శి జార్జి మార్కోవ్ ఈ కమిటీ అధ్యక్షులుగా వున్నా వుంటారు.

కొంత కాలానికి రిజల్ట్సొచ్చాయి. నాకు సెకండు క్లాసొస్తే నాకే ఆశ్చర్య మనిపించింది. ఇంట్లో అందరికీ సంతోషమే. బావ బి. యస్సీ ఫస్ట్‌క్లాసులో పాసయ్యాడు ఆ రోజు తన తల్లిని జ్ఞాపకం చేసుకుంటూ నా ముందు పసిపిల్లాడులా ఏడ్చాడు.

''ఈ సమయంలో అమ్మే వుంటే ఎంతగా సంతోషించేదో కవితా! కానీ నా దురదృష్టం. నా పరీక్ష రోజుల్లో నాకోసం టీ చేస్తూ, నాతోపాటు చాలా సేపు జాగారం చేసేది...''

''ఎవరికైనా ఏ వయసులోనైనా తల్లిలేని లోటు లోటే బావా! ఎంతైనా తల్లిలేని లోటు మరోటి లేదు. బాధపడకు బావా. అత్తయ్య నీ ముందు లేకున్నా పై నుండి నిన్నెప్పుడూ దీవిస్తూనే ఉంటుంది'' అంటూ సముదాయించాను.

మా నాన్నకు వచ్చే జీతం అంతంత మాత్రంగానే సరిపోయేది మా సరిత అంటే నా తర్వాతది టెన్త్ పాసయింది. దాన్ని ఇంటర్‌లో చేర్చాలి.

మా అక్కయ్యకు సంబంధాలు చూస్తున్నా ఒక్కటీ కుదరకున్నాయి. ఆ రోజు సాయంత్రం నాన్న తన గదిలో బావతో మాట్లాడుతున్నారు. నేను వినకూడదనుకుంటూనే అనుకోకుండా ఆ గది కిటికీ కానుకున్నాను. కిటికీ తలుపులు మూసే వున్నా సంభాషణ వినిపిస్తూనే ఉంది.

పూర్తి కాని

''సుజాత కెక్కడా సంబంధాలు కుదరకున్నాయి. కొద్దో గొప్పో అయితే ఇచ్చుకోగలనుగానీ ఇరవై, ముప్పైవేలంటే ఎక్కడ్నుంచి తేను...?'' బాధగా అంటున్న నాన్న గొంతు.

''ఈ రోజుల్లో అలా వున్నాయి మామయ్యా... ఉన్నంత మాత్రాన ఏం చేస్తాం. ఆడపిల్ల పెళ్లి చేయాల్సిందే...'' అంటున్నాడు బావ.

''హరి... సుజాతను నువ్వే చేసుకోరా!''

''మామయ్యా!''

నేనుకూడా ఆ మాటకు ఉలిక్కిపడ్డాను ఇంకా ఆత్రుతగా చెవులప్పగించాను.

''చిన్నప్పుడు నిన్నూ కవితను అనుకున్నాం. కానీ అనుకున్నవన్నీ జరగవు ... మీ అమ్మేమో కవిత తన కోడలు కావాలంది. హా ఒక్కమాట చెప్తాను. కవిత చదువుకున్నది. ఇంకా చదవాలనుకుంటుంది. కానీ సుజాత ఏమీ చదవలేదని నీకు తెలుసుగా. ఇప్పుడు చదువుకున్న వారికే చేసుకుంటున్నారు. అందుకని నన్నర్థం చేసుకుని అంగీకరిస్తే ఈ మామయ్య నీ కెప్పుడూ ఋణపడి ఉంటాడు బాబూ...'' బాధగా అంటున్న నాన్న గొంతు వింటుంటే నాకే ఏడుపు ఆగలేదు. ఇంతలో నా ముందే చాటుగ కన్నీరు తుడుచుకుంటూ గబగబ వెళ్లిపోయిందక్కయ్య. బహుశ నాన్న, బావల సంభాషణ విన్నదేమో! నేనూ అక్కడ్నుంచి వెళ్లిపోయాను.

అక్కయ్యను వివాహ మాడేందుకు బావ ఇష్టపడేట్టు చెయ్యాలి. ఎలాగైనా ఒప్పించాలి. తన జీవితంలో ఇద్దరు వ్యక్తులు తటస్థబడ్డారు. ఇద్దరూ తనను ప్రేమించారు. కానీ తానే వారిని కాదనాల్సి వస్తున్నది. అది తన దురదృష్టం. ఇక ఆలోచించలేక నిట్టూర్చాను.

* * *

''బావా ఎక్కడి కెళ్తున్నావు'' అద్దం ముందు తల దువ్వుకుంటున్న బావను అడిగాను.

''సినిమాకెళ్తున్నాను. వస్తావా నువ్వు?''

''క్యాన్సిల్ చేసుకోరాదా!''

''దేనికి?''

డైరీ

"పార్కులో కూర్చొని వద్దాం."

"అలాగే పద మరి"

ఇద్దరం పార్కు కెళ్ళాం. చాలా క్షణాలు మౌనంగా గడిచాయి.

"అయిస్ క్రీం కావాలా?" అనడిగాడు.

"వద్దు బావా!... ఉద్యోగ ప్రయత్నాలు ఆరంభించు"

"ఏం ఉద్యోగం వస్తే గానీ పెళ్ళాడవా!" నవ్వుతూ అన్నాడు

"హుం పెళ్ళి?..."

"దేనికంత నిరాశగా మాట్లాడుతున్నావు"

"నిరాశ కాక జీవితంలో మిగిలిందేముందిలే నాకు"

"ఏమిటో నువ్వంటున్నది నా కర్థం కావటంలేదు..."

విసుగ్గా మొహం పెట్టాడు బావ

"ఏం లేదులే" అంటూ పొడిగా నవ్వేశాను

"ఒక్కోసారి నిన్నర్థం చేసుకోవటం కష్టమనిపిస్తుంది కవితా??"

(ఇంకా వుంది)

బొప్పాయి హల్వా

కావలసిన వస్తువులు :- బాగా పండిన బొప్పాయి ఒకటి (మధ్యసైజుది), ముప్పాతిక కప్పు పాలకోవా, ఒక కప్పు పాలు ఒక కప్పు పంచదార, ముప్పాతిక కప్పునెయ్యి తగినంత జీడిపప్పు, ఎండుద్రాక్ష, ఏలకుపొడి కుంకుమపువ్వు.

తయారుచేయు విధను :- బొప్పాయికి పైపొట్టుతీసి కాసేపు అలాగే నీటిలో నాననిచ్చి తీసి, ముక్కలుచేసి గుజ్జుతీయాలి. గుజ్జునొక పాత్రలో తీసుకొని పొయ్యి పై పెట్టి కలుపుతూ నీరు ఇగిరి పొడిగా అయ్యేదాకా ఉడికించి దించాలి. ఒక పాత్రలో నెయ్యిని కాచి, ఏలకుపొడి, ఉడికిన బొప్పాయిముద్ద, పాలుపోసి కలపాలి. పంచదార, కోవావేసి కలిపి పొయ్యిపై పెట్టి చిక్కపడేదాకా ఉడికించి, జీడిపప్పు ఎండు ద్రాక్ష కుంకుమపువ్వు వేసి బాగా కలిపి దించేయాలి.

—శ్రీమతి గార్ల సరస్వతి.

వారఫలం

—మహేష్

10-2-1978 శుక్రవారం మొదలు 16-2-1978 గురువారం వరకు

మేషం:— సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. రావలసిన డబ్బు అందుతుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు చికాకులు ఏర్పడతాయి.

వృషభం:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మిధునం:— ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం:— అనుకూలమైన వార్తలను వింటారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులనుకల్పుకొంటారు. మీ ప్రయత్నాలు ఫలించగలవు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

సింహం:— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో ప్రయాస కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య:— మీ ఆలోచనలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

తుల:— మీ కార్యక్రమాలకు సహార్యం వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వారం ఆఖరులో ప్రయోజనంలేని శ్రమకలుగుతుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరంకోసంవ్యయం జరుగుతుంది.


వృశ్చికం:— సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. వ్యాపారంలో పోటీవారిపోటీ పెరుగుతుంది. ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

ధనుస్సు:— ఆర్థిక వ్యవహారాల్లో మొళి మాటాలు తగవు ప్రయాణాలు వాయిదా పడతాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. స్త్రీలకు—పుణ్యకార్యాలు చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం:— వ్యాపారంలో పోటీవారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన సమాచారం అందగలదు.

కుంభం:— భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. అనుకూలమైన వార్తలను వింటారు. ముందుముందు బాధ్యతలను కలిగించే వాగ్దానాలు చేయడం తగదు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

మీనం:— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. స్త్రీలకు-ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళా రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.



"చెరువు ఎండిపోతే గదా చేపలు బైట పడేది. హమ్మమ్మా... ఎంత మోసం. కొద్దిలో తప్పిపోయింది గాని లేకపోతే మా బావ నా నెత్తిన టోపీ పెట్టేవాడే. భగవంతుడి అనుగ్రహం నా మీద వుండబట్టి తప్పించుకున్నాను. బంగారం లాంటి పిల్లను లక్ష రూపాయల కట్నంతో ఆ దరిద్రుడికి కట్టబెట్టేవాడినే!" అంటూ కనిపించిన వాళ్ళందరితోనూ చెప్పసాగాడు రంగనాథం.

ఇంతకీ ఆ దరిద్రుడు ఎవరో కాదు. రంగనాథం మేనల్లుడే. కృష్ణమూర్తి.

కృష్ణమూర్తి తండ్రి గోపాలరావుకి బేబీ ఫుడ్ తయారు చేసే ఫ్యాక్టరీ వుంది. జిన్నింగు మిల్లు, పెట్రోలు బంకు వగైరాలే గాక సినిమా థియేటర్ గూడా వుంది.

గోపాలరావుకి ఒక్కడే కొడుకు. భార్య ఆస్త్మా పేషెంట్. ఆ వ్యాధితోనే ఆమె పోయింది ఆమె పోయే లోపుగానే కొడుకు పెళ్ళి చెయ్యాలని ఆయన చాలా ప్రయత్నించాడు. కాని కృష్ణమూర్తి ఎమ్ బీ. బి.ఎస్. పూర్తయితేనే గాని పెళ్ళి చేసుకోనని పట్టు పట్టాడు. కృష్ణమూర్తి మొండివాడు అతని బుర్రకి తోచినట్టు చేస్తాడు తప్ప ఎవరి సలహా వినడు. చిన్నప్పటి నుంచీ అంతే. కొడుకు స్వభావం తెలిసి ఇక ఆయన ఒత్తిడి చెయ్యలేదు. కొడుకు చదువు పూర్తి కాకుండానే భార్య పోయింది. భార్య మరణం ఆయన్ని మానసికంగా క్రుంగదీసింది.

ఇప్పుడిక కృష్ణమూర్తి చదువు పూర్తయింది గనుక వెంటనే పెళ్ళి చేసి విశ్రాంతి తీసుకోవటానికి గోపాలరావు నిర్ణయించుకున్నాడు.

గోపాలరావు బావమరిది రంగనాథం బి. ఏ. చదువుతున్న తన కూతుర్ని లక్ష కట్నంతో ఇస్తానని వెంటబడ సాగాడు. తన అక్కగారే బ్రతికి వుంటే ఆమె వచ్చి అడిగి వుండేదనీ, అసలామె అంతిమ కోర్కె అదేననీ కన్నీరు కార్చాడు.

ఆయన చెల్లెలు అనసూయ తన పెద్ద కూతుర్ని చేసుకోమనీ లేకపోతే నుయ్యో గొయ్యో చూసుకుంటాననీ బెదిరిస్తూ ఇంట్లోనే తిష్ట వేసింది.

ఇక స్నేహితుడూ మెటల్ ఫ్యాక్టరీ యజమానీ అయిన శంకర్ ముఖర్జీ (బెంగాలీ వాడను కునేరు. మనవాడే.) తన కూతురు ఊర్మిళ ఎం బీ. ఫస్టియర్‌లో వుందనీ, భార్యాభర్తలు ఇద్దరూ డాక్టర్లయితే సంసారం సుఖంగా సాగిపోతుందనీ కన్పించినప్పుడల్లా బోర్ కొట్టేవాడు.

పంచదార ఫ్యాక్టరీలో భాగస్తుడు పరాంకుశం కృష్ణమూర్తిని "అల్లుడా... అల్లుడా..." అంటూ వెంటబడి ఇంపాలా కారులో ఫ్యాక్టరీకి లాక్కుని పోయేవాడు. ఐస్ గడ్డలు వేసి చెరుకు రసం తాగమని బలవంతం చేసేవాడు. "మా అమ్మాయిని చేసుకుంటే చెరుకు రసంలో స్నానం చేయిస్తానోయ్ అల్లుడా!" అంటూ సరసోక్తులాడేవాడు.

"బాబోయ్! నన్ను చీమలు పీక్కుని తింటాయి." అని నవ్వేవాడు కృష్ణమూర్తి "మా బావ... మా బావ..." అంటూ పూసుకుని తిరిగేది పరాంకుశం కూతురు పావని.

పొగాకు కంపెనీ ప్రొప్రయిటర్ సుందరరావు వారానికొకసారి గుంటూరు నుంచి వచ్చి స్నేహితుడిని పరామర్శించిపోయేవాడు. "అబ్బాయి ఏమంటున్నాడు? ఈ సంవత్సరమైనా పెళ్ళి చేసుకుంటాడటనా! నన్ను మాత్రం మర్చిపోకు. కట్నం సంగతి నీకే వదిలేస్తున్నా! బ్లాంక్ చెక్కు యిస్తాను. నీ యిష్టం వచ్చిన అంకె వేసుకో!" అనేవాడు.

ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరైనా వున్నారు లక్షలకు ఏకైక వారసుడు, అందగాడు బుద్ధిమంతుడు, పైగా డాక్టర్ ఇన్ని క్వాలిఫికేషన్సు వున్న వరుడి కోసం ఎందరైనా ఎరవేస్తారు. తమ అల్లుడు కావాలని ఆశపడతారు. అది సహజం.

ఎలక్షన్సులో ఎవరికి ఓటియ్యాలో తేల్చుకోలేని ఓటరులా, యిందులో ఏపిల్లను కోడలుగా చేసుకోవాలో తెలియక గోపాలరావు చిక్కులో పడిపోయాడు

ఆ చిక్కులో నుంచి బైట పడకముందే కారు యాక్సిడెంట్‌లో గోపాలరావు హఠాత్తుగా కన్నుమూశాడు.

కృష్ణమూర్తి ఒంటరివాడయ్యాడు. గోపాలరావు వుండగా బెల్లం చుట్టూ చేరిన చీమలా చేరిన బంధువులు, స్నేహితులు దూరం దూరంగా మసలసాగారు

చెరువు ఎండితేగదా చేపలు బైట పడేది?

గోపాలరావు పోయాక అసలు సంగతి బైట పడింది. గోపాలరావుకు ఆస్తికంటే అప్పులే ఎక్కువ వున్నాయి ఫ్యాక్టరీలు, మిల్లులు ఇల్లూ వాకిలీ అమ్మినా గూడా గూడా అప్పులు తీరవు

ఒక్కొక్కటిగా అన్నీ అమ్మకానికి పెట్టాడు కృష్ణమూర్తి

కార్చిచ్చులాగ ఈ వార్త బంధుమిత్రుల్లో వ్యాపించింది.

ఇప్పుడు పిల్లనిస్తానని ఎవరూ ముందుకు రావడం లేదు పైగా కనిపిస్తే ముఖం చాటు చేసుకుని తిరుగుతున్నారు గూడా !

కృష్ణమూర్తి అందుకు విచారించినట్టు కన్పించలేదు

మేనత్తగూడా మూటా ముల్లే సర్దుకుని పోయిన తర్వాత ఒంటరితనంతో తండ్రిని తలుచుకుని దుఃఖించాడు తండ్రి తనకు దూరమైపోతాడని కలలోగూడా వూహించలేకపోయాడు కృష్ణమూర్తి.

మనిషి జీవితంలో రేపు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు గదా! అదే విచిత్రం.

బేబీ ఫుడ్ ఫ్యాక్టరీలో పనిచేసే ఎక్కౌంటెంట్ శివరామయ్య యిప్పుడు కృష్ణమూర్తికి పెద్ద దిక్కయినాడు రోజూ వచ్చి కాసేపు పరామర్శించి ధైర్యం చెప్పేవాడు. వేదాంతం బోధించేవాడు.

"శివరామయ్యగారూ ! ఇప్పుడు నాకు మీకంటే ఆత్మీయులు ఎవరూ లేరు. నాకు కొంచెం సహాయం చేయగలరా.'' అన్నాడు కృష్ణమూర్తి ఒకరోజు.

"అంత మాటనకండి బాబూ ! మీరు ఫ్యాక్టరీ అమ్మివేసినా నా యజమాని నాన్నగారే. నాకు దేవుడి లాంటి వాడు. నేను మీకు సహాయం చెయ్యడం ఏమిటి ? మీరు ఆజ్ఞాపించండి.'' అన్నాడు శివరామయ్య వినయంగా.

"పెద్దవారు మీరలాంటి మాటలు అనగూడదు. నేను మీ బిడ్డ లాంటి వాడిని. నా పెళ్లి బాధ్యత మీరే వహించాలి. నాన్నగారు బ్రతికి వున్నప్పుడు నాకు పిల్లనిస్తామని ఎవరెవరు మా ఇంటి చుట్టూ తిరిగేవారో మీకు తెలుసు గదా. అందులో ఏదైనా ఒక సంబంధం కుదర్చండి. ప్రస్తుతం నా పరిస్థితి మీకు తెలిసిందే గదా ! ఈ ఇల్లు అమ్మేసేలోగా పెళ్లి చేసుకోవాలని బుద్ధి పుట్టింది. నాకు నా అనే వాళ్లెవరున్నారు ? పెళ్లయితే మామగారు అన్నీ చూసుకుంటారు. ఉద్యోగం ఇప్పించడమో లేదా చిన్న నర్సింగ్‌హోమ్ కట్టించడమో? ఏమంటారు ?''

"ఇదేమంత భాగ్యం బాబూ. అలాగే కాని...'' అని సందేహిస్తూ ఆగిపోయాడు.

"ఏమిటి శివరామయ్యగారూ ? ఏమిటి మీ సందేహం ? చెప్పండి''

"వాళ్ళంతా లక్షాధికార్లు నేను మీ తరఫున వెళ్లడం బాగుంటుందా? ఎవరైనా బంధువులు...''

కృష్ణమూర్తి అర్థోక్తిలో అందుకుని 'నా కెవరున్నారు ? మీరే నా బంధువులు'' అన్నాడు.

శివరామయ్య మారు మాట్లాడ లేక పోయాడు. ఎటువంటి కుటుంబం ? ఎలా చితికి పోయింది ? అనుకున్నాడు. అతని కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

వారం తర్వాత శివరామయ్య కన్పించాడు ఏదో చెప్పాలని నోరు తెరవబోతుంటే "మీరేం చెప్పనక్కర్లేదు లెండి. మిమ్మల్ని చూస్తుంటేనే అర్థమైపోయింది.'' అంటూ తేలికగా నవ్వాడు కృష్ణమూర్తి.

"మీరు శ్రమ అనుకోకపోతే గరల్సు హైస్కూలుకి ఒకసారి వెళ్దాం వస్తారా?'' అన్నాడు కృష్ణమూర్తి.

"అలాగే. నాకే రోజు పని గూడా ఏమీ లేదు. మీతో తీరికగా కాలం గడుపుదామని ఆఫీసుకి సెలవు పెట్టాను.'' అన్నాడు శివరామయ్య.

"సరే పదండి.''

ఇద్దరూ గరల్స్ హైస్కూల్‌కి వెళ్లారు.

"ఈ స్కూల్లో అరుణ అనే అమ్మాయి పనిచేస్తోంది. పెళ్లి సంబంధం లెండి. ఇప్పుడు నా పరిస్థితి మారిపోయింది గదా ! మీరు ఆ అమ్మాయికి అన్ని వివరాలు నా తరఫున చెప్పాలి. ప్రేమ డబ్బు పోయాక నిలిచి వుంటుందని నమ్మకం ఏమిటి? ఆమె పెళ్ళికి ఒప్పుకుంటుందో లేదో గదా?'' అన్నాడు కృష్ణమూర్తి,

కాసేపటికి అరుణ వచ్చి వాళ్లిద్దర్నీ చూసి ఆశ్చర్యపోయింది.

"ఏదో పని మీద వచ్చినట్టున్నారే!'' అన్నట్టు నవ్వింది ఆమె.

"చెప్పండిశివరామయ్యగారూ!'' అన్నాడు కృష్ణమూర్తి ఆమె వైపు చెయ్యి చూపిస్తూ.

"అమ్మా! కృష్ణమూర్తి తండ్రి పోయాడు.'' అన్నాడు శివరామయ్య.

"తెలుసులెండి'' అంది ఆమె.

"అంతేకాదు. ఆస్తి అంతా పోయింది. ఇప్పుడున్న ఇల్లుకూడా అమ్మితేగాని అప్పులు తీరవు.''

"నా కన్నీ తెలుసు. ఇవన్నీ నాకిప్పుడు ఎందుకు చెప్తున్నారు?'' తీవ్రంగా అంది శివరామయ్యవంక చూస్తూ.

"చెప్పవలసిన బాధ్యత గనుక,''

"మీకేం బాధ్యత ?''

"కృష్ణమూర్తికి ఇప్పుడు ఎవరున్నారు నేనే...''

"ఓహో...'' అంది అరుణ కళ్లెగరేస్తూ,

"ఆ యిల్లు అమ్మేసేలోగా పెళ్లి చేసుకోవాలని అబ్బాయి ముచ్చట పడుతున్నాడు''

"అయితే ''

"సూటిగా అడగండి శివరామయ్యగారూ! ఈ డొంకతిరుగుడు అంతా దేనికి?'' అన్నాడు కృష్ణమూర్తి.

అరుణ కృష్ణమూర్తిని కోపంగా చూపింది.

అతను ఆమెను చూసి కొంటెగా నవ్వాడు.

చేపపిల్ల

"అబ్బాయిని పెళ్ళి చేసుకోవడం నీకు ఇష్టమేనా అమ్మా? నిర్మొగమాటంగా నీ అభిప్రాయం చెప్పు పెళ్ళంటే నూరేళ్ళ పంట."

అరుణ ఒక్క క్షణంపాటు తల వంచుకుంది. తర్వాత తలెత్తి కృష్ణమూర్తి వంక చూస్తూ "నేను డబ్బుని కాదు ప్రేమించింది" అంది చిరుకోపంతో.

కృష్ణమూర్తి నవ్వాడు.

"తేలిపోయిందిగా శివరామయ్యగారూ! పదండి వాళ్ళ యింటికి వెళ్దాం" అన్నాడు.

"ఇప్పుడెందుకూ?" అన్నాడు శివరామయ్య ఆశ్చర్యంగా.

"అరుణ నాన్నగారి అనుమతి తీసుకుందాం" అన్నాడు కృష్ణమూర్తి.

"ఆయన ఎప్పుడో అనుమతి ఇచ్చాడు" అన్నాడు శివరామయ్య నవ్వుతూ.

"మీ కెలా తెలుసు?"

"నేనే అరుణ తండ్రిని." అన్నాడు శివరామయ్య నవ్వుతూ.

"మీరా!" అంటూ సంభ్రమాశ్చర్యాలతో కొయ్యబారి పోయాడు కృష్ణమూర్తి.

అరుణ ముసి ముసి నవ్వులు నవ్వుకుంది.

"అరుణ మీ అమ్మాయా? నాకు ఇన్నాళ్ళూ తెలియదు." అన్నాడు కృష్ణమూర్తి సంతోషంతో

"మీరు ప్రేమ గురించి తప్ప వేరే విషయాలు పట్టించుకుంటే గదా!" అని ఎత్తి పొడిచింది అరుణ.

"మూడో కంటికి తెలియకుండా నేనొక నాటకం ఆడాను" అన్నాడు కృష్ణమూర్తి.

"ఏమిటి?" అంది అరుణ.

"నాకు అప్పులు లేనే లేవు" అన్నాడు.

"మరి ఫ్యాక్టరీ, మిల్లు... అవన్నీ ఎందుకు అమ్మేశారు?" అన్నాడు శివరామయ్య ఆశ్చర్యపోతూ.

"నేను వృత్తిచేత డాక్టర్ని. నా కెందుకీ వ్యాపారాలు? చదువు సార్థకం చేసుకోవాలని నా ఉద్దేశం. వ్యాపారాలు వుంటే ఏకాగ్రత ఎక్కడ వుంటుంది? వ్యాపార దృష్టి వేరు. అందుకే అన్నీ అమ్మేసి డబ్బుగా మార్చేశాను. ఆ డబ్బుతో మంచి నర్సింగ్ హోమ్ కట్టిస్తాను. ఏమంటారు?" అన్నాడు కృష్ణమూర్తి

రాగమాలిక

శ్రీమతి మాదవపెద్ది పుణ్యశీలాప్రసాద్

(గత సంచిక తరువాయి)

ఎట్లా వీళ్లని సమాధాన పరచడం? అది రాసిన దానిలో తప్పేమీలేదు. అడగడం దాని హక్కు కూడాను. ఎన్నాళ్లీ దోబూచులాట? తల్లి — తండ్రీ వుండికూడా వాళ్లకీ ఖర్మ ఏమిటి?

వాళ్లమనస్సుల్లో ఈ ఆలోచనలుఉన్నప్పుడు— చదువు శ్రద్ధగా ఎట్లా చదువుతారు? ఆరోగ్యంగా ఎట్లా పెరుగుతారు?

తల్లి — తండ్రి కలిసి ఆలోచించుకుని— చర్చించుకుని — పిల్లల భవిష్యత్తు పూలబాట చెయ్యడానికి — చెయ్యవలసినవి ఎన్నో ఉంటాయి.

వాళ్లని పవిత్ర భారత పౌరులుగా రూపొందించడానికి మేము వేస్తున్న పునాది ఎట్లాంటిది?

మొక్కనాటె వరకేనా మా బాధ్యత? వేరు పురుగుల్లాంటి కుటుంబ సమస్యలతో ఆ చెట్టు ఏమి పెరుగుతుంది? ఫలపుష్పాలు ఎట్లాఇస్తుంది?

తల్లి ఆలోచనలు తండ్రికి తెలియవు.

తండ్రి వూహాలు తల్లికి అగమ్యగోచరాలు. తల్లి ఒక పంథాలో నడిస్తే — తండ్రి వేరొక మార్గంలో పయనిస్తాడు.

ఏ దారి ఎన్నుకోవాలి పిల్లలు? ఏ గమ్యం చేరాలి?

పిల్లలకి కావల్సింది తిండి — గుడ్డలు. ఆట వస్తువులు. చదువు — ఇదే కాదు — తల్లి, తండ్రి కలిసి ఇచ్చే అప్యాయత — అనురాగం — ప్రేమ — వాత్సల్యం — అభిమానం —! ఇవేవీ మాపిల్లలకి? ఎట్లా వస్తాయి? ? ఇంతేనా ఇంక వాళ్లజీవితాలు? దీనికి కారణం ఎవరు? నేనేనా? ఆయనకారా?? ఇద్దరమూను. ఈ ఆలోచనలు అసలాయనకి వస్తాయా? వస్తే అట్లా చేస్తారా? హే భగవాన్. దీనికో పరిష్కారం చూపించు. నా బిడ్డల్ని రక్షించు! వెక్కి- వెక్కి — ఏడిచాను. అన్నయ్య కంగారు పడ్డాడు.

"మంజూ ఏమిటే? — మళ్లీ ఏమైంది? సుధకి వంట్లో బాగా లేదటనా? మధుకి మళ్లీ ఏమన్నానా?" కంగారుగా అడిగాడు.

"కాదన్నయ్యా. వాళ్లకి ఏదీ బాగా లేదన్నయ్య — ఏదీ బాగాలేదు. వాళ్లు నాకడుపున పుట్టి వుండకపోయుంటే ఎంతో బావుండే దన్నయ్యా! ఇంకెక్కడన్నా పుట్టివుంటే ... పుట్టివుంటే ..."

అన్నయ్యని పట్టుకుని బావురుమని ఏడిచాను.

అన్నయ్య ప్రశ్నార్థకంగా చూసి నా చేతిలోని ఉత్తరం తీసుకుని చదివాడు.

"ఊరుకోమ్మా — ఊరుకో. అట్లా ఏడవ కూడదు. — ఇప్పుడేమయిందనీ —" అంతకంటే ఆ సమయంలో ఏం మాట్లాడాలో తెలియలేదు అన్నయ్యకి.

"అది రాసింది ఆలోచించాల్సిన విషయమే-" అన్నాడు తరువాత నెమ్మదిగా.

కొంతసేపైనాక మధు ఏం రాశాడోనని వాడి ఉత్తరం తీశాను.

కన్నీళ్లుకూడా తుడుచుకోలేదు.

"మై డియర్ మమ్మీ —

నేను ఆరోగ్యంగా వున్నాను. ఇప్పుడు మామూలు భోజనం చేస్తున్నాను. నువ్వు ఎట్లా వున్నావు? మావయ్య వస్తున్నాడా? నువ్వు ప్రతి వారం డాక్టర్ని కలుసుకోమన్నావుగదా? నువ్వు చెప్పినట్లే చేస్తున్నాను. అసలు నేను వెళ్లక్కర లేదు. డాక్టరు ప్రతిరోజూ — పొద్దునా — సాయంత్రం గూడా మా హాస్టల్‌కి వస్తారు.

హవుస్ మాస్టరుగూడా నన్నుఎంతో ప్రేమగా చూసుకుంటున్నారు. మా క్లాసులో అన్నిట్లోనూ నేనే ఫస్టు. లాస్ట్ టర్మ్‌లో నేను రానప్పుడు చెప్పినవన్నీ—మళ్లీ నేను స్పెషల్‌గా స్కూలుటీచర్ల నడిగి చెప్పించుకున్నాను. ఎంతో శ్రద్ధగా, బాగా అర్థమయ్యేట్లు చెప్పారు అందరూ గూడా!

నేను శని — ఆదివారాల్లో కొంతమంది టీచర్ల ఇళ్లకి వెళ్లి వస్తూ వుంటాను. అట్లా వెళ్తే అక్కడ నాకు హోమ్లీగావుంటుంది. వాళ్లు నాకు ఎప్పుడూ ఏదో-ఒకటి పెడుతూవుంటారు. ముఖ్యంగా మన తెలుగు టీచర్ల ఇంటికి వెళ్తాను. మన పండగలవీ వస్తే వాళ్లు మా తెలుగువాళ్లని పిలిచి ప్రసాదం పెడుతూ వుంటారు. ఒక్కొక్క సారి నేనొక్కణ్ణీ కూడా వెళ్తూవుంటాను.

మొన్న నాన్న వచ్చినప్పుడు భలే ఎంజాయ్ చేశానులే. నాకు వాచీ కొన్నారు నాన్న. కానీ నేను ఇప్పుడే పెట్టుకోకూడదుగా? మా స్కూల్లో చిన్న క్లాసులవాళ్లు పెట్టుకోకూడదుట. అందుకని ఆ రెండు రోజులూ పెట్టుకుని మళ్లీ నాన్నకే ఇచ్చేశాను. నాన్న నేను పెద్ద క్లాసులకి వెళ్లాక ఇస్తానన్నారు.

మా ఫ్రెండ్స్ 'మీ మమ్మీ రాలేదా —' అని అడిగారు. మమ్మీ నువ్వెప్పుడొస్తావు?రాయి. అక్క అప్పుడప్పుడూ కనబడుతూ వుంటుంది. ఈ సారి నాన్న నన్ను - అక్కనీ గూడా అక్కడికే రమ్మన్నారు. కాశ్మీర్ తీసికెళ్తానన్నారు. లేదా — నువ్వేమంటే అదే చేస్తాను నేను. నేనుఅసెంబ్లీలో ఒక డ్రామాలో **'యాక్ట్'** చేస్తున్నాను.

ఇంకేం సంగతులు లేవు.

టా. టా. బై. బై
నీ మధుసూదన్."

మధు ఇంకా చిన్నవాడు. వాడూ కొన్నాళ్లు పోతే అడిగేవే ఈ ప్రశ్నలు. వీటికి సమాధానం చెప్పితీరాలి.

ఎప్పుడో వస్తుందనుకుంటున్న ప్రళయం — త్వరలోనే రాబోతోంది.

దీన్నెట్లా ఎదుర్కోవాలో?

అట్లాగే కూచుండిపోయాను.

"మంజూ, బయల్దేరు మరి— టైమయింది. మీ వదిన ఎదురు చూస్తూంటుంది మన కోసం —"

"అన్నయ్యా— వచ్చేవారం వస్తాలేరా — ఇప్పుడు నా మనసేమీ బాగాలేదు. నేనువంటరిగా ఉండాలి."

"అదేం కుదరదు. నిన్ను అసలు వంటరిగా ఉండనివ్వకూడదు. నీ మనసు బాగా లేదు కాబట్టే నువ్వు నాతో రావాలి. మీ వదిన ఊరుకోదు. నిన్ను తీసుకువెళ్లకుండా నేను వెళ్తే — నన్ను మళ్లీ వెనక్కి పంపించేస్తుంది —"

"అన్నయ్యా — మధుని ఇక్కడికి రమ్మని రాయాలి. సుధ ఎట్లాగూ ఇక్కడికే వస్తుంది. మధుని తిరుపతి తీసికెళ్లాలని మొక్కుకున్నాను నేను. ఇద్దర్నీ ఇక్కడికే పిలిపించుకుంటానంటే

జరిగిన కథ-6. నిద్రమాత్రలు వేసుకుంటేగానీ నిద్రపట్టని జీవితం మంజులది. సంవత్సరమంతా అంధకారంలో గడిపే మంజుల జీవితంలోకి వెలుగుని తెస్తారు శలవులకి ఇంటికొచ్చే సుధ, మధులు. కానీ అందులోనూ అపంతృప్తే. కొడుకు వస్తే కూతురో, కూతురువస్తే కొడుకో ఎవరో వొకరు తండ్రిదగ్గర కెళ్లిపోతారు. ఇద్దరూ ఎప్పుడూ కలిసిరారు. చిన్ననాటి స్నేహితుడు రామం కలసి గుర్తుపడ్తాడు మంజులని. రామం భార్య రాధ. బారసాల చేసుకున్న తర్వాత భార్య సుశీలని తీసుకుని చెల్లెలు మంజుల దగ్గరికి వస్తాడు రాజు. మధు అనారోగ్యం మంజులని మరింతగా కృంగదీస్తుంది. రామంతో పెళ్లి కాకముందు తనకోసారి పెళ్లయిందని రాధ నోట విని ఆశ్చర్యపోతుంది మంజుల. రాధ సంగతంతా తెలిసే పెళ్లి చేసుకున్నాడుగానీ ఆమె కోసారి పెళ్లయిందనే విషయం నన్నామెపట్ల రాక్షసుడిలా ప్రవర్తించేలా చేసేది ... అని మంజులతో చెప్తాడు రామం. తన కడుపులో బిడ్డకి తాను తండ్రి కాదన్న రామం మాటలకి మానసికంగా దెబ్బతిన్న రాధ మృత శిశువుని ప్రసవిస్తుంది. నువ్వూ, నాన్న కలిస్తే చాలా బావుంటుందమ్మా అంటూ ఉత్తరం రాస్తుంది సుధ మంజులకి.

వాళ్ల నాన్న ఏమంటారో – నువ్వే అంతా ఏర్పాటు చెయ్యాల." అన్నాను.

"ఆ భారం నాకు వదిలెయ్. నేను చూస్తుంటానుగా – అంతా. నువ్వు బయల్దేరు "

చెయ్యిపట్టి లేవదీశాడు.

మొహం కడుక్కొని మరోసారి కాఫీ తాగి బయల్దేరాం.

మనసు మాత్రం కలతబారే వుంది.

అన్నయ్య నన్ను ఉల్లాసంగా వుంచడానికి శత విధాల ప్రయత్నిస్తూనే వున్నాడు!

13

"స్వాగతం. మంజులాదేవిగారూ! సుస్వాగతం. మా ఇల్లు పావనమయింది– ఎన్నాళ్లకెన్నాళ్లకు–"

వదిన నవ్వుతూ బాబిగాడితో ఎదురొచ్చింది. బాబిగాడు ఎంతో ముద్దొస్తున్నాడు.

రెండు చేతులూ కలిపి చప్పట్లు చరుస్తూ– 'అత్తత్తత్త –' అంటున్నాడు–ఎవరోచెప్పినట్లు.

నా సూట్‌కేస్ అన్నయ్య పట్టుకున్నాడు.

నేను బాబిగాణ్ని ఎత్తుకుని – వదిన భుజం మీద చెయ్యేసి లోపలికి నడిచాను. కొత్త తెలిసిందేమో – బాబిగాడు పెద్దగా ఏడుపు ప్రారంభించాడు.

"వెధవా... నేనురా ఎత్తుకున్నది – నీ అత్తని – ఊరుకో... ఊరుకొంటావా లేదా..." గట్టిగా బుగ్గమీద ముద్దుపెట్టుకున్నాను.

వాడింకా గట్టిగా చేశాడు రాగాలాపన.

వాళ్లమ్మ మీదికి దూకాడు.

వాళ్లమ్మ ఎత్తుకోగానే ఏడువంతా ఏమయిందో – బోసి నవ్వులు కురిపిస్తూ ఆడుతున్నాడు.

వదిన కాఫీ తీసుకొచ్చింది – వాణ్నిఎత్తుకునే, "ఇదేమిటి తల్లీ, ఎత్తుడు అలవాటు చేశావా. వాడికి? ఇంక నీ పని అయినట్లే –"

"లేదు. నిన్ను చూశాక వాడు సర్దుకోవాలంటే కాస్త టైము పడుతుందిలే –" నవ్వింది వదిన. ఇల్లంతా ఎంతో అందంగా అమర్చుకుంది వదిన. ఏ గది ఎట్లా ఉండాలో అట్లా వుంది. ఏ వస్తువు ఎక్కడ వుండాలో అక్కడ వుంది. ఇవన్నీ ఇంకముందు కుదరవు.

బాబిగాడు కాస్త పెద్దయి పారాడ్డం ప్రారంభించాడంటే ··· ఏ వస్తువూ పెట్టిన చోట వుండదు.

అదే అన్నాను వదినతో.

నా మనసులోని బాధ తాత్కాలికంగా మర్చిపోయాను.

వదిన నన్ను కేవలం తల్లి లాగానే చూస్తుంది.

ఇన్నేళ్లకి మళ్లీ ఈ నాలుగు రోజులూ – ఏ బాధ్యతా లేకుండా చిన్నపిల్లలాగా పుట్టింట్లో స్వేచ్ఛగా, హాయిగా వున్నాను.

అన్నయ్య ప్రేమలో– వదినమాతృత్వంలో – ఉన్న మాధుర్యాలు ఈ నాలుగు రోజులూ తనివి తీరా అనుభవించాను.

బాబిగాడితో ఆడుకుంటూ – వాడి ఆటలలో నన్ను నేను మర్చిపోయాను.

నాలుగురోజులూ – నాలుగు క్షణాలలాగా గడిచిపోయాయి.

ఆ రోజున –

ఊరికెళ్లాలని అన్నీ సర్దుకుంటున్నాను. వదిన హడావుడిగా అటూ– ఇటూ తిరుగుతోంది. బాబిగాడు నా గుడ్డలన్నీ కెలికేస్తున్నాడు.

"అబ్బ. వదిన – వీణ్ణికూడా సూట్‌కేస్‌లో సర్దేసి తీసికెళ్తాను నేను – అంతే! వీడి అల్లరి చూడు –" గట్టిగా అరిచాను.

వదిన వచ్చింది.

"వదినా– నేను స్నానం చేసి వస్తాను. కాస్త నా సూట్‌కేస్ సర్ది పెట్టవూ? ... "

"ఆ సర్దుతానమ్మా – ఏం చేస్తాను? అర్థ మొగుడివిగా? "

..."

సర్దడానికి కూచుంది.

అదే అదనని స్నానానికి బయల్దేరాను.

"రండి బావగారూ ..."

అన్నయ్య గొంతది!

బావగారంటే...? ఇంకెవరు? ఆయనే?!

అన్నయ్యకింక బావగార్లెవరున్నారు?

గబాగబా పరిగెత్తి బాత్‌రూమ్‌లో దూరి తలుపేసేసుకున్నాను.

గుండె దడదడ లాడుతోంది.

వణుకు పట్టుకుంది.

వళ్లంతా చెమటలు పట్టుకున్నాయి.

స్నానం చెయ్యకుండా తలుపుకానుకుని నిలబడి పోయాను – ఎంతోసేపు –

పావుగంట గడిచాక –

వదిన తలుపుకొట్టింది.

"మంజూ. స్నానం అయిందా? "

"ఎందుకు? "

"అన్నయ్యగారు వచ్చారు ...–"

"... ..."

"నువ్వేమన్నా మాట్లాడతావా ఆయనతో? మాట్లాడతానంటే ఆయన్ని వుండమంటారుట మీ అన్నయ్య.

"..."

ఆయన నా కోసం వచ్చారా. నాతో మాట్లాడడానికి? నేను మాట్లాడడానికీను?" నాలో నేనే అనుకున్నాను. పైకి - "వద్దు. నేనేమీ మాట్లాడను వదినా –" అన్నాను.

వదిన ఇంకేమీ ప్రశ్నించలేదు. వెళ్లిపోయినట్లు శబ్దమయింది.

మరి కాసేపటికి స్నానం ముగించుకుని బయటకు వచ్చాను.


అంతవరకు ఆ విషయమే మాట్లాడుకుంటున్న అన్నయ్య – వదిన నన్నుచూసి ఆపేశారు.

మౌనంగా ముగ్గురం భోంచేశాము.

వదిన అన్నీ నాకిష్టమయినవే చేసింది.

నేను తీసికెళ్లడానికి ఎన్నోచేసింది స్వయంగా– పచ్చళ్లు – పొడులు – జంతికలు – స్వీట్లు – చేగోడీలు – చిప్స్ – అప్పడాలు – వడియాలు – ఇంకా ఎన్నో – పాక్‌చేసి అన్నీ రెడీగా పెట్టింది.

"మంజూ – ఏ రోజూ భోజనం చెయ్యకుండా వుండద్దు. నామీద ఒట్టు. పరిస్థితులన్నీ అవే చక్కబడతాయి. అన్నీ సర్దుకుంటాయి. నీకు సుఖపడేరోజులు వస్తున్నాయి. దిగులు పడకు – కష్టాలు కలకాలం వుండవు ..." ఇంకా ఎన్నో చెప్పింది వదిన –



కాని — నా మనసు ఎట్లా వూరడిల్లుతుంది? వదిన బొట్టుపెట్టి నాకు పట్టుచీర — రెండు జాకెట్‌గుడ్డలు — కొబ్బరికాయ — తాంబూలం — పసుపు — కుంకుమ — మల్లెపూలదండ — స్టీలు ప్లేటులో పెట్టి — ఇచ్చింది

"వదినా." అంటూ భుజం మీద తలవాల్చి ఏడ్చాను.

"ఛీ. తప్పమ్మా - అట్లా ఏడవకూడదు."

"ఎందుకు వదినా— నాకివన్నీ ? ఇప్పుడు ?"

"ఎవరికోసం నేను అలంకరించుకోవాలి ?" నాలో నేను అనుకున్నాను

"నువ్వు మా ఇంటి ఆడబడుచువి. నవ్వు నవ్వుతూ సంతోషంగా వుంటేనే మాకు శుభం. నీకింకో శుభవార్త చెప్పనా ? పిల్లలు - అదేసుధ— నీకు రాసినట్లే వాళ్లనాన్నకి గూడా రాసిందిట అది చూపించి ఆయన ఎంతో బాధపడుతూ మాట్లాడారు మీ అన్నయ్యతో — మీ అన్నయ్య నీకు వచ్చిన ఉత్తరం గురించి కూడా చెప్పారు ఆయనతో — మొట్టమొదటిసారిగా ఆయన్ని మందలించారు — మీ అన్నయ్య కానీ ఆయన ఒక బంధాన్ని పెట్టుకున్నారుగా — అది అంత సులభంగా వదిలేదికాదు. ఈ సమస్యలతో ఆయన కూడా నలిగిపోతున్నారు కానీ — ఒకటే భగవంతు డిచ్చిన వరం — ఇందులో — ఆవిడకి పిల్లలు లేక పోవడం — ఆవిడకే పిల్లలుంటే మనకింకా ఏ ఆశా ఉండేది కాదు ఇప్పుడు కాస్త ఆశవుందని నాకు తోస్తోంది ఆయనకి మధు — సుధలంటే ప్రాణం! నీకూ తెల్సుగా — ? "

వదిన భుజం మీద పడుకుని అన్నీ విన్నాను నా వీపు నిమురుతూ చెప్పింది వదిన

అన్నయ్య వచ్చాడు బాబు నెత్తుకుని

వాడు నామీదికి దూకాడు

ఈ నాలుగు రోజుల్లో నాకు బాగా అలవాట య్యాడు వాడు. కన్నీళ్లు తుడుచుకుని — వాణ్ణి గుండెలకదుముకొని — పర్సులో నించి ఐదువదులు తీసి— వాడి గుప్పెట్లో పెట్టి గుప్పెట మూశాను

వదిన ఏమనలేదు చూస్తూ — నవ్వుతూ నిల్చుంది.

"వస్తాను వదినా! తల్లిలేని లోటు తీర్చావు నాకు. ఆరోగ్యం జాగ్రత్త ! పిల్లవాడుజాగ్రత్త!"

అంటూ కారెక్కాను.

వదినతో చెప్పి అన్నయ్య డ్రైవింగ్ సీట్లో కూచున్నాడు

బాబుచేత టా — టా చెప్పిస్తోంది వదిన

కారు కదిలింది.

వదినకి చెయ్యూపాను.

డ్రైవ్ చేస్తూ అన్నయ్య మొదలెట్టాడు.

"బావతో అంతా మాట్లాడాను మంజూ! ఆయన జరిగిన దానికి పశ్చాత్తాపపడుతున్నాడు. పిల్లలే ఇట్లా అడిగే రోజు వస్తుందని ఆయన ఎన్నడూ అనుకోలేదు. మనం మాత్రం అను కున్నామా ? పిల్లలే మిమ్మల్ని కలుపుతారులే..."

"అసంభవం నేనా మనిషితో ఇంక కలిసి ఉండలేను ఉండటం జరగదు—"

"అట్లాగని పిల్లల భవిష్యత్తు చెడగొడతావా? ఆయన ఆవిడకి ఏదో ఏర్పాటు చేస్తే నువ్వు కలిసి వుండడానికి ఏమిటి నీ అభ్యంతరం ? "

"ఏం ఏర్పాటు చేస్తారుట ? సంసారం — సుఖం - ప్రేమ — విలాసం ఆవిడతోనూ—పిల్లలకి దాసీగా— ఆయన కింద పడుంటూ — ఆయనఅన్న మాటల్ని మన్నిస్తూ — నిర్లక్ష్యాన్ని భరిస్తూ — నేనుండాలి ! యంత్రంలాగా నన్ను వాడుకుంటూ వుంటారు. పిల్లలకి కూడా నా మీద సానుభూతి లేకుండాచేసి... అప్పుడు కన్నతల్లి పడుతున్నబాధల్ని వాళ్ళు కళ్ళారాచూస్తుంటే— చాలాబావుంటుంది కదూ ? ఇద్దరు భార్యలతో తండ్రి ఆటలాడుతూ వుంటే అది మాత్రం పిల్లల భవిష్యత్తుకి మంచిదా ?"

నాలోని రోషాన్నీ— కోపాన్నీ గమనించిన అన్నయ్య ఏదో అనబోయి మానుకున్నాడు.

మరో గంటసేపు ఇద్దరి మధ్యా — మాటలేం జరగలేదు.

దారిలో ఒక వూళ్లో ఆగాం కాఫీ తీసుకుని మళ్లీ బయల్దేరాం.

"సుధ — మధు ఇద్దరూ నీ దగ్గిరికి — ఈ సారి సెలవలకి రావడానికి ఒప్పుకున్నాడు బావ కానీ - తిరుపతి ప్రయాణానంతరం మధుని తన దగ్గిరికి పంపించమన్నాడు" అన్నాడు అన్నయ్య.

"నా వలన నీకు కూడా శ్రమ అన్నయ్యా!" అన్నాను అప్రయత్నంగా

"శ్రమ ఏమిటే పిచ్చిదానా! నాకు మాత్రం బాధ్యత లేదూ ? ఎట్లాగయినా నువ్వు సుఖంగా వుండడమే నాక్కావల్సింది నీ జీవితం నిస్సారంగా గడిచిపోతోందే — అనే నా బాధ ! జీవితంలోసుఖం అనుభవించాల్సిన వయస్సు ఇదే — కానీ ఏమిటో— నీ కన్నీ ఇట్లాగే వస్తున్నాయి బాధలు నీకు సంతోషం కలగడానికి నేనేమైనా చెయ్యడానికి సిద్ధం కానీ— నీకు మంచి చేస్తున్నానని భ్రాంతి పొంది నిన్ను మరింత బాధలపాలు చెయ్యకూడదు నేను. నువ్వు—ఎప్పుడు - ఎట్లా - ఏమి చెయ్య మంటే అదే చేస్తాను — నీకింక బాధ కల్గించను. సరేనా ? "

తరువాత ఆ ప్రసక్తే ఎత్తలేదు అన్నయ్య.

నేను మాత్రం - కన్నీరు కారుస్తూ - నా దురదృష్టానికి చింతిస్తూ కూచున్నాను.

ఒక్కక్షణం ఆయిన్ని చూడకుండా ఉండలేక పోయేదాన్ని - ఒకప్పుడు.

ఇప్పుడు నా ముందుకి వచ్చినా చూడడా కి ఇష్టపడడం లేదు నా మనసు !

ఎంత విచిత్రం !

అప్రయత్నంగా రామం - రాధలు నా మనసులో మెదిలారు.

ఆయన మీద నాకెందుకు కోపం ?

ఆయన నన్నుకాదని - ఇంకో భార్యని చేసుకున్నారని ! రామం ?

మగవాడు పెళ్లయిన ఆడదాన్ని మొదటి మొగుడు బతికున్నా — ఆమెని తెలిసీ స్వీకరించాడు

బాధలు పెడితేనేం — ఆమెని మనస్ఫూర్తిగా ప్రేమించాడు ప్రేమిస్తున్నాడు ఆమెలేనిదే తను జీవించలేనంటున్నాడు.

మగవాడే ఒకసారి పెళ్లయిన ఆడదాన్ని స్వీకరించగా లేనిది

నేను రెండో పెళ్లి చేసుకున్న నా భర్తని ప్రేమించలేనా ?

ఆయనతో కలిసి జీవించలేనా ?

మా ఇద్దరి మధ్య - బంధం పిల్లలున్నారు వాళ్లకి ఆ బంధం కూడా లేదు అయినా రాధంటే రామానికి ప్రాణం !

పిల్లలకోసం నేను — పిల్లల కోసం — ఆయనతో రాజీ పడలేనా ?

రామం నిజంగా ఎంతో గొప్పవాడు !

ఎంతో ఉన్నతుడు !

నేనంత స్థాయికి ఎదగలేను

నేను స్త్రీని !

ఈర్ష్య - అసూయలవలన - అమాయకులైన నా పిల్లలు బలైపోతున్నారు

సరైన మార్గంలో నడవలేకపోతున్నారు.

ఏం చెయ్యాలి ?

నేనేం చెయ్యాలి ? ?

మన రాష్ట్రపతి దంపతులతో అమెరికా అధ్యక్షులు జిమ్మీ కార్టర్, వారి సతీమణి —ఫొటో: శ్రీధర్



నాలో సంఘర్షణ మొదలయింది.

ఆ తాకిడికి నేను తట్టుకోలేకపోతున్నాను.

తల బద్దలైపోతోంది.

అంతలో ఇల్లు వచ్చేసింది.

14

ఆ రోజునుండి వెళ్ళిపోయాడు అన్నయ్య.

మళ్ళీ నేను వంటరిగా మిగిలాను.

మామూలుగా కాలేజీకి వెళ్ళివస్తున్నాను.

పరీక్షల హడావిడి.

పోర్షన్లన్నీ పూర్తిచేసే ధ్యాసలో కావాలనే మునిగిపోయాను.

కానీ నాలో సంఘర్షణ రోజురోజుకీ తీవ్ర తరమౌతోంది.

వంటరిగా వుంటే చాలు — ఆలోచనలు చుట్టుముడుతున్నాయి.

అట్లా నెలరోజులు గడిచాయి.

ఒకరోజు ప్రొద్దున హఠాత్తుగా రామం వచ్చాడు.

నేనీమధ్య మనసు బాగాలేక రామంవాళ్ళింటికి కూడా వెళ్ళలేదు.

ఇల్లు - కాలేజీ - అంతే!

మిగతా సమయాల్లో భగవద్గీత చదువుకోవడం అలవాటు చేసుకున్నాను.

"కూర్చో రామం — రాధ కులాసాగా వుందా? అత్తగారు బావున్నారా?"

"అందరం కులాసానే మంజూ! నిన్నొక సహాయం కోరదామని వచ్చాను. చేస్తావా?"

"ఏమిటది?"

"రాధని కొన్నాళ్ళు నీ దగ్గిర వుంచుకోవాలి మంజూ

నా కోసం— ప్లీజ్— వప్పుకోవా?"

"రాధని నేను వుంచుకోవడమెందుకు?"

ఆశ్చర్యంగా అడిగాను.

"నీకు జరిగినదంతా చెప్తాను. అప్పుడుగానీ అర్థంకాదు. రాధ సగం సగం స్పృహలో వుండగా నన్ను చూసి మండిపడింది.

రాగమాలిక

'నీవలననే నా బిడ్డపోయాడు. నా కడుపున చిచ్చుపెట్టావు. నువ్వు కోరుకున్నవన్నీ నెరవేరుతున్నాయని సంతోషపడుతున్నావేమో లేదు నెర వేరలేదు. నెరవేరదు కూడా! నేనూ నా బిడ్డతో వెళ్ళిపోతాను. నేను బతకను. నేనింక బతకను. చచ్చిపోతాను.

నా బిడ్డ బతికివున్నా నీ దగ్గిరికి వచ్చి వుండేదాన్ని కాదు. వాడితో నేను వేరే జీవిద్దామనుకున్నాను. నా చేతులారా వాణ్ణి పెంచి పెద్ద చేద్దామనుకున్నాను. నీ అనుమాన పిశాచమే వాణ్ణి పొట్టన పెట్టుకుంది. దేవుడు కూడా నా మీద పగబట్టాడు.

నువ్వు ఎన్నివిధాల హింసించినా ఊరుకున్నాను. కాని, దీనికిమాత్రం నేను ఊరుకోను. నీకన్నా — నీ కపటప్రేమకన్నా— నాకు హడే ఎక్కువ. వాడే లేనినాడు నేనులేను. నేనూ చచ్చిపోతాను. నీకు మిగిలేది బూడిదే ...' ఇట్లా మాట్లాడుతూనే స్పృహ కోల్పోయింది మళ్ళీ.

డాక్టర్లు చాలా ప్రయత్నించారు ఆమెకు స్పృహ తెప్పించడానికి. అసలే బలహీనంగా వున్న రాధకి కాన్పులో బ్లీడింగ్ ఎక్కువ కావడంవల్ల— తరవాత బిడ్డ పోయిన షాక్‌వల్ల— అంతతొందరగా స్పృహ రాలేదు.

రెండురోజుల ప్రయత్నానంతరం కాస్త ఆశ కనబడ్డది. కానీ నా నీడకూడా ఆ చుట్టుపట్ల వుండకూడదన్నారు రాధకి నేనున్నట్లు తెలియకూడదన్నారు. నేను వారం — పదిరోజుల వరకు రాధకి కనబడలేదు.

తరవాత రాధ కొద్దిగా కోలుకుంది. నన్ను చూసినా ఏమీ మాట్లాడేదికాదు కుళ్ళి - కుళ్ళి ఏడ్చేది అంతే!

నా అదృష్టవశాత్తూ మతి చలించలేదు రాధకి. నేను నెమ్మదిమీద తనే సమాధానపడుతుందని వచ్చేశాను.

తరవాత మరో పదిరోజులు గడిచాయి

రాధకి నేను అన్యాయం చేశాననే మనస్తాపం—నన్ను నిలవనీయలేదు. రాధ లేకుండా నాకు నిద్రాహారాలు లేవు. రాధ క్షమించందే నేనేమీ చేయలేను. మళ్ళీ రాధ దగ్గిరికి వెళ్ళాను.

రాధని రమ్మని ప్రాధేయపడి అడిగాను.

రాధ వినలేదు. కొంతకాలం నాకు దూరంగా వుండాలంది. తన మనసు కుదుటపడేవరకు నాతో కలిసి వుండలేనని అంది.

"అయితే పుట్టింట్లోనే వుంటావా" అని అని అడిగితే — వాళ్ళకింకా భారంగా వుండడం తనకిష్టం లేదంది

తనకయ్యే ఖర్చంతా నేను భరిస్తానన్నా - అంగీకరించలేదు. చివరికెంతో ప్రయత్నం మీద ఒక ఒప్పందానికి వచ్చింది.

మూడో నెల వచ్చేదాకా పుట్టింట్లోనే వుండి — ఆ తరువాత — ఆ తరువాత వచ్చి నీ దగ్గిర వుండడానికి తనకేమీ అభ్యతరం లేదంది

కాని మళ్ళీ ఉద్యోగంలోచేరి — ఉద్యోగం చేస్తూ నీ దగ్గిర వుంటుందిట.

నేను అప్పుడప్పుడు వచ్చి రాధని చూస్తూ వుంటాను.

నువ్వు కొన్నాళ్ళు నీ దగ్గిర వుంచుకుని - రాధలో వున్న ముభావాన్ని పోగొట్టి — మళ్ళీ వెనకటిలాగా — చలాకీగా వుండేట్లు చెయ్యాలి. అసలు నీ దగ్గిరుంటేనే తనలో మార్పు వచ్చేస్తుంది నాకు తెలుసు! మంజూ — నాకీ సహాయం చేసి పుణ్యం కట్టుకో. నీ ఋణం తీర్చుకోలేను."

దాదాపు కన్నీళ్లతో వేడుకుంటున్నట్లుగా అన్నాడు రామం.

రామం కన్నీరు చూస్తుంటే జాలేసింది నాకు.

"రాధ నాకు బరువా రామం? నువ్వింతగా చెప్పాలా? నీ ఆరాటం అర్థమయింది. తప్పకుండా రాధని నాతోవుంచుకుంటాను. ఈ వంటరితనాన్ని నేనూ భరించలేకుండా వున్నాను. నా

యువతరం

ఏలూరులో జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా రచయితల మహాసభలో సభాసదులలో ఒకరు

లలిత ** రమ



ఈ ఫోటోలలో వున్న కుమారి నిడమర్తి లలిత, కుమారి కాశీభొట్ల రామ నేత్రావధానం అనే ప్రక్రియను ప్రదర్శించి అనేక ప్రశంసలను పొందుతున్నారు. వీరిద్దరు ఏలూరు చింతలపాటి బాపిరాజు ప్రాచ్య కళాశాలలో భాషా ప్రవీణ చదువుతున్నారు.

ఈ అమ్మాయిలు చెప్పిన దానిని బట్టి నేత్రావధానం అంటే ఈ క్రింది విధంగా వుంటుందని తెలిసింది. సభాసదుల్లో ఎవరైనాతెలుగు, సంస్కృతం, ఆంగ్లం, హిందీ దేనిలోనైనా ఒక పద్యపాదం లేదా ఒక వాక్యం వ్రాసిస్తే, ఈ బాలికలలో ఒకరు మరొకరికి నేత్ర విన్యాసం ద్వారా తెలియజేస్తారు. ఆమె దానిని వ్రాసుకుని సభికులకు ఆ వాక్యాన్ని చదివి వినిపిస్తుంది. వృత్త పద్యం సహితం కేవలం 5 నిముషాలలో నేత్రావధానం ద్వారా తిరిగి వీళ్ళు చెప్పగలరు.

ఇచ్చిన క్లిష్టమైన సంస్కృత శ్లోకాన్ని రామ, లలితలు తిరిగి చెప్పి అక్కడ వున్న వారందరి ప్రశంసలు పొందారు.

నేత్రావధానం పుట్టుపూర్వోత్తరాలు ఏమిటి అని అడిగినప్పుడు క్రింద విషయాలు తెలిసాయి. మహాకవి కాళిదాసు కాలంలోనే ఈ నేత్రావధాన ప్రక్రియ వుండేదట. అయితే అది కాలగర్భంలో కలిసిపోయింది. పిశుపాటి చిదంబర కవి వద్ద 40, 50 సంవత్సరాలకి పూర్వం చిర్రావూరి అనంత పద్మనాభశాస్త్రి నేర్చుకున్నారు. తరువాత అనంత పద్మనాభశాస్త్రిగారి వద్ద ఆయన కుమారులు చిర్రావూరి శివరామకృష్ణ, శ్రీరామ శర్మ గారలు, వారివద్ద యీ అమ్మాయిలిద్దరూ నేత్రావధానం నేర్చుకున్నారు. అసలు ఈ నేత్రావధానం హస్తావధానం నుంచి రూపొందించారు.

— [illegible]. శ్రీహరిరావు



... డిటర్జెంట్
పౌడరులలో
అత్యంత
లాభదాయకం

పాయింట్

వెలను పరిశీలించండి.
గుణమును పరీక్షించండి.
మీ అంతట మీరే తెలుసుకోండి.

గవర్న్‌మెంట్ సోప్ ఫ్యాక్టరీ, బెంగుళూరు వారి నాణ్యమైన ఉత్పాదన మార్కెట్ చేయువారు: మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు

MCA-PDP-58, Tel

ప్రశ్నావళి

-కె. రామలక్ష్మి

ఐ. ఎస్. వి. — రాజమండ్రి

మనిషికి డబ్బువిస్తేనే విలువ వుంటోంది. కారణం ?

★ డబ్బుతో ఈ సంఘంలో చాలా పనులు సాధించడానికి వీలుండడమే.

వి. వి. ఆర్. — విజయవాడ

ముసలివాళ్ళంతా తెలివైనవాళ్ళే అనుకోవాలా?

★ జుట్టు తెల్లబడగానే తెలివితేటలొచ్చాయనుకుంటే ఎలా? తెలివి — లోకజ్ఞానానికి తోడు అనుభవాన్ని, అనుభవానికితోడు ఆచరణని— అమలులోకి తేవడంలో వుంటుంది.

పి. ఎస్. — మెట్పల్లి

చమత్కారంగా జవాబులివ్వడంలో మీకు మీరే సాటి. మీరు జవాబులిచ్చేప్పుడు దేనిని దృష్టిలో వుంచుకొని రాస్తారు ?

★ ప్రశ్నని !

కె. ఎస్. ఆర్. — కాకినాడ

కె. రా. గారూ మీ నామకరణమునకు తగిన శాంతి మీలో కనబడుటలేదు. ఆ రామ అను శబ్దం చాలా ఓర్పు చల్లనైనది.

★ అలాగా! పోనీ ఏదైనా శాంతి చేయించుకోనా ? లేక పేరు మార్చుకోనా ? ఏదో ఒకటి త్వరగా చెప్పండి. ఇప్పటికే లేటైపోయినట్టుంది !

కె. వి. ఆర్. — జారిటిగి క్యాంప్

మా క్యాంపులో వున్నవి పది ఇళ్ళు. అందరూ మావాళ్ళే. మాలో మాకే పడటంలేదు...

★ అతి సాన్నిహిత్యంకూడా — ఈ 'పడక' పోడానికో కారణం. దూరం ఆప్యాయతనీ సాన్నిహిత్యం అసహ్యాన్నీ — కాస్త పెంపొందిస్తాయన్నది — సత్యం.

కె. ఎస్ పి — జార్జుగూడా

కె రా గారూ మీరిచ్చిన జవాబుల గురించి పత్రికవారు కనీసం ఓ పేజీ కూడా స్పేర్‌చేయడం లేదు కారణం ఏమిటి ?

★ ప్రకటనలు— అనుకుంటున్నాను— నేను - మీరేం అనుకుంటున్నారు ?... నిర్లక్ష్యం అనుకుంటున్నారా ?! ఆశ్చర్యంగా లేదు నాకు... చాలా మంది ఇలాగే ఆలోచిస్తారు— పత్రికలు ఎలా పని చేస్తాయో తెలియని వాళ్ళు!

ఎస్ ఎస్. ఆర్. - రేపల్లె

మీరు ప్రశ్నావళి ద్వారా కొంతమంది మగవాళ్లను కూడా మార్చలేరు అలాకాకుండా ఆర్ద్రగారితో కలిసి, స్త్రీలను చైతన్యవంతులనుచేసిమగ వారి బారినుండి రక్షించే బడ్జెట్ చిత్రం ఒకటి తీయకూడదూ ? అది కుదరదు. మాటలు చెప్పమంటే మటుకు చెప్తారు.

★ నా ఊహలు, నమ్మకాలు, ఆశలు ఆశయాలు - వున్నంతలో చెప్పడమేనా వుద్దేశ్యం గాని— మగవాళ్ళని మార్చడం కాదు. ఇక బడ్జెట్ చిత్రం అంటారా ? నా ఇంటి రాబడికీ పోబడికే పొంతన కుదర్చలేనే ? యిక నేనేం బడ్జెట్ చిత్రం తియ్యను ? ఎవరిని మించను ?! మీరే చెప్పండి.

బి యి. ఆర్. - ఆత్మకూరు

మోసపోయిన ఆడదానికి మీ సలహా ఏమిటి ?

★ మళ్ళీ మోసపోకుండా వుండడానికి — ప్రయత్నించడమే -

కె ఎస్ ఆర్ బి మార్కాపురం

మీరు ఆడవారికి స్వాతంత్ర్యం అధికారం వుండాలంటారు. కాని సిరిమావో ఇందిరాగాంధీల సంగతి తెలిసింది కదా ? యిప్పుడు ఏమంటారు ?

★ చరిత్రకెక్కిన యీ మహిళలిద్దరేనా మహిళాలోకానికి ప్రాతినిధ్యంవహించేది ?! ప్రపంచ జనాభాలో సగానికి పైగా మహిళలే. అందరికీ నిజమైన హక్కులు అధికారాలు, సంఘంలో, ఆర్థిక ప్రతిపత్తిలో సమానత్వం వుండివుంటే— వీరి ప్రతినిధులు యింకోలా వుండేవారు

ఎస్ వి ఆర్ - నార్సింపేట

మీరు వర్ణాంతర వివాహాలు ఏకీభవిస్తారా ? వారిని సంఘం ఎలా చూస్తుంది ? మీ పిల్లలు ఇలా ప్రవర్తిస్తే మీ ఉద్దేశ్యం ఏమిటి ?

★ వర్ణాంతరం ఎప్పుడు ఇద్దరు కోరి చేసుకున్న పెళ్ళి. అంచేత వారి బాధలు వారివి సంఘం అంటూ చుట్టుపక్కలవాళ్ళు దెప్పి పొడిచేది — యీ దంపతులు ఎవరిమీదేనా ఆధారపడి బ్రతుకుతూంటేనే. అంచేత ప్రేమ— వర్ణాంతరవివాహాలు చేసుకునేవాళ్ళు- తమ కాళ్ళపై తాము నిలబడగల్గాలి. యిక నా పిల్లల సంగతా ? నాకు కులాంతర మతాంతర శాఖాంతరాలే కాదు దేశాంతరాలు కూడా— అభ్యంతరం లేదు- అవి వారు కోరి చేసుకొంటే ! ఏ పెళ్ళిలోనైనా కష్టాలు సుఖాలు వుంటాయి ధైర్యంగా ఎదుర్కోగల్గితే సంసారం సుఖమయం అవుతుంది తప్పులు యింకోళ్ళమీదికి నెట్టి తప్పించుకుంటేనే- చిక్కు. ఎవరైనా చూసిచేసిన పెళ్ళి అయితే- వాళ్ళని పట్టుకు తిట్టుకోవచ్చు కోరి చేసుకుంటే- మనమే బాధ్యత వహించాలి అందుకే ప్రేమ వివాహాల మీద వర్ణాంతర వివాహాల మీద బాధ్యత ఎక్కువగా వుంటుంది.

చెల్లెలి లాగా చూసుకుంటాను. నీకు అనుగుణంగా తప్పకుండా మారుతుంది రాధ. కానీ ఇంక నించీ నువ్వు రాధని గౌరవంగా — అభిమానంగా ఆదరించాలి. వెనకటిలాగా కాదు. పొరపాటున అయినా ఆమె మనస్సు నొప్పించనని నాకు మాట ఇవ్వాలి........''

''ఇదిగో మంజూ — ఒట్టు వేస్తున్నాను. రాధని చాలా జాగ్రత్తగా చూసుకుంటాను. ఏ విధంగాను బాధించను. సరేనా ?''

అన్నాడు నా చేతిలో చేయివేస్తూ.

''అయితే —ఎప్పుడు రావచ్చంటావు రాధ?''

''ఇప్పుడు రెండోనెల — ఇంకో నెలరోజుల్లో వస్తుంది. నేనే తీసుకువచ్చి దింపుతాను మీ ఇంట్లో సరేనా ?''

కాఫీ తాగి — తరవాత కొంచెం సేపటికి వెళ్ళిపోయాడు రామం.

నేను కాలేజీకి వెళ్ళాను రామం ...

★ ★ ★

అన్నయ్య ఏదో ఆఫీసు పనిమీద ఢిల్లీ వెళ్లాడుట.

రెండు వారాలనుంచి నా ... లేదు.

రాగమాలిక

పిల్లలు వచ్చేరోజు దగ్గిరికి వచ్చింది.

నేను కళ్ళు కాయలు కాచేలాగా ఎదురుచూస్తున్నాము పిల్లల కోసం.

అన్నయ్య రాకపోతే నేనే స్టేషనుకి వెళ్ళి పిల్లల్ని తీసుకురావాలి.

చాలా రోజులకి — ఇద్దరూ నాదగ్గిరికి వస్తున్నారు. నేనెప్పుడూ వెళ్లను స్టేషన్‌కి—అన్నయ్యే వెళ్ళి తీసుకువస్తాడు వాళ్ళని ఎప్పుడూ గూడా! పిల్లలకోసమని వాళ్ళకిష్టమైనవన్నీ తయారు చేస్తున్నాను.

వాళ్ళకోసం చేసిన చిన్న పనిలో గూడా ఎంత ఆనందం ! ఎంత సంతృప్తి !

ఆరోజు కాలేజీలో ఇన్విజిలేషన్ చేసి ఇంటికి వచ్చాను. పరీక్షలు జరుగుతున్నాయి కాలేజీలో చాలా అలసటగా వుంది.

కాఫీతో బాటు — ఒక ఉత్తరం తెచ్చిచ్చింది భాగ్యమ్మ గారు.

పైన దస్తూరి చూస్తూనే ఉలిక్కిపడ్డాను. ఇది ...... ఇది ...... ఆయన రాసిన ఉత్తరం ! ఆనందంలో ...

కాఫీ ఒక్కగుక్కలో తాగి కప్పు కింద పెట్టాను.

ఆ కవరు విప్పకుండా ఆ దస్తూరి వైపే చూస్తూ వుండిపోయాను ఎంతోసేపు —

దానివెనక ఎన్నో మధురస్మృతులు ! మరెన్నో అమృత ఘడియలు !

ఆ దస్తూరి ఆయన చేతులో రాసినది ! ఆయన స్పర్శ తగిలింది. నేను ఆ ఉత్తరం చేతిలో పట్టుకుంటేనే ఎందుకో మనసు పులకరించింది. ఆ ఉత్తరాన్ని గాఢంగా హృదయానికి హత్తుకున్నాను.

ఎన్నేళ్ల తర్వాత..... ఎన్నేళ్ల తర్వాత నాకీ భాగ్యం కలిగింది ?

ఆయన్ని ఎదురుగ్గా చూస్తున్నట్లే వుంది.

ఏం రాశారో ? గుండెలు అదురుతున్నాయి.

చేతులు వణుకుతున్నాయి.

కవరు చింపబోయి —ఆగిపోయాను.

కళ్ళు పెద్దవిచేసి చూశాను.

ఆ ఉత్తరం నాకు కాదు.

నాకు రాసింది కాదు !

హతాశురాలినైపోయాను !

(ఇంకా వుంది)

తల ప్రాణం తోకకు

కొత్త నిర్మాతలు పెట్టే అవస్థలెలా ఉంటాయో ఒక దృష్టాంతం వివరించాడో సంగీత దర్శకుడు ''మన ఫస్ట్ సాంగ్ కే థియేటర్ లోని జనం అదిరిపోవాలి. సంగీతం ఎలా సెట్ చేస్తారో!'' అని నిర్మాత అంటే; ''ఆ పాటను కాపీరాగంలో చేస్తాను,'' అన్నాడట ఆ సంగీత దర్శకుడు. ''ఏమిటి! కాపీరాగం పెట్టడానికా మిమ్మల్ని బుక్ చేసింది? ఏ రాగం కాపీ చేయకండి,'' అన్నాడట నిర్మాత. ''కర్నాటక శాస్త్రీయ సంగీతంలో కాపీరాగం అనేది ఒకటుందని ఆ నిర్మాతకు నచ్చజెప్పేసరికి నా తల ప్రాణం తోకకు వచ్చిందంటే నమ్మండి,'' అన్నాడా సంగీత దర్శకుడు.

బహుభాషా దర్శకుడు దాస్

కె. ఎస్. ఆర్. దాస్ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషా చిత్రాలకు దర్శకత్వం వహిస్తున్నారు. మోహన్ ఆర్ట్స్ వారి హిందీ చిత్రంలో ఫెరోజ్ ఖాన్ హీరో. పురట్చిదాసన్ తమిళ చిత్రంలో జయశంకర్ హీరో. భువనేశ్వరీ ఆర్ట్స్ కన్నడ చిత్రం, కేలికట్ మూవీస్ మలయాళ చిత్రం కాక కృష్ణతో సుందర్ లాల్ నహతా సమర్పించే సినిమాస్కోప్ ఈస్ట్ మన్ కలర్ చిత్రం ''ఏజెంట్ గోపి,'' కృష్ణతో ఎ. సురేంద్రనాథ్ నిర్మించే సినిమాస్కోప్ వర్ణ చిత్రం ''ఏవడబ్బసొమ్ము'', కృష్ణతో జి. డి. ప్రసాదరావు, పి. శశిభూషణ్ నిర్మించే శ్రీ సారధి స్టుడియోస్ వర్ణ చిత్రం ''అన్నదమ్ముల సవాల్''తో పాటు — వి. ఆర్. దొరస్వామిరాజు సమర్పణలో గద్దే రామారావు, సి. హెచ్. ఎన్. వర్మ నిర్మించిన జి. ఆర్. ఆర్ట్ ఫిలిమ్స్ ''బంగారు గుడి'' ఈస్ట్ మన్ కలర్ చిత్రాలకు ఆయనే దర్శకుడు. మరో చిత్రం ఈస్ట్ మన్ కలర్ లో ఎం. కె. రాధా నిర్మించిన మురళీకృష్ణా మూవీస్ ''దేవుడున్నాడు జాగ్రత్త!'' అతిత్వరలో విడుదలవబోతోంది.

రాష్ట్రపతి తిలకించిన చిత్రాలు

కృష్ణంరాజు సమర్పించిన ''అమరదీపం'' చిత్రం చూశాక మన రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి తమ కుటుంబ సభ్యులతో జనవరి 13 భోగి పండుగనాడు 'రాష్ట్రపతి భవన్'లో పద్మజా ఆర్ట్స్ ''చిరంజీవి రాంబాబు'' చిత్రాన్ని చూసి, ''నేను చూసిన మంచి చిత్రాలలో యిదొకటి. చిన్నపిల్లలే కాక పెద్దలు కూడా చూసి ఆనందించ తగిన చిత్రం. పూర్తిగా చూసి ఎంతో ఆనందించాను'' అంటూ ఈ ప్రదర్శనకు హాజరైన డైరెక్టర్ తాతినేని ప్రకాశరావును, నిర్మాత కోగంటి విశ్వేశ్వరరావు సోదరుడు కోగంటి కుటుంబరావును, ప్రధాన పాత్రధారిణి జమునను అభినందించారు. స్థానిక ప్రాంతీయులు కూడా ఈ ప్రదర్శనకు ఆహ్వానింపబడ్డారు. జనవరి 14న ఢిల్లీ తెలుగు ఫిలిమ్ సొసైటీ ఆధ్వర్యంలో ''సంగం'' థియేటర్లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా అనూహ్యమైన మొత్తాన్ని స్థానిక తెలుగు పాఠశాల సహాయార్థం అందజేశారు.



జి. వి. జి. పేజీ

ఒక డాక్టర్ ఆవేదన

కలర్ చిత్రాలు కొన్ని చూస్తున్నకొద్దీ నేను అప్పుడప్పుడు చాలా బాధపడిపోతూంటాను,'' అన్నారొక డాక్టరు. ''అదేమిటండీ?'' అన్నాను. ''ఇదివరకు బ్లాక్ అండ్ వైట్ చిత్రాల్లో రక్తం నల్లగా కనిపిస్తుంది గనుక—వీలయ్యేది కాదనుకోండి. కలర్ చిత్రాల్లో ఏ పాత్రధారికైనా గాయమైందనుకోండి. కట్టిన కట్టుమీద రక్తం మరకలాగ ఎర్రగా రంగు పూస్తున్నారు — లోపల గాయమైందన్న భ్రమ ప్రేక్షకులకు కల్గడంకోసం. అలా రక్తంమరక కనిపించేలా కట్టుకట్టడం మా వైద్య వృత్తికే అవమానం. లోపల పత్తి వగైరా వేసి అంత జాగ్రత్తగా కట్టుకట్టితే — బయట బేండేజ్ మీద రక్తంమరక ఎలా కనిపిస్తుంది? మిగతా అంశాలలో ఇంత శ్రద్ధ చూపరేమి?'' అన్నారాయన.

పంతులమ్మ పుట్టిన రోజు

శారద పుట్టిన రోజున తలంటి పోసుకున్న కురులు ఆరబెట్టుకుంటూండగా ''గుడ్ మార్నింగ్ టీచర్!'' అంటూ కిరణ్ వచ్చాడు. ''గుడ్ మార్నింగ్ శిష్యా!'' అంటూ ఆ అబ్బాయికి స్వీట్స్ ఇస్తూ, ''ఇవ్వేళ నా పుట్టినరోజు బాబూ!'' అంది శారద. ఇంతలో నౌకరు వెంకన్న వచ్చి, ''అమ్మగారూ! బాబుగారు మీకిమ్మని ఊర్నించి పంపించారమ్మా!'' అంటూ ఓ పేకెట్ ఇచ్చి వెళ్ళాడు. ఆ పేకెట్ లోని ఉత్తరంలో ''శారదా! నువ్విప్పుడు కేవలం నా కొడుక్కి టీచర్ వి మాత్రమే కాదు, నా స్నేహితురాలివి కూడా. ఇవాళ నీ పుట్టిన రోజ కదూ? మన స్నేహానికి గుర్తుగా చిన్న కానుక పంపుతున్నాను. తీసుకో. నీ జీవితం అందంగా — హాయిగా సాగాలని మనసారా కోరుకుంటూన్న ... రాజేష్.'' అని ఉంది. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో ఎన్. కృష్ణంరాజు నిర్మిస్తున్న నవతా ఆర్ట్స్ ''పంతులమ్మ'' వర్ణ చిత్రంలో రాజేష్ గా రంగనాథ్, శారదగా లక్ష్మి, కిరణ్ గా రాణి నటిస్తున్నారు.

పేరు మార్పు

''మా చిత్రానికి పేరు మార్చాం,'' అన్నారు కృష్ణతో ఎస్. డి. లాల్ దర్శకత్వంలో వర్ణ చిత్రాన్ని నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనారాయణ ఎంటర్ ప్రైసెస్ అధినేతలు. ''ముగ్గురూ ముగ్గురే' అన్న పేరును స్థిరపరచినట్లు నిర్మాతలు కుదరవల్లి సీతారామస్వామి, గుమ్మళ్ల లక్ష్మణరావులు తెలియజేశారు. కృష్ణ, సత్యనారాయణ, మోహన్ బాబు, అల్లురామలింగయ్య, త్యాగరాజు, జయచిత్ర, జయమాలిని వగైరా తారాగణం.

చివరి ఘట్టాలలో చిత్రం

ఊటీ ప్రాంతంలో చివరి మూడు పాటలను ఎ. ఎన్. ఆర్., వాణిశ్రీలపై చిత్రీకరించడంతో వి. మధుసూదనరావు దర్శకత్వంలో ''విచిత్ర జీవితం'' వర్ణ చిత్రం షూటింగ్ పూర్తయినట్లు శ్రీ ఉమాలక్ష్మీ కంబైన్స్ వారు తెలియజేశారు. సంగీత దర్శకుడు: చక్రవర్తి. ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం పాడిన సి. నారాయణరెడ్డి గీతం ఎ. ఎన్ ఆర్ పై, బాలసుబ్రహ్మణ్యం, సుశీల పాడిన దాశరథి విరచిత యుగళగానం ఎ. ఎన్. ఆర్ — వాణిశ్రీలపై, సుశీల పాడిన ఆరుద్ర గీతం వాణిశ్రీ — కొందరు బాలలపై చిత్రీకరింపబడ్డాయి. జగ్గయ్య, గుమ్మడి, నాగభూషణం, మోహన్ బాబు, ధూళిపాళ, కాకరాల, రామశర్మ, జయసుధ, జయమాలిని, రమాప్రభ, ఇతర నటవర్గం. మాటలు: బొల్లిముంత శివరామకృష్ణ. ఛాయ: వి. ఎస్. ఆర్. స్వామి. శిల్పం: జి. వి. సుబ్బారావు. స్థిర చిత్రాలు: భూషణ్. సహదర్శకుడు: కె. వి. ఎస్. కుటుంబరావు. సహకార దర్శకుడు: కోదండరామిరెడ్డి. నిర్మాతలు: నిడమర్తి పద్మాక్షి, పుష్పాభట్.

కొత్తతరహా చిత్రం

''కొత్త సంవత్సరంలో కొత్తతరహా చిత్రాన్ని అందజేస్తున్నాం'' అన్నారు గీతా కంబైన్స్ అధినేత అల్లు అరవింద్. నవంబర్ లో ప్రారంభించబడిన ఈ చిత్రం ఫిబ్రవరి విడుదల. తారాగణం: కమలహాసన్, సత్యనారాయణ, రజనీకాంత్, సంగీత, శ్రీప్రియ, శుభ, అపర్ణ.

యుగపురుషుడు

ఎన్. టి. ఆర్., జగ్గయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, నాగభూషణం, రాజ్ బాబు, జయప్రద, జయసుధ, మాధవి, పుష్పలత మున్నగు వారితో కె. బాపయ్య దర్శకత్వంలో అశ్వనీదత్ సినిమాస్కోప్ లో నిర్మించే ''యుగపురుషుడు'' వర్ణచిత్రానికి భోగి పండుగనాడు ప్రారంభోత్సవం జరిగింది. బాలమురుగన్ కథ, మోదుకూరి జాన్సన్ మాటలు, ఆత్రేయ — వేటూరి సుందరరామమూర్తి గీతాలు, మహదేవన్ సంగీతం, ఎస్. వెంకటరత్నం ఛాయ, జి. వి. సుబ్బారావు శిల్పం, సంజీవి కూర్పు, చెంచురామయ్య నిర్వహణ, శ్యామ్ కుమార్ స్థిర చిత్రాల బాధ్యతలు వహిస్తారు.

[32వ పేజీ చూడండి]

కత్తెరశాఖ కళ్లు తెరవాలి

- శ్రీనివాస్

క్రొత్త ప్రభుత్వం పదవీస్వీకారం చేసిన తరువాత, కత్తెర శాఖ సక్రమ పద్ధతిలో వ్యవహరించడంలేదన్న ఆరోపణ ప్రజల్లో పదే పదే వినవస్తున్నది

ఒకప్పుడు జ్యోతిలక్ష్మి సన్నివేశాలను ఆయుధంగా వాడుకున్న నిర్మాతలు, యిప్పుడు అలాంటి పాటలను.. దృశ్యాలను నాయకీ నాయకులపై చిత్రీకరించి, ధనార్జన చేస్తున్న నిజాన్ని ఎవరూ కాదనలేరు.

అసభ్యత హద్దుమీరడంవల్ల, సంసారపక్షంగా వుండే ప్రేక్షకులు యిటీవల వస్తున్న కొన్ని చిత్రాలపట్ల విముఖభావాన్ని ఏర్పరచుకున్నారు. ఒక్క "ముద్దు" తప్ప మిగతా శృంగార క్రీడలన్నీ సినిమాల్లో చూపించడంవల్ల .. సామాజికంగా మన దేశం "ఆదిమానవుల" దశకు వెళ్లగలదేమో నన్న అనుమానం కొందరికి లేకపోలేదు

ఎమర్జెన్సీనాటి తీవ్ర ఆధిక్షేపణ అవాంఛనీయమే అయినా ... ఇప్పుడు చూపిస్తున్న హద్దుమీరిన శృంగార దృశ్యాలను అరికట్టగల "రెమిడీ" మాత్రం చాలా అవసరం

కత్తెర శాఖ ఏమీ చెయ్యదులే అనేడి ధైర్యం ఎక్కువమందిలో ప్రవహించడంవల్ల ... రాబోయే రోజుల్లో చెత్త చిత్రాలకే ఎక్కువ అవకాశం వుంటుంది

సినిమాను ఒక సభ్యత గల ప్రచార సాధనంగా చెయ్యగల హక్కు . ధైర్యం "కత్తెర శాఖ"కు మాత్రమే వుంది

దేవదాసు మళ్లీ పుట్టాడు

దేవి ఆర్ట్ ప్రొడక్షన్స్ రంగుల్లో నిర్మించిన సాహసోపేతమైన సాంఘిక చిత్రం "దేవదాసు మళ్లీ పుట్టాడు" తాలుకు రషస్‌ను ఈ విలేఖరి చూశాడు

ఈ చిత్రాన్ని ఎంతో ఆసక్తికరంగా, శక్తియుతంగా రూపొందించడానికి శ్రీ దాసరి తీసుకున్న శ్రద్ధ . శ్రమ ప్రతి సన్నివేశంలో కనిపించింది

దేవదాసు ఏమిటి ? మళ్లీ పుట్టడమేమిటి ? అని సంశయించేవాళ్లకు ఈ చిత్రం ఆశ్చర్యాన్ని, అనుభూతిని కలిగిస్తుంది

ఈ చిత్రంలోని పాత్రలు విచిత్రంగా సృష్టించబడ్డాయి

ఇక నటీనటులంటారా . అగ్రతాంబూలం అక్కినేనిగారిదే అయినా, వాణిశ్రీ సావిత్రి . జయప్రద "షావుకారు" జానకిగారు ఆయనతో పోటీపడి నటించారు

పాటల సాహిత్యానికి, శ్రీ రాజేశ్వరరావు యిచ్చిన విలువ ఎంత ప్రశంసనీయంగా వుందో, కళా దర్శకుడు భాస్కరరాజు, ఛాయాగ్రహణ దర్శకుడు మణిగార్ల మేధస్సు అంత ప్రయోజనకరంగా వుంది



ఒక మంచి చిత్రాన్ని, ఒక మాణిక్యాన్ని, మధురానుభూతిని కలిగించే చిత్రాన్ని నిర్మించిన నిర్మాతత్రయం శ్రీనివాసులు .. పాండురంగప్ప .. వెంకటేషప్పగార్లను ప్రేక్షకులు మనస్ఫూర్తిగా అభినందిస్తారు

అగ్రదర్శకుడు దాసరిగారి అవిరళ కృషి ఫలితంగా ఆవిర్భవించిన అపూర్వ చిత్రమే "దేవదాసు మళ్లీ పుట్టాడు" అన్నది యీ లేఖకుని అభిప్రాయం

కొత్త సంవత్సరంలో డజను చిత్రాలు

"అగ్రదర్శకుడు" శ్రీ దాసరి యీ సంవత్సరంలో 12 చిత్రాలను పూర్తిచెయ్యడానికి నిర్ణయించి, తదనుకూలంగా నిర్మాతలకు తేదీలను యిచ్చారు

అంగీకరించడం వరకు పరిశీలిస్తే . . మరో పదిమంది శ్రీ దాసరిని "కావాలి" అంటున్నారు.

దాసరి ... శోభన్ కలిసిన చిత్రం

అగ్రదర్శకుడు శ్రీ దాసరి, శ్రీ శోభన్ కలిసిన కొత్త చిత్రాన్ని నిర్మాతలు కామినేని ప్రసాద్ ... కానూరి ... కృష్ణ జూన్ నుంచి ప్రారంభించగలరని తెలుస్తోంది

స్టుడియో చిత్రానికి ప్రత్యగాత్మ

హైదరాబాద్ అన్నపూర్ణ స్టుడియోస్ ఓ సాంఘిక చిత్రాన్ని నిర్మించే ప్రయత్నాలను పూర్తిచేసినట్టు, ఆ చిత్రానికి శ్రీ ప్రత్యగాత్మ దర్శకత్వం నిర్వహించగలరని వస్తున్న వార్త నిరాధారమైనది కాదని, విశ్వసనీయంగా తెలిసింది

ఈ చిత్రంలో పేరున్న కళాకారులతోపాటు, కొత్త నటీనటులు కూడా ప్రధాన సహాయ పాత్రలను పోషించగలరని తెలిసింది



(1) సీతామాలక్ష్మి...
(2) మాలాగ ఎందరో
(3) గోరంతదీపం
(4) సూర్యచంద్రులు

ఫిబ్రవరి తొమ్మిదిన కన్నవారిల్లు

అంజలీ పిక్చర్స్ నిర్మించిన ఫక్తు కుటుంబ చిత్రం "కన్నవారిల్లు" ఫిబ్రవరి తొమ్మిదిన విడుదల కాగలదని, నిర్మాత ... సంగీత దర్శకుడు శ్రీ ఆదినారాయణరావు వెల్లడించారు

తల్లిదండ్రులకు కన్నపిల్లలు యెలాంటి యిబ్బందులను కల్గిస్తారో, పిల్లల బాధ్యతారహిత మైన నడవడిక వచ్చిన సంసారంలో యెంతటి విపరీత పరిణామాలకు దారితీస్తుందో "కన్నవారిల్లు" చిత్రం వివరిస్తుంది

నడివయస్సు దంపతులుగా అంజలీదేవి సత్యనారాయణగార్లు సచిత్రమైన తల్లిదండ్రుల పాత్రలను ఎంతో విశిష్టంగా పోషించారీ చిత్రంలో

మాటలు సంగీతం

"కన్నవారిల్లు" చిత్రంలో సత్యానంద్ వ్రాసిన సంభాషణలు ప్రేక్షకుడ్ని ఆకర్షించడం ఎంత నిజమో, ఆదినారాయణరావు సమకూర్చిన సంగీతం శ్రోతలను బాగా ఆకట్టుకోవడం కూడా అంతే యదార్థము అని వ్రాయగల ధైర్యం యీ కలానికి ఏర్పడింది

దర్శకుడుగా శ్రీ ప్రత్యగాత్మ "కులగోత్రాలు" వంటి ఓ మంచి చిత్రాన్ని యిచ్చారన్న తృప్తి ప్రజలకు ఏర్పడుతుంది

అంజలీ పిక్చర్స్‌లో అక్కినేని


"మా సంస్థకు శ్రీ అక్కినేనికి వున్న అనుబంధం, ఆత్మీయతభావం ఈనాటిదికాదు మేము భారీ చిత్రం తీయడానికి నిర్ణయించాము అంటే, అందులో శ్రీ అక్కినేని తప్ప మరొకరు వుండరు," అన్నారు ఆదినారాయణరావు


రాముడు రంగడు

పామర్రు శ్రీ రఘునాథరెడ్డి భారతీయ ఆర్ట్ క్రియేషన్స్ పేరిట నెలకొలిపిన సంస్థకు, శ్రీ పి చంద్రశేఖరరెడ్డి దర్శకుడని... శ్రీ కృష్ణంరాజు కథానాయకుడని ఆ సంస్థకు సంబంధించిన ముఖ్య వ్యక్తి చెప్పారు

మార్చి నుంచి షూటింగు ప్రారంభమయ్యే ఆ రంగుల చిత్రానికి "రాముడు రంగడు" అని పేరిడినట్లు కూడా ఆ వ్యక్తి తెలిపారు

నాయికగా ప్రభను, ముఖ్య పాత్రపోషకులుగా సత్యనారాయణ రావుగోపాలరావుగార్లను ఎంపిక చేశారని కూడా తెలిసింది





% % % % 'అల్లరి బుల్లోడు'లో జయమాలిని, జయప్రద % % % %

సినిమా

గిరిబాబు కొత్త చిత్రం

జయభేరి ఆర్ట్ పిక్చర్స్ నిర్మించిన నలుపు..తెలుపు స్కోప్ చిత్రం "దేవతలారా దీవించండి" ఎన్నో భారీ వర్ణ చిత్రాలను ఎదిరించి, వసూళ్లలో కొత్త రికార్డును సృష్టించిన విజాన్ని యెవరూ కాదవలేరు.

ప్రకాశం జిల్లాకు చెందిన వెంకటేశ్వరరావు...నాగేశ్వరరావుగార్లకు, నటుడు శ్రీ గిరిబాబు యిచ్చిన మానసిక ... వ్యాపార ప్రోత్సాహ ఫలితమే యీ చిత్రం పుట్టుక.

జయభేరి ఆర్ట్ పిక్చర్స్ నిర్మించనున్న రెండో చిత్రం కలర్ స్కోప్‌గా వుండగలదని, శ్రీ గిరిబాబు వెల్లడిస్తూ, కొత్త తరహా జానపదాన్ని తనే వ్రాసినట్టు ఆయన వివరించారు

సాంకేతికవర్గంలో మార్పు వుండబోదని కూడా ఆయన తెలిపారు.

ఊటీకి మూడుసార్లు

ప్రముఖ నిర్మాత శ్రీ డి. వి. ఎస్. రాజు రంగుల్లో నిర్మిస్తున్న "కాలాంతకులు" మూడోసారి ఊటీలో జరిగే షెడ్యూలుతో పూర్తవుతుంది, అన్నారు, కో...డైరెక్టరు రామారావుగారు.

అవార్డు చిత్రాల దర్శకుడు శ్రీ విశ్వనాధ్ దగ్గర్నుంచి ఓ భిన్నమైన చిత్రంగా యిది ప్రేక్షకులను ఆకర్షించగలదని, పరిశ్రమలో పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఈ చిత్రంలోని పాటలు మధురంగానేగాక... మళ్లీ మళ్లీ వినాలనిపించేవిధంగా వున్నాయని తెలిసింది. (మామ...విశ్వనాధ్‌గార్ల కాంబినేషన్‌లో మంచి పాటలే వస్తాయి, మరి.)

"కాలాంతకులు"గా శోభన్‌బాబు, సత్యనారాయణ నటిస్తున్న యీ వర్ణ చిత్రంలో రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, సత్యేంద్ర కుమార్, మాధవి ... పండరీబాయి, అతిధి పాత్రలో కాంచన...పుష్పకుమారి, రమణమూర్తి సహాయ పాత్రధారులు.

కథానాయికగా జయసుధ ప్రత్యేక ఆకర్షణలో, కొత్తతరహా నటన్ను ఈ చిత్రంలో ప్రదర్శించినట్టు వార్త.

ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్‌కు సముద్రాల, మహదేవన్, జి. కె. రాము, కళాధర్, బాబు ముఖ్య సాంకేతిక సారథులు.

మార్చిలో యీ చిత్రాన్ని విజయ పిక్చర్స్ విడుదల చేస్తారు. దీన్నొక కమర్షియల్ పిక్చర్‌గా ప్రేక్షకులు ఆదరించగలరు

తాతినేని ప్రకాశరావు చిత్రంలో ఎన్టీఆర్

అనిల్ ప్రొడక్షన్స్ సినిమాస్కోప్ వర్ణ చిత్రాన్ని తలపెట్టినట్టు ప్రముఖ దర్శకుడు శ్రీ తాతినేని ప్రకాశరావు చెప్పిన కథ కథానాయకుడు శ్రీ ఎన్టీఆర్‌కు నచ్చినట్టు పాఠకులకు తెలిసి రెండు వారాలైంది.

విదేశాలలో నిర్మింపబడే ఆ చిత్రానికి శ్రీ ఎన్టీఆర్ ఈ సంవత్సరం మధ్యభాగం నుంచి పని చెయ్యగలరని తెలిసింది.

ఈ స్కోప్ చిత్రంలో యిద్దరు హీరోయిన్లు వుండగలరని, ఆ పాత్రలకు ప్రముఖులనే ఎంపిక చెయ్యడం జరిగిందని, శ్రీ టి. ఎల్. వి. ప్రసాద్ చెప్పారు.



సంసారానికి అందం భార్యాభర్తలు - సంఘానికి అంకితం కార్యకర్తలు.
జాగృతికి నిత్యాలంకారం ధైర్యశక్తులు - ప్రకృతికి అత్యావసరం సూర్యచంద్రులు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
సూర్యచంద్రులు
నిర్మాత కె. రాఘవ
కథ-దర్శకత్వం గుహనాథన్
మాటలు జంధ్యాల
పాటలు డా॥ సి. నారె
సంగీతం రమేష్‌నాయుడు
కెమెరా సోమసుందరం
కూర్పు బాలు
అసోసియేట్ దర్శకత్వం వసంత్‌కుమార్
కళ కె.ఎల్.ధర్
(ఆంధ్ర) లక్ష్మీ ఫిలింస్
(నైజాం) శ్రీ తారకరామ
సీడెడ్ నవభారత్
LAKSHMI

సినిమా

విదేశీ చిత్రంలో ఎన్టీఆర్

"సూపర్‌స్టార్" శ్రీ ఎన్టీ ఆర్ కథానాయకుడుగా, తిరపతి పిక్చర్స్ తలపెట్టిన సూపర్ పానవిజన్ స్కోప్ కలర్ చిత్రానికి, మే. జూన్. జులై నెలల్లో షూటింగును నిర్ణయించినట్లు, ఆ చిత్ర నిర్మాతకు ఆత్మీయుడైన శ్రీ సాంబశివరావు తెలిపారు.

శ్రీ విద్యాసాగర్ నిర్మిస్తున్న ఈ "క్రైమ్... సెంటిమెంటల్"కు భమిడిపాటి కథ, మాటలు సమకూర్చారు

నేపాల్ పయనం

"మే"లో పక్షంరోజులు శ్రీ ఎన్టీ ఆర్ నేపాల్‌లో ఈ చిత్రానికిగాను మకాం పెట్టగలరని తెలిసింది నాయిక పాత్రలు జయప్రద... శ్రీప్రియ పోషించగలరట.

— శ్రీనివాస్ ●



dCA/GL/51 E TEL



★ % ★ % ★ – 'మంచిబాబాయ్'లో జయచిత్ర, శోభన్ % ★ % % ★

85 (87?)
ఏళ్ల హీరోయిన్

మేవెస్ట్ ఇంతదాకా 12 సినిమాల్లో మాత్రమే వేసింది

ప్రస్తుతం "సెక్స్‌టెట్" అనే చిత్రం విడుదలకి సిద్ధంగా వుంది దీని కథ కొంత గొడవగా ఉంటుందని సినీ క్రిటిక్‌లు అంటున్నారు — అందులో ఒక సినీతార ఆరుగురు భర్తలతో ఒక హోటల్లో [illegible]ంది ఈ ఆరుగురు భర్తలతోబాటు అదే హోటలులో



'విచిత్ర జీవితం'లో అక్కినేని, జయసుధ, వాణిశ్రీ

ఒక క్రీడాకారుల బృందం, ఒక ప్రపంచ శాంతి సమావేశం ప్రతినిధులు కూడా దిగులారు

ఇంతకీ మేవెస్ట్ వయస్సెంత ?

85 అని ఆమె అంటుంది

87 ఉండవచ్చునని కొందరి అంచనా



"నా పన్నొక్కటి కూడా ఊడలేదు తాగను, పొగ తాగను! పథ్యంగా తింటాను, పోలాండ్ నించి తెప్పించిన నీరే తాగుతాను" అని ఈ మధ్యనే ఆవిడ కెన్నెత్ టురాన్ అనే విలేఖరి (గార్డియన్ పత్రిక, లండన్) కి చెప్పిందిట

మొహం అంతా మేకప్ వున్నా మెడ, చేతుల మీది చర్మం ముడతలు లేకుండా బాగానే కనిపించింది, అని టురాన్

మేవెస్ట్ పేర ఒక రకం ఓవర్‌కోటు వుంది చలి, తడి ఎక్కువగా ఉన్నప్పుడు నావికులు దీనిని వేసుకుంటూ వుంటారు దానికి ఆవిడ పేరు పెట్టటమే ఒకప్పుడు నౌకాదళంలో (తక్కిన చోట్లాకూడా), 'మేవెస్ట్' ఎంత పేరు పొందిన వ్యక్తో తెలుపుతుంది

గ్రెటాగార్బో, ఇంగ్రిడ్‌బెర్గ్‌మాన్, దేవికారాణి, మార్షహోవ్, కన్నన్‌దేవి, వైజయంతిమాల — వీళ్లందరూ తెరమీద కనిపించటంలేదు మేవెస్ట్ మహోజ్వలంగా వెలిగిపోతోందని కెన్నెత్ టురాన్. [ఓ వి]

డాక్టర్ సలహాలు

ఎన్ ఎస్ ఆర్ — సూరత్

నాకు రెండు నెలల నుండి విరోచనము సాఫీగా అవుటలేదు 15 రోజుల నుండి అరచేతిలో పగులుచున్నది. కొన్ని మందులు వాడినను ప్రయోజనము కన్పిం లేదు.

★ విరేచనం సాఫుగా అవటానికి ఆహారంలో తగినంత "గరుకు" పదార్థాలు వుండటం అవసరం గరుకు పదార్థాలంటే ఆకుకూరలు ఎక్కువగా వాడటం అని అర్థం

ఆహారంతోబాటుగా తగినంత నీరు త్రాగటం అవసరం అరచేతిలో పగుళ్లకీ దీనికీ సంబంధం లేదు. ఈ పగుళ్లకి సాలిసిలిక్ యాసిడ్ ఆయింట్‌మెంట్ పైపూతగా వాడవలసివుంటుంది.

పి ఎస్ ఆర్ — అరుకు

రాత్రిళ్లు కొందరు పళ్లు కొరుకుతారు ఎందువలన ?

★ శరీరంలో ఏర్పడే కొన్ని రోగాల కారణంగానూ, సుదీర్ఘంగా వుండే ఆహార లోపాలవల్ల గాని, మానసిక దౌర్బల్యం, అత్యధిక ప్రేమ, అత్యధిక కట్టుబాట్లు, మెదడు పూర్తిగా పక్వంచెందకపోవటం, మెదడు పై పొరలు వాయటం, ఏవైనా రోగాలవల్ల స్పృహతప్పటం మొదలయిన కారణాలవల్ల రాత్రులలో చిన్నపిల్లలు పళ్ళుకొరకటం జరుగుతుంది

కాని వీటన్నిటిలో మొదటి ఆరు కారణాలవల్ల ఎక్కువగా పళ్లుకొరకటం జరుగుతుంది

పి బి ఆర్ — పెనుగొండ

నా చెల్లెలుకు నడక వచ్చే సమయంలో ఒక కాలికి పోలియో వచ్చింది కాని నడకకేమీ ఇబ్బంది లేదు తొడ నుండి మోకాలి వరకు సన్నబడింది ఇది భవిష్యత్తులో నడక పూర్తిగా పోయే ప్రమాదం ఏమైనా వుందా ? ఏమి జాగ్రత్తలు తీసుకోవాలి ?

★ పోలియో వ్యాధివల్ల కాలు సన్నబడి తర్వాత కాలు నడవటానికి అలవాటు చెందిన తర్వాత, ఆ నడక పూర్తిగా పోయే అవకాశం లేదు దీనికై ప్రత్యేక జాగ్రత్తలు లేవు

కానీ, ఇప్పటి నడకను వృద్ధి చేసుకోవటానికి ఆ కాలుకి క్రమంగా వ్యాయామం కల్పించటంవల్ల వీలవుతుంది కాబట్టి, క్రమంగా ఆ కాలుకి ఎక్సర్‌సైజులు చేయించటంవల్ల చాలా ప్రయోజనం వుంటుంది

ఆర్. ఎన్ — చిత్తూరు

నా వయస్సు 19 సం లు గత నెల రోజులుగా తొడల పై భాగమున గడ్డలు ఏర్పడినవి వీటివల్ల మూడు రోజుల కొకసారి జ్వరం రావటం జరుగుతోంది మూత్రము విసర్జించునప్పుడు మంటగా వుంటోంది

★ ఈ రోగం, లైంగిక సంబంధమైనది గొనోరియా అనే సుఖరోగం వున్నవారికి పై లక్షణాలు కనబడతాయి.

దీనికి "పి ఎ ఎం." ఇంజెక్షను రోజుకి 2 సి సి.ల చొప్పున వరుసగా 10 ఇంజక్షన్లు రోజా తప్పకుండా చేయించుకోవాలి. అవసరాన్ని బట్టి వైద్యులు, ఇంకా ఎక్కువగా ఈ ఇంజెక్షన్లు చేయించుకోమంటే అలాగే చేయించుకోవలసి ఉంటుంది

కె వి ఆర్ ఆర్ — కొత్తపేట

మా అబ్బాయికి "మెనింగో మైలోసీల్" "విత్ పెరులిసిస్" అని యిక్కడి డాక్టర్లన్నారు దీనివలన వాడి కాళ్ళు "డిఫెక్టివ్"గా వచ్చాయి ఇది ఎందువలన వచ్చేదీ, దీనికి మన రాష్ట్రంలో ఎక్కడైనా చికిత్స చేస్తారో లేదో తెలుపండి

★ శరీరంలోని వెన్నెముక భాగంలోని వెన్నెముకల నిర్మాణంలో పుట్టుకతోనే ఏర్పడే లోపాలవల్ల, అసంపూర్తిగా ఉన్న వీటి గోడల ద్వారా, వెన్నుపాము పై పొరలు బయటికి చొచ్చుకొని రావటాన్ని, "మెనింగో మైలోసీల్" అంటారు ఈ పొరల వెంబడి నరాలు కూడా బయటికి వచ్చి వత్తిడి చెందటంవల్ల కాళ్ళు చచ్చుబడతాయి ఈ రోగానికి చికిత్స చేయటం క్లిష్టతరం. ఒకవేళ ఆపరేషన్ ద్వారా, ఈ ద్వారాన్ని మూసివేద్దామన్నా, ఎముక అతకదు కాబట్టి ప్రయత్నం వృథా అవుతుంది

ఎన్ ఎన్. — గంతచీపాడు

నా కుమార్తె వయస్సు 6 సం.లు మొదటి సారిగా పై దవడపన్ను పోయి 1 సంవత్సరము పైగా అయినది ఇంతవరకూ పన్ను రాలేదు ఎందువల్ల ?

★ కొందరికి దంతాలు రావటం ఆలస్యం అవుతుంది ఒక సం పైగా అవుతుందని వ్రాశారు కాబట్టి — దంత వైద్యులకి చూపించి, ఒకవేళ దంతం పైన గట్టి కండ వుండి దంతాన్ని పైకి రానీయకుండా చేస్తుంటే, చిన్న ఆపరేషన్ ద్వారా ఆ కండని ఛేదింపచేస్తే ఫలితం ఉంటుంది భయపడవలసిన అవశ్యం లేదు.

పి ఆర్ ఆర్ — కడప

మా ఇద్దరి మొగపిల్లల వయస్సు 2 సం.లు, 1 సం మును వీరిద్దరికీ బర్రెపాలు వాడుతున్నాము వీరిద్దరికీ పుట్టుకనుండి విరోచనములో బంక పడుతూవుండేది వొళ్ళు వేడిగా వుంటుంది. నోరు పుండులాగా ఎర్రగా వుంటుంది ఆకలి వుండట్లేదు పిల్లలిద్దరూ చాలా బలహీనముగా వున్నారు. కనురెప్పలు వాచినట్లు వుంటాయి. యూరిన్ చుక్కలు చుక్కలుగా పోస్తూ ఏడుస్తూ వుంటారు. ఎన్ని మందులు వాడినా ప్రయోజనము కన్పించలేదు

★ పై లక్షణాలు, శరీరంలో విటమిన్ "బి కాంప్లెక్స్" లోపాన్ని తెలియజేస్తుంది.

రోజుకి రెండు పూటలా పూటకి రెండు చెంచాల వంతున "హైసిబెక్స్ సిరప్" వాడటం మంచిది దంపుడు బియ్యపు అన్నం, సగ్గుబియ్యం జావ, కామంచి ఆకుకూర, కొబ్బరిపాలు వాడటం వల్ల త్వరగా నయమవుతుంది

పి పి పి — కొత్తగూడెం

నా వయస్సు 24 సం లు 4 సం ల క్రితం వెయిట్‌లిఫ్టింగ్ చేస్తూండగా వెయిట్‌లిఫ్ట్ జారి నా మెడ నరాలు, ప్రక్క ఎముకల నరాలు బెణికినవి ఎన్ని మందులు వాడినా తాత్కాలికముగా తగ్గి మళ్ళీ వస్తోంది దీనికి ఏమి చెయ్యాలి ?

★ దీనికి మీరు "ఫిజియోతేరపిస్టు"ల సలహా పొంది, క్రమంగా "నరాల"ని సర్దుబాటు చేయించుకోవటం, వారి సలహా మేరకు "ఇన్‌ఫ్రారెడ్" కణాలను ఆ భాగాలలో సోకింపజేయటం ద్వారా గుణపరచుకోవచ్చును తాత్కాలిక ఉపశమనానికి రిలాక్సిల్ ఆయింట్‌మెంట్ గాని రూబ్నిసాల్ ఆయింట్‌మెంట్ గాని పూయటం మంచిది

— *డాక్టర్ కె. వెంకటేశ్వరరావు*

ప్రేమ - పగ

స్క్రిప్టు పకడ్బందీగా తయారవనిదే సెట్స్‌కు వెళ్లని బహు కొద్దిమందిలో బాలయ్య ఒకరు ఆయన సమర్పణలో ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే అమృతా ఫిలిమ్స్ "ప్రేమ–పగ" చిత్రంలో మురళీమోహన్, ప్రభాకరరెడ్డి, సత్యేంద్రకుమార్ ప్రధాన పాత్రధారులు మాటలు అప్పలాచార్య ఛాయ ఎస్ ఎస్ లాల్ నిర్మాతలు అలపర్తి సూర్యనారాయణ, మన్నవ వెంకట్రావు

జి వి జి. పేజీ

[25 వ పేజీ తరువాయి]

మన రాష్ట్రంలో థియేటర్లు

పర్మనెంట్, టూరింగ్ థియేటర్ల సంఖ్య 1977 సంవత్సరంలో 1475కు పెరిగింది మరో 50 థియేటర్లు నిర్మాణంలో వున్నాయి ఇంకో 50 థియేటర్ల పని ప్రారంభింపబడవచ్చు, నవంబర్‌లో సంభవించిన పెనుతుఫాను ఉప్పెనల మూలంగా కోస్తా ప్రాంతంలో చాలా థియేటర్లు దెబ్బతిన్నాయి

వాణిశ్రీ ఆటోగ్రాఫ్

"ఎన్నోవేల కాపీలలో సంతకం పెట్టినా వేళ్ళు నొప్పెట్టడంలేదుకాని, ఇలాగే యింకా ఎన్నోవేల పుస్తకాలలో సంతకం పెట్టాలని వుంది," అన్నారు వాణిశ్రీ త్వరలో విడుదలయ్యే బాపు రమణల రూపకల్పన — చిత్రకల్పన వారి "గోరంతదీపం" వర్ణ చిత్రం వెండితెర నవల ప్రతి ప్రతిలో వాణిశ్రీ ఆటోగ్రాఫ్ వుండడం ఓ ప్రత్యేక ఆకర్షణ ★


శశిధర
ఈ పత్రికవాళ్ళు మధ్యన కొన్ని తెల్ల కాగితాలు వదులుతారట. ఎవరికి తోచిన నవల వాళ్ళు రాసుకుని చదూకోవచ్చు బావుందికదూ..!
ఇంతవరకు ముందెన్నడూ రాని సైజులో యీ నవలను పాఠకులకు అందిస్తున్నాం సార్! ప్రతి కాపీ తోటీ ఓ దిండు గలేబు మోడా యిస్తున్నాం!!
SWEET DREAMS
మా పత్రికలో మొత్తం వంద పేజీలు!! ప్రతి పేజీలోనూ ఒక నవల!! పాఠకుల సౌకర్యం కోసం ప్రతి పేజీ సులభంగా విడిపోయేలా బైండు చేస్తున్నాం!
కాస్త పెద్దసైజులో నవల ఇస్తున్నాం! ఇంటిల్లిపాదీ ఒకేసారి దానిమీద కూర్చుని చదూకోవచ్చు ఇలా...!
నవలలో ఏవైనా సందేహాలు కలిగితే తీర్చేందుకని రచయిత్రిని పాఠకుల ఇంటికి పంపే కొత్త పథకం మొదలెట్టారట ఈ పత్రికవాళ్ళు..!
మా పత్రికతో పాటు యీ నవలను ఓ అందమైన పెట్టెలో ప్రతినెలా పాఠకులకు అందిస్తాం! ఈ మర తిప్పుతూ నవల చదూకోవచ్చు హాయిగా!!




నూతన వధూవరుల నొకటి చేసినందుకు, గర్వకారణంగా వెలిగిపోతూంది కల్యాణమంటపం.

తోరణాలు, పూలమాలలు, చుట్టూ అరటి పిలకలు, రంగు రంగుల కాగితాలతో శోభాయమానంగా వున్న ఆ పెళ్లిపందిరిని తిలకించక మానరు ఎవ్వరూ! వద్దన్నా కళ్లకు తగిలే అందమూ, ఆనందమూ అది!

పురోహితుల మంత్రాల రగడతో, మంగళ వాయిద్యాల హోరుతో, అందరూ అక్షింతలు చల్లుతుంటె, పెళ్లికూతురు కల్యాణి మెడలో మూడు ముళ్లతో మంగళ సూత్రం బిగించాడు ప్రభాకర్.

ఆ తర్వాత, అంతకే! అలసిపోయి! తన స్థానంలో వచ్చి కూర్చున్నాడు.



బాలలూ! డచ్ టాఫీలను తినిచూడండి! నోట్లో వేసుకుంటే ఓహ్! ఎంత రుచిగా వున్నాయో! అందువల్లనే వీటిని 'ఐస్‌క్రీమ్ టాఫీ లంటున్నారు'. యిప్పుడే తినిచూడండి! యింకా కావాలంటారు.

CAS NC 14-TE 77

ఒక్కొక్క మిఠాయి యందు
ఫలరస పూరిత విందు!

న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ లిమిటెడ్, చిత్తూరు (ఆం.ప్ర)

హెచ్చరిక : ఈ బొమ్మ న్యూట్రిన్ మిఠాయివారి ట్రేడ్‌మార్కు

వధూవరుల మొహాల్లో వెల్లివిరుస్తున్న అందం, ఆ పెళ్ళిపందిరి అందంతో పోటీ పడుతున్నట్లుంది కావలసిన మిగతా కొంత తతంగం అంతా కానిచ్చి, పెద్దల వద్ద ఆశీస్సులు పొంది రమ్మని వధూవరులని పంపి, తానొకింత 'రెస్టు' తీసుకోజూచారు పురోహితులవారు

వరుసగా, పెద్దలందరికీ అతి భక్తి శ్రద్ధలతో వంగి నమస్కారాలు చేస్తున్నారు కల్యాణ్, ప్రభాకరులు.

పెళ్ళికి ఆహూతులైనవారిలో ముఖ్యులు రమణరావు, అతని భార్య విమల. వారిద్దరూ కూడా నవ దంపతులనే చెప్పవచ్చు. కల్యాణ్, ప్రభాకరులకన్నా వో నెల 'సీనియర్లు.'

'అందరికీ నమస్కారాలు పెట్టేశా'మని వెళ్ళిపోతున్న వారిని.

"వీరికికూడ దండం పెట్టండి" అని. కూతుర్ని, అల్లుణ్ణి, రమణరావు దంపతుల దగ్గరకు తీసుకొచ్చారు కల్యాణి తండ్రి రామకృష్ణగారు

ఆ యిదరూ రామకృష్ణగారి ఆజ్ఞను శిరసావహించారు.

ఆ రెండు జంటల మధ్యా పానకంలో పుడకలా నిలబడ్డ రామకృష్ణగారు.

"ఇతను నాకు మేనల్లుడి వరుస. అసలు కల్యాణిని మా రమణారావుకిచ్చి చేయాల్సింది. కాస్తలో తప్పిపోయింది" అని, పెద్దగొప్పగా అల్లుడితో చెబుతున్నట్టు, అన్నిపళ్ళూ చూపెడుతూ పెద్దగా నవ్వాడు

ఆ మాటతో ప్రభాకర్ ముఖ కవళికలు మారిపోయాయి. ఏదో అవమానాన్ని భరిస్తున్నట్టు అయ్యాడు. తనకేదో ద్రోహం జరిగిపోయిందన్న క్రొత్త ఆలోచన పుదయించిందతనిలో. 'ఇది బలవంతపు పెళ్లేమో' అనుకున్నాడు

తండ్రి అప్రస్తుతపు మాటలకు కల్యాణి మనస్సు దిగులు చెందింది

భర్తలో కలిగిన మార్పును కనిపెట్టింది. రామకృష్ణగారు యింకా ఏదో అనబోతుంటే, "నాన్నా, వూరుకోండి" అని, తండ్రిని మందలించింది మెల్లిగా.

"అదేమిటమ్మా, వున్నదేగా చెప్పాను" అంటూ, తన మాటల చాతుర్యానికి తనకు తానే మురిసిపోతున్నట్ట నవ్వారు.

తండ్రిపట్ల కల్యాణి మనస్సు భగ్గుమని మండింది కానీ, పెళ్ళికూతురన్న తనకో ప్రత్యేకత వున్నది కాబట్టి, ఎక్కువ నోరు విప్పలేక పోతూంది.

ప్రభాకర్ పాలోచనగా ఎటో చూస్తున్నాడు ఇక రమణారావుకి కల్పించుకోక తప్పిందికాదు. గొంతు సవరించుకుని.

"ఆయన మాటలకేంలెండి, అవన్నీ ఎప్పుడో మేము పుట్టక మునుపు వాళ్ళూ వీళ్ళూ అనుకున్నవి దీన్నేం పెద్దగా పట్టించుకోకూడదు మీరు రాను రాను మీకే అర్ధమౌతుంది మీ మామగారితత్వం!" అంటూ, అదోరకమైన తేలిక ధోరణిలో అంటూ, పెళ్లికొడుకుని చూసి నవ్వాడు.

పెళ్లికొడును అదోరకంగా నవ్వేసి, అక్కడినుంచి కదిలాడు. భర్తననుసరించింది కల్యాణి.

"చూడండి మామయ్యగారూ, మీ అమ్మాయికి మొగుడూ, మీకు అల్లుడూ వచ్చాడు. ఇకనైనా మీ యీ మాటల ధోరణి మార్చుకోకపోతే బాగుండదుసుమండీ" అని, రామకృష్ణగర్ని కాస్త మందలింపుగా అన్నాడు రమణారావు

అన్నాడేగానీ, యిరుసులేని చక్రంలాగ మళ్లా యీయన తెలిసీ తెలియని మాటల్తో ఎవర్ని ఏ గోతిలో పడదోస్తాడోనన్న భయం కూడా వుంది అతనిలో.

"ఇప్పుడు నేనేమిచేశానయ్యా" అంటూ మొహం తెలేశారు రామకృష్ణగారు

పాపం ఆయన చేసిన తప్పేమిటో ఆయనకు తెలియదు. 'ఊరికే సరదాగా అన్న మాటలు అంతే' అనుకుంటూడాయన.

ఓర్చి ఓర్చి, ఆఖరికి తనవాళు తనని చివాట్లు పెడుతుంటె, అప్పుడు నోరు మెదపకుండా అన్నీ పడ్తాడు.

పాపం, రామకృష్ణగారిలాగ యింకెంత మంది వున్నారో!

అసలు రమణారావు ఆయనకు స్వంత సోదరి కొడుకుకాడు. ఏదో బీరకాయ పీచు లాగ. ఆ కాస్తకే ఆయన, "నా మేనల్లుడు నా మేనల్లు" డంటూ మురిసిపోయారు.

రమణారావు వుద్యోగం గురించి, యీ మేనమామ వున్న వూరికి రావలసి వచ్చింది

తాను, విడిగా ఓ గదిలో వున్నప్పటికీ, తల్లి బలవంతంమీద, యీయన కంట పడాల్సి వచ్చింది

ఇక, అప్పటినుంచి తనని పట్టుకున్నారాయన గాలంలో చిక్కుకున్నట్టు ఐపోయిందతనికి

"వద్దు మొర్రో", అనుకున్నా, ప్రతి ఆదివారం గదికి వచ్చేసి, తనని బలవంతంగా వాళ్ళింటికి భోజనానికి లాక్కుపోయేవారు.

అప్పుడు తనని ప్రక్కన కూర్చోబెట్టుకుని, వాళ్ళమ్మాయి గొప్పతనాలు గీతోపదేశంలా చెప్పకుపోయేవాడు


ఆ అమ్మాయేమో, "హలో" అని వెళ్ళిపోయేది ఒకనాడు.

"ఏమోయ్ రమణారావ్, ఎన్నాళ్ళిలా ఆదివారాలు మా యింటికి భోజనానికి వస్తావ్? మా అమ్మాయి కల్యాణిని పెళ్ళి చేసుకుని, హాయిగా యిక్కడే వుండిపోరాదూ?" అంటూ చూశారు

"చచ్చాంరా బాబూ" అనుకున్నాడు రమణారావు ఇప్పుడు అసలు సంగతి చెబితే గాని, లాభం లేదనుకున్నాడు చెప్పేశాడు.

"మామయ్యగారూ, మీరు నా గురించి ఏదేదో వూహించుకుంటున్నట్టున్నారు. నాకు మరో అమ్మాయితో పెళ్లి సెటిలైందండీ..." అంటూ, కాస్త సంకోచంగా వున్నా,విమలతో తన పెళ్లిగూర్చి చెప్పేశాడు రమణారావు.




TATA'S
501
NEW BLUE DETERGENT BAR
కొత్త
నీలం 501
డిటర్జెంట్ బార్
తెల్లదనానికి మొదటిది, ప్రకాశానికి మొదటిది
180 గ్రా. ధర
రూ.1.19
పన్నులు అదనం
మీరు కోరే లక్షణాలన్నీ ఉన్నాయి:
• డిటర్జెంట్ కావడం వల్ల అధికంగా ఉతికే శక్తి.
• బార్ కావడం వల్ల అధికంగా పొదుపు.
• ప్రత్యేక రీతిలో గట్టిగా తయారు చేయబడినందువల్ల తొందరగా అరిగిపోదు, ముద్ద కాదు.
• తెల్ల బట్టలైనా, రంగు బట్టలైనా ఉతికేందుకు సరిగ్గా తగినట్టిది.
• పట్టుకోవడానికి అనువుగా ఉంటుంది.
మరొక 501 విజేత!
(ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్
(CAST-3-223 TEL)

మాటలురాని మనిషి

"అదేంటోయ్, చెట్టంత మేనమామ నే నుండగా, నాకో కూతురుండగా..." అంటుండగానే.

"అది అంతేలెండి, యిక నే వస్తా" నంటూ, ఆయన ముందు నుంచి లేచి, బయట పడ్డాడు రమణారావు.

ఆ తర్వాత, ఆదివారాలు మామ యింటి భోజనం వుండదేమో అనుకున్నాడు గానీ, రామకృష్ణగారు భోళా మనిషి కావటం మూలాన అలవాటు తప్పకుండా మేనల్లుణ్ణి ఆదివారాలు పిలిచేవాడు.

ఆఖరికి, "ఏమోయ్, రమణారావ్, మా కల్యాణికి సంబంధం కుదిరిందోయ్. నీవు మంచి ఛాన్సు మిస్ చేశావు షో" అంటూ నవ్వారు.

"చాలా సంతోషమండీ" అంటూ తన నిజమైన సంతోషాన్ని వ్యక్తం చేశాడు రమణారావు.

రామకృష్ణగారి నిష్కల్మషమైన మన స్తత్వానికి అయనమీద వో రకమైన మర్యాద ఏర్పడింది రమణారావుకి. అందుకే వాళ్ళిద్దరి స్నేహమూ విడిపోలేదు.

* * *

మయసభలా అలంకరించివున్న శోభనం గదిలో, ఏదో మాయ జరుగుతుందాఅన్నట్టు కూర్చున్నాడు ప్రభాకర్.

కల్యాణిని లోపలికి నెట్టి, తలుపు మూశారు, అతను ఆ సంగతి గ్రహించాడు కానీ, ఏమీ ఎరుగనట్టు కూర్చున్నాడు.

కల్యాణికి అర్థమైంది పొద్దున్న తన తండ్రి మాటలు, ఇంకా యితని బుర్రలో పనిచేస్తూంది. లేకపోతే, తనని ప్రేమగా చేరదీసుకొనేవాడే! "ఈ నాన్న యెప్పుడూ యింతే" అనుకుంది. లోలోన తండ్రిని విసుక్కుంటూ.

పాలగ్లాసు అందుకుని అతని దగ్గరకు వచ్చింది. "నాకొద్దు" అన్నాడు ముభావంగా.

ఇక యీ బుర్రలోకి చొరబడ్డ చెద పురుగుని తనే హతమార్చాలన్న నిశ్చయాని కొచ్చింది.

"ఎందుకలా వున్నారు?" అందిలాలనగా.

ఆమె వంక ఒకసారి చూసి, చూపు మరల్చాడు ప్రభాకర్.

"నేనంటే యిష్టంలేదా!" అని అడుగు

మాటలురాని మనిషి

దామనుకుందిగానీ, అతనిలో లేని భావాన్ని కలుగజేసి నట్టౌతుండేమోనని, ప్రశ్న మార్చేసింది.

''వంట్లో బాగుండలేదా!''

''ఆదేం లేదు. బాగానే వున్నాను'' అన్నాడు.

ఏదో, ఓ జవాబు యిస్తున్నందుకు సంతోషించింది కల్యాణి.

''మరైతే, మాట్లాడకుండా వున్నారు —?''

కల్యాణి అలా అడుగుతుంటె, యిక మాట్లాడాలనుకున్నాడు ప్రభాకర్.

'మనసులో వున్నదే అడిగేస్తే పోలే' అని కూడ అనుకున్నాడు.

అందుకే, యిలా అడిగాడు.

''కల్యాణీ, ప్రొద్దున మీ నాన్న చూపెట్టిన రమణ్రావుని, నీవు ప్రేమించావా? అతనితో నీ పెళ్లి కాస్తలో తప్పిపోయిందన్నారు. అదెందువల్ల? వాళ్ళ తల్లితండ్రులంగీకరించలేదా? దానికి నీవు బాధపడుతున్నావా?''

అలా అడిగేస్తుంటె అతనికి బరువు తగ్గుతున్నట్టుందికానీ, యిప్పుడా బరువు కల్యాణి మనసుకి తగిలింది.

కాస్త ధైర్యం వున్న పిల్ల కాబట్టి క్షణంలో సర్దుకుని తాను అంతా వివరించగలిగింది.

''నా మాట మీద నమ్మకముంచి మీరు వినాలి. లేకపోతే, మీకన్నీ అబద్ధంగానే తోస్తాయి. అతను మా నాన్న బలవంతంమీద వచ్చేవాడు మా యింటికి. వచ్చినా, అతి మర్యాదగా మెసలుకునేవాడు. ఆ మనిషి మంచితనాన్ని యిష్టించి అతనితో ఎప్పుడో ఒకటి, అరా మాట్లాడేదాన్నిగానీ, అంతకుమించి నా మనసులోగానీ, అతని మనసులోగానీ మరే భావమూ ఏర్పడలేదు. ఆడపిల్ల తండ్రిగా మా నాన్న అనుకునుండవచ్చు, రమణ్రావుని తన యింటల్లుడుగా చేసుకోవాలని. అందులో తప్పేముంది చెప్పండి! కానీ, ఆయనకు తెలియందల్లా లౌక్యం. కొన్ని సంఘటనలు, జరిగిన నిజాలే అయినా, అవి బయటికి మాట్లాడుకోనివిగా వుంటాయి. పరిస్థితులనుబట్టి, మాటల చతురతను కనబరిచే నైపుణ్యం మా నాన్నగార్కి లేదు. ఎంత చెప్పినా, నేనూ, మా అమ్మా ఎంత నేర్పినా ఆయన తత్వం మారటం లేదు. ఆయనను బాగా తెలిసినవారు ఆయన మాటకి నవ్వేసి వూరుకుంటారు. కానీ, క్రొత్తవాళ్ళతోనే యిలాంటి చిక్కులు వస్తుంటాయి. కొన్నాళ్ళయితే, మీకూ తెలుస్తుంది ఆయన తత్వం. ఇదీ అసలు సంగతి, నన్ను నమ్మండి.''

ఇలాంటి సంఘటన సంభవించినందుకు కల్యాణి నిజంగానే కొంత బాధ పడింది.

ప్రభాకర్ మెదడుకి మేత పడింది. కల్యాణి మాటల్లో అసత్యాలున్నట్లు లేవు. ఆ మాటకొస్తే పెళ్ళికి ముందర ఆడపిల్లకి ఎంత మందినో చూసి, ఆఖరికి ఒకటి కుదురుస్తారు. ఇందులో తప్పేముంది? ఈ మాట తనకు ముందు స్ఫురించక పోవటం, తన తొందరపాటే! ప్రభాకర్ కళ్ళముందున్న మబ్బు తొలగి, చంద్రబింబం లాంటి కల్యాణి కనిపించింది. ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

* * *

రమణ్రావుకి విమల ప్రవర్తన ఏమీ నచ్చలేదు. కల్యాణి పెళ్ళికి వెళ్లి వచ్చిన దగ్గరనుంచి, ఆమె రమణ్రావుతో చాల విసురుగా ప్రవర్తిస్తోంది.

గమనిస్తూనే వున్నాడు అతను. చూచీ చూడనట్టు వుంటే అదే సర్దుకుంటుందనుకున్నాడు.

కానీ, విమలలో మార్పు రాలేదు..మాట మాటకీ భర్తని దెప్పటం మొదలెట్టింది. ఇదివరకులా కాకుండా, ముభావంగా వుండటం మొదలెట్టింది.

''ఎందుకలా వున్నావు?'' అన్నాడు ఒకనాడు.

అప్పుడు తలనొప్పి, కడుపునొప్పి — యిలాంటి సాకులు వుండనే వున్నాయి.

ఇంట్లో వున్నది యిద్దరు. ఆయిద్దరూ యిలా యెడ మొహం, పెడ మొహంగా వుండటం రమణ్రావుకి చాల కంటకంగా వుంది. విమల ముభావత అతను సహించలేక పోతున్నాడు. అతనికి చిరాకు మొదలైంది.

''ఇప్పుడేం కొంప మునిగిందని అలా వున్నావ్?'' అన్నాడు కోపంగా.

అతనా ధోరణిలో అడిగేసరికి, విమల మనసులోని భ్రమకు మరింత ప్రాణం పోసి

ట్టేంది. ఆమెకు వుడుకుమోత్తనం ఎక్కువై, మాట రాలేదు.

"మాట్లాడవేం విమలా."

"నేను మాట్లాడితే ఎంత, మాట్లాడకుంటె ఎంత! మీ కెవరు కావాలో వెళ్లి వాళ్లతో మాట్లాడుకోండి" విమల మనసులో అక్కసు యిక దాచుకోలేక, బయట పడ సాగింది.

"అంటె, ఏమిటి నీ వుద్దేశ్యం?" ఆశ్చర్యపోయాడు రమణారావు. అతనికి మరో ప్రక్క కోపంగా కూడా వుంది.

"వెళ్ళండి, వెళ్లి మీ మామయ్యగారమ్మాయితో మనసు విప్పి మాట్లాడుకోండి. తనువులు వేరైనా, మన మనసులు మాత్రం ఒకటే అని విన్నవించుకోండి. నేనిలాగే నిట్టూర్పుతో మిగిలిన జీవితం గడిపేస్తాను."

ఏదో పిచ్చి ఆవేశం, దుఃఖం తన్నావరించినదై, మాటలు ఎలా వస్తున్నాయో కూడ తెలియటంలేదు విమలకి. వో ప్రక్క చిన్న పిల్లలా కళ్ళు తుడుచుకుంటూంది.

రమణారావుకి అసలు సంగతి అర్థమైంది విమల తన్ను యింత అపార్థం చేసుకోవటం, అతనికేమాత్రమూ నచ్చలేదు. "ఆడబుద్ధి పోనిచ్చుకుంది కాదు" అనుకున్నాడు. (మరి, ఆడవాళ్ళకి మగబుద్ధులెలా వస్తాయి!)

"నిన్నటి దినం, వాళ్లిద్దరూ బజారు వెళ్ళారు అక్కడ కల్యాణి వాళ్ళ నాన్నతో కనిపించింది. అప్పుడు పరస్పరం పలకరించుకున్నారు. కల్యాణి బాగ తెలిసున్న మనిషి కాబట్టి, ఏదో పలకరించకపోతే బాగుండదని, "మీ శ్రీవారు ఎప్పుడు వస్తారు?" అని అడిగాడు నవ్వుతూ.

అతనడిగిన దానికి సమాధానం చెబుతూ, కల్యాణి ఫ్రీగా మాట్లాడింది.

అసలే అనుమానంతో వున్న విమలకు, యిదోక ఆధారంలా దొరికింది.

ఆ మాటకొస్తే, కల్యాణి విమలని కూడ ఏదో మాట్లాడించింది. ఇష్టంలేకట్టు, క్లుప్తంగా సమాధానం యిచ్చి, ముఖం తిప్పుకుంది.

కల్యాణి తాను కొన్నవి చూపెట్టి, "బాగున్నాయా?" అని అడిగింది రమణారావుని.

"నీవు కొన్నవి రమణారావు బాగోలేదని అంటాడా తల్లీ" అన్నారు రామకృష్ణగారు.

"ఫస్ట్‌క్లాస్" అన్నాడు రమణారావు, సహజ ధోరణిలో విమలకు యివన్నీ చూస్తూ, వింటూ అక్కడ నించోబుద్ధి కావటంలేదు.

ఆమె మనసు క్షణక్షణానికీ వో భూతమౌతూంది. మాటలు జోరుకి మిగిలిన ముగ్గురూ హాయిగా నవ్వుకోగలిగారు కానీ, విమల నవ్వలేకపోయింది.

"మా అల్లుడు ఎల్లుండి వస్తాడోయ్. తర్వాత నాల్గు రోజులకి, కల్యాణి వాళ్ల ఆయనతో వెళిపోతుంది" అన్నారు రామకృష్ణగారు.

"అయితే, మీ యిద్దరూ మా యింటికి డిన్నర్‌కి రావాలి కల్యాణీ. చెప్పు మీ ఆయనతో. నేను వస్తా కనిపిస్తాలే" అనేశాడు రమణారావు.

"ఇప్పుడు వీళ్లనెందుకు భోజనానికి పిలవాలి" అనుకుంది విమల.

ఆ తర్వాత ఎవరిళ్లకు వాళ్ళు వచ్చేశారు

అప్పటినుంచే విమల మరీ తీవ్రంగా వుంటూంది. ఇదే కారణం అనుకున్నాడు రమణారావు.

"విమలా, నువ్వు నన్నిలా అర్థం చేసుకోవటం నా దురదృష్టం" అని మాత్రం చెప్పి, అక్కడినుంచి వెళ్లిపోయాడు రమణారావు.

కానీ, విమల స్థానంలో వున్నవారికి, భర్తతో యిలాంటి పరిస్థితులెదురైతే, తప్పకుండా మనసు అల్లకల్లోలమౌతూందేమో. దురదృష్టవశాత్తూ పుట్టిన యీ ఆలోచనలకు స్వస్తి చెప్పాలనుకున్నా, రామకృష్ణగారిలాంటివారి అసహజపు మాటలు, అగ్నికి ఆజ్యం పోసినట్టు పనిచేస్తాయి. భార్య మనసులోని యీ ఆరాటాన్ని తెలుసుకున్న రమణారావుకూడ, కల్యాణితో యింక కొంత "రిజర్వ్‌డ్"గా వుండక తప్పదేమో! కానీ మానవ హక్కులు ఒకర్ని ఒకరు శాసించేవికావు. ఎవరి స్వేచ్ఛ వారికుంటుంటారు.

అలా అయితే యిలాంటి చిక్కులు ఎలా వీడుతాయో! దైవానుగ్రహం!

ఇష్టం లేకపోయినా, ఆ రోజు అతిథి సత్కారం బాగానే జరిపింది విమల.


పిలవకుండానే రామకృష్ణగారు కూడా వచ్చేశారు. అదేమంటె. "మా అల్లుడింటికి నేను రావాలనుకున్నప్పుడు రావచ్చులే" అనేస్తారు.

"అంతే మావయ్యా" అంటాడు మొహమాటానికైనా రమణారావు కూడా.

భోజనాలయ్యాక, "మీరు వెళ్లండ్రా, నేను కాసేపుండి వస్తాను" అని, కూతుర్ని అల్లుణ్ణి పంపించేసి, ఆయన ఆగిపోయారు.

"ఎందుకో" అనుకున్నారు రమణారావు దంపతులు.

"అమ్మాయ్, యిలా వచ్చి కూర్చో, నీతో ఒకటి చెప్పాలి" అన్నారాయన విమలని చూస్తూ.



మాటలురాని మనిషి

జంకుతూ వచ్చి కూర్చుంది విమల. రమణారావూ అక్కడే వున్నాడు

"చూడమ్మాయ్, మా కల్యాణిమొగుడు లేడూ, నాకు నిజంగా అల్లుడేనమ్మా ఆ రోజు ఏదో సరదాగా అన్నానా పెళ్ళిలో, "మా కల్యాణికి (రమణారావుకి) నీ మొగుడికీ పెళ్ళి కావల్సింది" అని, దాంతో అమ్మాయితో మాట్లాడ్డం మానేశాడుట– ఆ మొదటిరాత్రి ఉట్టి మూర్ఖుడు. అంత మాత్రానికే అలా గీర్వాణం చూపాలా. అమ్మాయి ఎంతో కష్టం మీద అతని మనసు మార్చిందిట మర్నాడు తల్లీ కూతుళ్ళు కలసి, నన్ను దులిపేశారనుకో. నోరుమూసు క్కూర్చున్నాను ఇందులో నా తప్పేమైనా వుందా చెప్పుతల్లీ, వాళ్ళబుర్ర తిరుగుడు గాకపోతే."

ఆ మాటలు వింటున్న విమలకు, తానెటో గాలిలోకి ఎగురుతున్నట్లుగా అనిపించింది ముసలాయన తెలియక చేసినా, మొత్తానికి తనకు 'బ్రైన్ వాష్" కూడా చేసినట్లున్నాడు.

సిగ్గుగా రమణారావు వంక చూసింది.

అతను విమలలో వస్తున్న మార్పుని చూసి, ఎంతో బరువు దిగినవాడిలా కనిపించాడు

చిరునవ్వు నవ్వుతున్న భర్త మొహం నిష్కల్మషంగా కనిపించింది విమలకు.

కళ్లలో క్షమించమని అభ్యర్ధన !

"ఏమ్మా నువ్వేమంటావ్. తప్పు నాదేనా" అని అడిగారు ముసలాయన.

"అబ్బే లేదండి, తప్పంతా వాళ్లదే" అంది అప్రయత్నంగా.

"మా తల్లికదే, నువ్వన్నా నా పక్కమున్నావు ఇక నేను వస్తానమ్మా, యిది నీకు చెప్పాలనిపించింది. చెప్పేదాక మనసాగలేదనుకో అందుకే మావాడు పిలవకపోయినా, వచ్చేశాను" అంటూ లేచారు.

"ఫరవాలేదులెండి" అంది ప్రసన్నంగా విమల

"ఇక మామధ్యనుంచి నువ్వు తప్పుకుంటే మంచిది మామయ్యా" అని మనసులో అనుకుంటూ. "జాగ్రత్తగా వెళ్ళు మామయ్యా" అంటూ, ఆయన్ని సాగనంపి, లోపలకి వచ్చాడు రమణారావు.

మాయమయ్యే నాణెం

ఇంద్రజాల ప్రదర్శనల విషయంలో కొన్ని కొన్ని సందర్భాలలో కొన్నికొన్ని ప్రక్రియలని అవసరాన్ని బట్టి ఒకటి కంటే ఎక్కువసార్లు చాకచక్యంతో ప్రదర్శించ గలిగితే ఎంతో లాభదాయకం కూడా.

ఆరోజు ఆదివారం. ఆ తర్వాతరోజుకూడా ఏదో పండుగ సెలవు కలిసిరావడం వల్ల, రెండు రోజులు అట్లా మాఅన్నగార్ని చూచి వద్దామని గుంటూరు ప్రయాణ మై టిక్కెట్టు తీసుకుని క్రిష్నాఎక్స్‌ప్రెస్ ఎక్కి ప్రయాణం సాగించాను.

తెచ్చుకున్న నవల కాస్తా కాజీపేట స్టేషన్ వచ్చేటప్పటికి పూర్తయి పోయింది. కాసేపటికి మా రైలు కాజీపేట స్టేషన్‌లో ఆగింది.

ఇంతలో నా స్నేహితుడొకడు తనతో బాటు పాతికమంది స్నేహితుల పటాలంతో మా కంపార్టుమెంటులోకి ఎక్కాడు. అందరూ వాళ్ళవాళ్ళ సీటు చూచుకుని సర్దుకు కూర్చున్నారు. రైలు తిరిగి బయలుదేరింది.

కాసేపు మేమిద్దరం కబుర్లు చెప్పుకున్నాక, నా స్నేహితుడు మిగిలిన స్నేహితుల నుద్దేశ్యించి "యీయనెవరో తెలుసా? ఆంధ్ర సచిత్ర వారపత్రికలో 'మాయాజాలం మతికట్టు' వ్రాస్తున్న భావరాజు కామేష్ యీయనే" అంటూ అందరికి ఏకంగా పరిచయం చేశాడు.

తక్షణం షేక్ హేండ్ పేరు చెప్పి అందరూ నాచేయి పిండిచేసి ఒదిలిపెట్టారు.

ఆ వెంటనే అంతా కలిసి ఏక కంఠంతో అప్పటికప్పుడు ప్రత్యక్షంగా ఏదో ఒక మాజిక్‌చేసి చూపెట్టాలని పీకేశారు.

అట్లా అందరూ బ్రతిమాలడం అయ్యాక, అందర్ని ఉద్దేశించి, "మై డియర్ ఫ్రెండ్స్ నేను తప్పకుండా ఒక మాజిక్ చేసి చూపిస్తాను. కాని ఒక్క షరతు !? యీ మాజిక్‌లో మీరుకూడా ఉత్సాహంగా పాల్గొనాలి." అంటూ ఒక చేతి రుమాలు పరిచి, రుమాలు మధ్యలో ఒక రూపాయి కాసు గానీ లేదా అర్ధరూపాయి కాసుగానీ (అంతకంటే తక్కువైతే నాకు కిట్టుబాటు కాదు మరి) వుంచమని, దానిని క్షణంలో మాయం చేస్తాననీ, నాణెం మాయమవుతున్నప్పుడునన్ను పట్టుకుంటే10రూపాయలు

మాయాజాలం మతికట్టు


యిస్తానని, లేకపోతే మీ నాణెం పోయినట్లే నని ఛాలెంజి చేశాను అందరూసరే అన్నారు.

ఇంతలో ఒకరు రూపాయి కాసుని రుమాలు మధ్యలో వుంచారు. వెంటనే నేను రుమాలుని 1,2,3 చిత్రాలలో చూపిన విధంగా మడిచి 4వ చిత్రంలో చూపిన విధంగా రుమాలు రెండు కొనలను పట్టుకుని "హూత్" అంటూ రుమాలుని దులిపాను అంతే! ఇంకేముంది!! ఆశ్చర్యం!!! రూపాయికాసు మాయం !

ఇదంతా చూస్తున్న కుర్రకారంతా ఆశ్చర్యంతో 'మళ్ళీచెయ్యండి ప్లీజ్ మళ్ళీ చెయ్యండి' అంటూ ఒకే బ్రతిమాలడం మొదలెట్టారు.

అట్లా ప్రతిసారీ ఒక్కొక్కళ్ళ నాణాన్ని మాయం చేస్తూ, మొత్తానికి నా హైద్రాబాదు—గుంటూరు రైలు చార్జీలు రికవరు అయ్యేవరకు మాయం చేస్తూ, ఫైనల్‌గా రుమాలుతో నైస్‌గా మొహం తుడుచుకుని ఏమి ఎరగనట్టు మొహం పెట్టి రుమాలుని పాంటు జేబులో కూరాను.

నేను 4వ చిత్రంలో చూపిన విధంగా ప్రతిసారీ రుమాలు కార్నర్‌లో వున్న చిన్న గ్రీజు ముద్దకి నాణాన్ని నొక్కివుంచి, అన్ని సార్లు అంతమంది యిచ్చిన నాణేలను అట్లాగే మాయం చెయ్యగలిగానని వాళ్ళకి తెలిసివుంటే వాళ్ళంతా తక్షణం మెజీషియన్లుగా మారి నాపని పట్టుండేవాళ్ళు



గమనిక :- ఈ ప్రక్రియ మీరు మాత్రం చెయ్యదలచుకుంటే 2,3 సార్లు చేశాక ఆపివేయడం ఆనందదాయకం.

— భావరాజు కామేష్.

ఫాలాక్షుని డైరీ

రక్తవ్యాపారం!

రక్తాన్ని అమ్మడంగాని, కొనడంగాని చేసే ఒకేఒక దేశం మన పవిత్ర భారతదేశమట. ప్రపంచంలో ఏ దేశంలో కూడా ఎవ్వరూ రక్తాన్ని అమ్మనే అమ్మరట. అమ్మేవారేలేనపుడు కొనేవారెలా వుంటారు. అన్ని దేశాలలోనూ ఒక ప్రాణాన్ని కాపాడ్డం కోసం వుపయోగపడే యీ రక్తం దానంగావేయిస్తారట.

బాంబుల్ని పసిగట్టే కుక్కలు!

విమానాల్లో బాంబులుంటున్నాయన్న వార్తలు రావడం, విమానాలు సోధచేయడం, దొరక్కపోవడం, దాంతో ప్రయాణీకుల నెక్కించిమా పోదామనడం వారి ప్రాణాలు టుప్పుటుప్పుమని యీ విమానంలోనే ఏ మూర్ఖుడైనా ఆ బాంబు నిజంగానే వుందేమో అనుకోడం, దాంతో బాబ్బాబీవిమాన ప్రయాణాలొద్దనుకోడం యిప్పుడు యావత్ప్రపంచంలోనూ రివాజుగా జరుగుతోంది. ఈ బాధలు పడలేక, వెతకలేక యీ పని కూడా కుక్కలకే ఒప్పచెప్పారట. బాంబు వాసనలు పసికట్టడం కుక్కలకు నేర్పివదిలేస్తే అవి విమానం వెతికి బాంబున్న చోటు పసికట్టి బౌయ్యిఫోయ్ లాడతాయుట —

నయవంచకుడు!

మద్రాసులో శంగని అనేఆతని అక్కగారు 40 ఏళ్ల అమరావతి అనేఆమె పెళ్లి అవక, తమతమ్ముని యింట్లోనే ఆతనికి, అతని భార్య అలిమేలుకు సహాయంగా వుంటోందట. ఆమెకు 90 సొమ్ముల బంగారు నగలున్నాయట. అప్పుడప్పుడు గుండె నొప్పి వస్తుంటుందట. దీనివల్ల పక్కింటాయన కోదండరావు ఆమెను స్వామ్నీ ఆసుపత్రిలో చేర్చాడట. ఓ వారమయ్యాక ఆమెకు ఆపరేషను చేస్తానని డాక్టరు చెప్పాడట. ఆపరేషను నాడు కోదండరావు అమరావతి తన నగలూ, నగదూ ఆసుపత్రికితెమ్మన మందని అలమేలుతో చెప్తే, ఆమె ఆ నగలూ, ఓ రెండువేలు నగదూ సంచిలో వేసుకుని ఆతనిలో ఆసుపత్రి వెళ్లిందట. ఆసుపత్రిలో ఆమెను విజిటర్లు కూర్చునే బల్లమీద కూర్చోపెట్టి ఆడవారి రూములో లోపలకు రారాదని, ఆ నగల సంచీ తానే తీసుకుని మీ ఒదినకి చూపించి తెచ్చిస్తానని చెప్పి అంతర్ధానమైపోయాడట. బయట కూర్చున్న అలిమేలు ఎంత సేపటికీ అతను రాక పోయేసరికి, వాకబు చేసి తన ఒదినగారి బెడ్‌కు వెళ్లి జరిగినదంతా చెప్పేసరికి అమరావతి ఈ విషయం విని టక్కున గుండె ఆగి, మరణించిదట.

సినిమాక్యూలో గుండెనెప్పి!

ధారమంగళం అనే వూరిలో 30 ఏళ్ల శద్దైయ్యప్ప అనేఆయన, ఆయన భార్య ఓ సినిమా చూడడానికి థియేటరుకు వెళ్లారట. క్యూలో నించున్న శాద్దైయ్యప్పకు ఆ తొక్కిడి వల్ల గుండె నొప్పి వచ్చి బాబోయ్ గుండెనొప్పి అనో గావుకేకవేసి, విరుచుకు పడిపోయాడట. కింద పడ్డ ఆయన్ని సాయం పట్టి పక్కనున్న హొటల్లో పడుకోబెట్టి, వైద్య సహాయానికి ఏర్పాట్లు చేసే లోగానే ఆయన చనిపోయాడట. శద్దైయ్యప్ప ఓ స్కూలు టీచరుట.

లాయర్‌గారి అఘాయిత్యం!

సేలానికి చెందిన సంతానం అనే లాయరుగారు అతని జూనియరు కణ్ణను, సంతానం మామగారు ముగ్గురూ కలిసి ఓ లారీలో పదిహేను మైళ్ళ దూరంలో వున్న తివట్టిపట్టి అనేవూరుకు వెళ్లి, ఓ యింటి ముందు లారీ ఆపి, ఆ యింటి తలుపు తట్టారట. ఇంటాయన పళనియప్ప తలుపుతీసేసరికి షెడేల్‌మనాయన తల మీద మోది, అంతలో ఆగక స్పృహ తప్పేవరకూ తన్ని ఆతన్ని లారీలో పడేసి, ఆ యింట్లో వున్న నగా, నట్రా, నగదూ గిన్నెలూ అంతా ఏరి లారీలో పడేసి, అదీ చాలనట్టు ధాన్యం, కందులు, మినుములు మూటలూ కూడా లారీలో ఎక్కించుకు వెళ్లిపోయారట. చూసరులంతా తేరుకొని, యిది దారుణమని, సైకిళ్లను కొని ఆ లారీని వెంటాడారట. దైవికంగా రైల్వే గేటు వేసి వున్నందున వేరేగతి లేక ఆగిన లారీమీద విజృంభించి వారిని పట్టి పోలీసులకు వప్పగించారట పోలీసులేం చేశారు. విచారించుతారిహ.

ఆ యింటాయన పళనియప్ప తన కూతురు పెళ్లికి ఆ ధాన్యాలు, పప్పులూ, నగలు, నగదూ కూడపెట్టాడట. ఇంతకీ ఆ లాయరుగారి యీ అఘాయిత్యానికి కారణం మాత్రమింకా తెలియలేదట.

రైలుకట్ట ప్రక్కన గుర్తుతెలియని తల, మొండెం?


ఆత్తూరు రైల్వేస్టేషను రైలు మార్గాన్ని తనిఖీ చేసే అధికారులు తను పనిలో వుండగా మధ్య మార్గంలో ఏదో వాసన వచ్చిందట. వాహనాన్ని ఆపి, దిగి చుట్టూ చూసేసరికి ఒక మానవ శిరస్సు, రెండు చేతులు ఓ పొద పక్కగా వున్నాయట. ఆ భాగాలు కుళ్లి భయంకరంగా వున్నాయట. ఆత్తూరు పోలీసులు చుట్టు పక్కల వెతగ్గా ఆ తలకు సంబంధించిన శరీరం ఓ రాళ్ళ గుట్ట కింద దొరికిందట. అది ఓ 25 ఏళ కుర్రాడి శవమని కనుగొని, అసలీ కుర్రవాడెవరు? ఎవరిచే, ఎందుకు, ఎప్పుడు, ఎలా హత్య చేయబడ్డాడనే ప్రశ్నలకు సమాధానాల కోసం పోలీసు వెతుకతున్నదట.


ఆదిలోనే ఘోర ప్రమాదం

కొత్త సంవత్సరారంభంనాడు బొంబాయినుండి దుబాయ్‌కి బయలుదేరిన ఎయిర్ ఇండియావిమానం జామ్మని ఆకాశంలోకి వెళ్లిన వెంటనే టొప్పున పేలి నడి సముద్రంలో పడి మునిగిపోయిందట. ఆ విమానంలోని 213 మంది ప్రయాణికులలో ఒక్కరు కూడా మిగలలేదట. అంతా చనిపోయారట. ఆ శవాలను నడి సముద్రంలో వెతుకుతున్నారట.

గృహ నిర్బంధంలో టిటో సతీమణి!

యుగోస్లేవియా ప్రెసిడెంటు మార్షల్ టిటో భార్య రాజకీయాలలో చాలా ఎక్కువ జోక్యం కలుగజేసుకుంటున్నందువల్ల యిహ వేరే గత్యంతరం లేక ఆవిడ నాయన హౌస్ అరెస్టులో వుంచారట. అనగా ఆవిడ వున్న యింటి చుట్టూ కాపలా పెట్టి ఆవిడ బయటికి రాడాన్ని స్వేచ్ఛగా రాజకీయ, యితర విషయాలలో జోక్యం కలుగజేసుకోడాన్ని ఆపేయడమన్నమాట. అన్నమాటే! ●





పైచేయి భక్తునిదే!


"పుత్రాదిచ్ఛేత్ పరాజయం" అని సూక్తి ఉన్నది. తండ్రి కుమారునికి ఓడి పోవాలని అర్థం. అంటే–కొడుకు తండ్రిని మించిన వాడు కావాలి. అప్పుడే తండ్రికి తృప్తి, సంతోషమున్నూ.

భగవంతుని విషయంలోనూ అంతే. భక్తులే అతనికి పుత్రులు. ఒకప్పుడు భక్తుల శక్తిముందు భగవంతుని శక్తి కూడా తీసికట్టవుతుంది. అతడు భక్తుడికి లొంగిపోతాడు.

ఒక వూళ్ళో రామశాస్త్రి అనే మంత్రవేత్త ఉండేవాడు. ఆయన కోదండరాముని భక్తుడు కూడా. ఆ మంత్రాన్ని ఉపదేశం పొంది మంత్రసిద్ధి పొందాడు. తీవ్రంగా జపంచేస్తే ఆ కోదండరాముడు ప్రత్యక్షమై కోరిన పనిని నెరవేరుస్తాడు. తన మంత్రశక్తికి అడ్డులేదని ధీమా అతనికి ఉన్నది. ఆవూళ్ళోనే మరొకాయన సోమనాథశాస్త్రి ఉండేవాడు. ఆయన సాధు స్వభావుడు. ఎవరి జోలి అక్కర్లేదు. హనుమద్భక్తుడు హనుమన్మంత్రాన్ని మాత్రం ఉపదేశం పొంది దానిని జపిస్తూ ఉండేవాడు.


గ్రామాల్లో రెండు పార్టీలు ఉండడం పరిపాటి. ఒకప్పుడు ఆ పార్టీల నాయకులు కోర్టుకు ఎక్కవలసి వచ్చింది. ఒక పార్టీ పక్షాన రామశాస్త్రి తప్పుడు సాక్ష్యం యివ్వగా సోమనాథ శాస్త్రి మరొక పక్షాన–ఆమంత్రవేత్తకు విరుద్ధంగా సాక్ష్యం ఇయ్యవలసి వచ్చింది. ఇది కారణంగా రామశాస్త్రి అతని పైని పగబూని తన మంత్ర శక్తివల్ల హతమార్చాలని పూనుకున్నాడు. ఒకనాడు అతడు ఉపవ్యసించి, ఆ రాత్రి నిష్ఠతో కోదండరామ మంత్రాన్ని జపిస్తూ, తన విరోధిపై ప్రయోగం చేశాడు. ఈవిషయం ఎలాగో తెలిసి సోమనాథశాస్త్రి ఒక గుడిలోకి పోయి హనుమత్సన్నిధిని కూర్చుండి తన మంత్రాన్ని జపించ సాగాడు. అర్ధరాత్రి సమయంలో శ్రీరాముడు కోదండాన్ని ధరించి సోమనాథుణ్ణి చంపడానికి లోపలికి వస్తూ ఉండగా, ద్వారం దగ్గర హనుమంతుడు అడ్డుకున్నాడు. ఇద్దరికీ వాదవివాదాలు జరిగాయి. తప్పులేని తన భక్తుణ్ణి చంపడానికి రావడం తగదని హనుమ వాదన. ఒకవేళ చంపదలిస్తే, తన్నుచంపి, ఆపైనే లోపల అడుగు పెట్టాలన్నాడు. శ్రీరాముడు విభ్రాంతుడై తన తప్పు తెలుసుకుని వెనక్కి పోయాడు. అతని దెబ్బ రామశాస్త్రికే తగిలింది.

భక్తుని బలంముందు భగవంతుడి బలం పని చెయ్యలేక పోయింది.



వనితలకు మనవి

కొత్తరకం వంటలు
క్లుప్తంగా వ్రాసి పంపితే
త్వరగా పరిశీలించ వీలు —సం.



అవీ——ఇవీ——అన్నీ

1976 కళింగ బహుమతి ప్రదానం

సోవియట్ శాస్త్రవేత్త ఎ ఐ ఒపారిన్‌కు 1976 సంవత్సరానికి కళింగ బహుమతి లభించింది. ఆయన యీ బహుమతిని బ్రిటన్‌కు చెందిన సర్ జార్జి పోర్టర్‌తో పంచుకున్నారు. జనవరి 16న విజ్ఞాన భవన్‌లో జరిగిన ఒక సభలో భారత ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ యీ బహుమతిని సోవియట్ శాస్త్రవేత్తకు అందజేశారు

ఎ.ఐ. ఒపారిన్ తరఫున భారత దేశంలోని సోవియట్ రాయబార కార్యాలయ దౌత్య వ్యవహర్త డా. ఎస్. ఎస్ ఓర్లోవ్ యీ బహుమతిని స్వీకరించారు.

అలెగ్జాండర్ ఇవానోవిచ్ ఒపారిన్ ఉగ్లిచ్ నగరంలో 1894 మార్చి 2వ తేదీన జన్మించారు. ఆయన జీవ రసాయన శాస్త్రవేత్త. భూమిపై జీవరాసి పుట్టుకకు సంబంధించిన సిద్ధాంతాన్ని ఆయన సశాస్త్రీయంగా రచించారు

పాపికొండలు

డా జి. వి. కృష్ణారావు రాసిన పాపి కొండలు నవల 376 పేజీలు— గట్టి అట్ట. వెల 16 రూపాయలు. ప్రచురణకర్తలు ఆదర్శ గ్రంథ మండలి వారు ప్రతులకు ఆదర్శ గ్రంథమండలి ఏలూరు రోడ్డు విజయవాడ—2 కి వ్రాయవచ్చును.

కళింగదేవ

జి ఆర్. శర్మ రచించిన సచిత్ర రచనా సంపుటి— 3 కళింగదేవ మా కార్యాలయం చేరింది. ఇందులో చక్కని 115 ఛాయాచిత్రాలు వాటి వివరణ వున్నది. సులభ శైలిలో చరిత్రాత్మక పరిశోధనా దృక్పథంతో వ్రాసిన వ్యాసాలు 202 పుటలు వెల 30 రూపాయలు పోస్టులో 33 రూపాయలు. ప్రతులకి శర్మాస్ పబ్లిషర్స్ తాడేపల్లిగూడెం.

రేఖాంజలి

చిత్ర రచనా సంపుటి 1వ భాగం ఇందులో ప్రముఖ చిత్రకారుడు శ్రీ వెల్లటూరి పూర్ణానంద శర్మ గీసిన 65 రేఖాచిత్రాలు, భారతీయ చిత్రకళ, చిత్రకారుల గురించి వ్రాసిన 15 వ్యాసాలు ఉన్నాయి. 126 పేజీలు గల ఈ సంచిక వెల పది రూపాయలు. ప్రతులకు నవరంగ్ చిత్రకళానికేతన్ [రిజిష్టర్డ్] వెల్లటూరు 522257, గుంటూరు జిల్లాకు వ్రాయాలి

పల్నాటి వీరులు

ఏ. కె. ప్రసాద్ వ్రాసిన నాటకం— 118 పుటలు ప్రదర్శనయోగ్యమైన చరిత్రాత్మక నాటకం— వెల రు. 5 లు. ప్రతులకి ఆదర్శ గ్రంథ మండలి. విజయవాడ— 2.

రకరకాల జంతికలు

జంతికలు అనగానే మనము ఎప్పుడు చేసుకునేవి బియ్యం పిండితో చేసేవే అనుకొంటారు చాలామంది అయితే వాటిలో కూడా అనేక రకాలున్నాయి ఇవి చేయడం చాల తేలిక. ఖర్చుకూడ తక్కువే. వీటిని మురుకులని చక్రాలనికూడా అంటారు.

బంగాళదుంపలతో

కావలసిన వస్తువులు బియ్యం : ½ కేజి ; బంగాళదుంపలు : ¼ కెజి, నూనె: ½ కేజి; ఉప్పు; జిలకర్ర, అల్లం, వెల్లుల్లి (నూరింది) తగినంత :

తయారుచేయు విధానము :– బియ్యం ఒక గంట నానబెట్టి తరువాత రోటిలోవేసి దంచి జల్లెడతో జల్లించి బంగాళదుంపలను మెత్తగా ఉడికించి పొట్టు తీసి వేసి ఆ దుంపలను పిండిలో వేసి ముద్దగా కలపాలి (ఇంకను ముద్ద కాకపోతే కొద్దిగా నీరు వేసి కలుపుకోవాలి) అందులో జీలకర్ర, అల్లం, వెల్లుల్లి, ఉప్పు, కారం వేసి కలిపి జంతికలు పావులో లావుపాటి బిళ్ళను వేసి జంతికలు చేయాలి తినటానికి రుచిగా వుంటాయి.

సగ్గుబియ్యంతో

బియ్యపుపిండి ఎంత కొలతలో తీసుకుంటే అందులో సగం సగ్గుబియ్యం తీసుకోవాలి జంతికలు చేసుకునే ముందురోజు రాత్రి సగ్గుబియ్యం పుల్లని మజ్జిగలో నానబెట్టాలి అవి తెల్లవారుసరికి మెత్తగా నానాయి. అందులో బియ్యపు పిండి, ఉప్పు వేసి ముద్దగా కలుపుకొనాలి తరువాత పై చెప్పిన మాదిరిగనే జంతికలు చేసుకోవాలి.

పెసరపప్పుతో

ఒకగ్లాసు పెసరపప్పు తగినన్ని నీళ్లు పోసి మెత్తగా ఉడకబెట్టి దించి మెత్తగా పప్పు గుత్తితో మెదుపుకోవాలి తరువాత తగినంత ఉప్పు, వాము, నాల్గు టీస్పూన్లు నూనె, నాలుగు గ్లాసులు బియ్యపుపిండి వేసి బాగా కలపాలి ముద్దగా అవకపోతే కొంచెం నీళ్ళు



వంటలు

పోసి జంతికలు వెయ్యాలి దోరగా కాచిన తరువాత తీసి కొని తింటే కరకర లాడుతూ ఉంటాయి.

మినప పప్పుతో

ఒకపావు మినపప్పు కళాయిలో వేయించుకోవాలి, నాల్గుపావుల బియ్యాన్ని దోరగా వేయించి ఈ రెండు కలిపి మెత్తగా పిండి విసిరించుకోవాలి. ఆపిండిలో ఉప్పు, వాము, నువ్వులు, అల్లం, వెల్లుల్లి (నూరింది) కారం పొడి వేసి మెత్తగా కలుపుకోవాలి అందులో కొద్దిగా వెన్నగానీ మరగబెట్టిన నూనె గానీ వేస్తే జంతికలు నువ్వుల సువాసనలో చాలా రుచిగా వుంటాయి.

శెనగపప్పుతో

పచ్చిశెనగపప్పు ఒక పావుశేరు : బియ్యం రెండు పావుశేర్లు విడివిడిగా దోరగా వేయించి మెత్తగా విసురుకోవాలి ఆపిండిలో ఉప్పు, వాము, పసుపు, మిరియాలు వేసి జంతికల పిండిలా కలుపుకోవాలి జంతికల పావులో (ఒకే రంధ్రం వున్న) బిళ్ళను వేసి జంతికలు వత్తి దోరగా వేగిన తరువాత తీసుకొంటే తినటానికి చాల బావుంటాయి.

నువ్వులతో

నువ్వులు ఒకగ్లాసు : బియ్యం : రెండు గ్లాసులు : నువ్వులు వేయించి మెత్తగా దంచాలి బియ్యం పిండి పట్టించి అందులో ఉప్పు, కారం, జీలకర్ర వేసి సన్నగా జంతికలు వచ్చేలా వత్తి దోరగా కాల్చితీసుకోవాలి తింటే చాల రుచిగా వుంటాయి

పెరుగుతో

ఒకకిలో బియ్యం నానబెట్టి ఒక గంట తరువాత పిండి కొట్టించుకోవాలి ఈ పిండిలో ఉప్పు, జీలకర్ర కొంచెం నిమ్మరసం (లేదా నిమ్మఉప్పు) పెరుగు, కొద్దిగా నీరు పోసి కలిపి జంతికలు చెయ్యాలి. ఇవి తింటే పుల్ల పుల్లగా భలే రుచిగా వుంటాయి.

— *మానుపాటి గీతాంజలి*

దిగంబర నిరసన

బ్రిటిష్ దేశస్థుడైన మెక్ క్విన్ టాక్ పాకిస్తానులోని పెషావర్‌లో ఒక హోటల్‌లో మత్తు పానీయం పొందలేనందులకు ఉలా సంగా వుండలేక పోయాడు. వందలాది పెద్ద మనుష్యులు వున్న హోటల్ వచ్చిన బయలులో ఇతడు తన దుస్తులు పూర్తిగా పూడదీసి నాట్యం చేయడం మొదలు పెట్టాడు. పాకిస్తానులో మద్యనిషేధం వున్నదని, హోటల్ వారు ఆ కారణంగా అతనికి మద్యం ఇవ్వలేక పోయారని, దానికి నిరసనగా ఇతడు ఇలాచేస్తున్నాడని అక్కడకు వచ్చిన పోలీసులు తెలుసుకున్నారు.

సోవియట్ చదరంగ క్రీడాకారుల విజయాలు

సోవియట్ స్త్రీ,పురుష చదరంగ క్రీడాకారులు 1977 లో 69 అంతర్జాతీయ టోర్నమెంట్స్‌లోనూ, పోటీలలో నూ పాల్గొని 54 పోటీలను గెలిచారు. ఈ చదరంగం పోటీలు సోవియట్ యూనియన్‌లోనూ, విదేశాలలోనూ జరిగాయి గతసంవత్సరంలో సోవియట్ యూనియన్‌లో కొత్తగా 8 మంది అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్లు, 16 మంది అంతర్జాతీయ మాస్టర్లు, ఐదుగురు అంతర్జాతీయ రెఫరీలు తయారయ్యారు. ఈ సంవత్సరం కూడా అనేకమంది సోవియట్ మాస్టర్లు అంతర్జాతీయ పోటీలలో పాల్గొంటున్నారు. ప్రపంచ ఛాంపియన్ అనటోలీ కార్పోవ్ కూడా పోటీలలో పాల్గొంటున్నారు ఆయన మాజీ ప్రపంచ ఛాంపియన్ మైకేల్ తాల్‌తో కలిసి యుగోస్లావియాలో ఫిబ్రవరిలో జరిగే గ్రాండ్ మాస్టర్ల పోటీలో పాల్గొంటాడు ఈ సంవత్సరంలో ఏడు అంతర్జాతీయ పోటీలు ఏర్పాటైనాయి

ఉత్తరాలు

(5 వ పేజీ తరువాయి)

సంక్రాంతి

ఈ వారం లక్ష్మి ముఖచిత్రంతో వెలువడిన సంక్రాంతి సంచిక చూడ ముచ్చటగా నున్నది. కథలు రెండూ బాగున్నవి. పి. ఏ. హిమబిందు సీరియల్ ముగింపు చాలా బాగుంది.

అల్లమల్లు రామారావు. (కలకత్తా.)

* * *

20.1.78 నాటి మా అభిమాన ఆంధ్ర సచిత్ర వారపత్రిక పై నటి లక్ష్మి ముఖచిత్రం చాల బాగుంది. నూతన సంవత్సరాదిలో కొత్త అందాలను విరజిమ్ముతున్న సంక్రాంతి లక్ష్మిలా వుంది. చిన్న సీరియల్ పి. ఏ. హిమబిందు మేము వూహించిన విధంగా ముగిసింది. ఆస్థాన కవితో ముఖాముఖి పరిచయం మాకు ఎంతో నచ్చింది. వీరాజీగారికి మా ధన్యవాదాలు.

పుప్పాల వాసుదేవరావు [శ్రీకాకుళం]

సీరియల్

ఆంధ్రసచిత్ర వారపత్రిక మీద లక్ష్మిముఖచిత్రం చాల ఆకర్షణీయంగా వుంది. పి. ఎ. హిమబిందు [చిన్న సీరియల్] ముగింపు బాగా లేదు. సీరియల్స్ తగిన బొమ్మలు వేయటం లేదు. రాగమాలిక [సీరియల్] చాల ఆసక్తికరంగా సాగుతున్నది.

—జి. వి. ఎస్. లక్ష్మి [చిట్వేలి]

కథలు

మా[మా]ఆంధ్రసచిత్రవారపత్రిక[20.1.78] లక్ష్మి ముఖచిత్రములో చాలా అందంగా వుంది. లక్ష్మి ముఖచిత్రము చూడ ముచ్చటగా, ముగ్ధ మనోహరంగా వుంది.

కథలలో తారాబలం యామినీ సరస్వతిగారి కథ చాలా బాగుంది. అలాగే పి. ఎ. హిమబిందు చిన్న సీరియల్ ముగింపు బాగుంది.

యూడికి ప్రేమలత, యూడికి లావణ్యలత.

[సెంథిల్. ఆర్. ఎస్.]

* * *

కర్తవ్య నిర్వహణలో జరిగినలోపం చిన్నదయినా దానివలన కలిగే అనర్థం అపారం, అన్న భావాన్ని వ్యక్తం చేస్తూ, చిన్నప్పుడు— చదువుకున్న ఏడు చేపల కథను గుర్తుకు తెచ్చింది. ఎలిమెంట్స్, అమ్మాయిసోటో, కాలక్షేపానికి బాగుంది. ఇదేనా న్యాయం?, కథలో ఇతివృత్తంలో నవ్యత లేకపోయినా, మలిచినతీరు ఫర్వాలేదు. ఇకపోతే రామ లక్ష్మిగారి సమాధానాలు హాట్‌కేక్స్ అవడం సహజం.

నడిపల్లి భాగ్యలక్ష్మి (విశాఖపట్నం)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna



1) మదరాసులో జరిగిన అంతర్ జాతీయ చలనచిత్రోత్సవం ''ఫిల్మోత్సవ్–78''లో ప్రదర్శింపబడిన బ్రిటిష్ చిత్రం ''బ్లాక్ జాయ్''లో ఒక దృశ్యం.

౨) ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ చిత్రం ''ఫియర్ ఈట్స్ ది సోల్'' చిత్రంలోని దృశ్యం.




PAISE
SALOFEN
ANALGESIC TABLET
SALOFEN